2-12Pg1exHMNWJQE.qxd:2-12Pg1exHMNWJQE.qxd 1/1/02 9:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 304 పేజీలు: 16 వెల: 6.50

అక్రమ వలసదారులకు అమెరికాలో విడిది

అక్రమ చొరబాట్లలో భారతీయులే అధికం

5లో

# తుఫాను ధాటికి తీరం విలవిల



నెల్లూరులో కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన కాలనీలు

## పలు జిల్లాలలో భారీ వర్షాలు

### తిరుపతి, విశాఖ, చెన్నైల నుంచి విమాన సర్వీసులు రద్దు

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఫెంగల్ తుపాను తీరం దాటినా ప్రభావం కొనసాగుతోంది. ఎపిపై తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి, నెల్లూరు సహా పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. సోమవారం కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు ఇస్తుంది. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి కోనసీమ, నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి గం.10:30 నుంచి 11:30 మధ్య పుదుచ్చేరి సమీపంలో తుపాను తీరం దాటిందని ఐఎండి పేర్కొంది. తుపాను పశ్చిమనైరుతి దిశగా నెమ్మదిగా కదులుతూ క్రమంగా బలహీన పడనుందని తెలిపింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతల సమయం కావడంతో ధాన్యం తడిసిపోతుందని, వరి చేలు నేలకొరుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఫెంగల్ తుపాను ప్రభావంతో ఉప్పాడ తీరంలో అలలు ఎగసిపడుతున్నాయి. కెరటాల ఉధృతికి ఉప్పాడకాకినాడ బీచ్ >>2



తడలో ఫెంగల్ తుపాను కారణంగా మునిగిన పంట పొలాలు

## తమిళనాడు సరిహద్దులో రైతన్నకు తీవ్ర నష్టం

### నీటమునిగిన పలు గ్రామాలు, పంటపొలాలు

**తడ, డిసెంబరు 1 ప్రభాతవార్త:** ఫెంగల్ తుపాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని పలు గ్రామాల పంట పొలాలు మునిగిపోయాయి. ముఖ్యంగా సరిహద్దుల్లోని సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. ప్రస్తుత తిరుపతి జిల్లాలోని పడమటి వైపు >>2

## విశాఖలో టిసిఎస్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




### ఐటిమంత్రి లోకేష్ ప్రయత్నం ఫలప్రదం

### తొలిదశలో 2వేల మందితో కార్యకలాపాలు

**విశాఖపట్నం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం విజయవంతమైంది. దేశంలోనే అత్యున్నత ఐటీ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కార్యకలాపాలు విశాఖ నుంచి ప్రారంభించడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది విశాఖ ఐటీ చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయంగా నిలవనుంది. అంతేకాకుండా టిసిఎస్ రాకను ఐటీ గేమ్ చేంజర్‌గా అభివర్ణిస్తున్నారు ఐటీ నిపుణులు. టిసిఎస్ రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు రాష్ట్రానికి మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని చెప్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

దేశంలోనే అత్యంత ప్రధానమైన దిగ్గజ సంస్థ టిసిఎస్ కార్యకలాపాలను విశాఖ నుంచి ప్రారంభించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. విశాఖ ఐటీ హిల్స్‌పై డినోటిఫైడ్ ప్రదేశంలో ఉన్న భవనం తమకు కావాలని టిసిఎస్ యాజమాన్యం కోరడంతో డల్లాస్ టెక్నాలజీస్ భవనంలోని 7, 774 చదరపు మీటర్ల వైశాల్యం కలిగిన ప్రదేశాన్ని టిసిఎస్‌కు మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీ చేసింది. 2016లో డల్లాస్ టెక్నాలజీ సెంటర్ తమ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఈ భవనాన్ని కేటాయించింది. ఇప్పుడు ఇదే భవనంలోని కొంత భాగాన్ని టిసిఎస్ సంస్థకు ఎటువంటి అదనపు రుసుము లేకుండా సబ్ లీజుకు >>2


## ప్రభుత్వ విధానాలపై ప్రజాభిప్రాయ సేకరణ

### ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

### ఫోన్‌ద్వారా ప్రజలనుంచి ఫీడ్‌బ్యాక్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు.ఇంట్రాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం(ఐవిఆర్ఎస్) విధానం ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వీలు కుదురుతుందని స్పష్టం చేసారు. వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా..దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్నారు.

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, అన్ని పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు,



కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పని చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

ఇలా ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు ప్రజలు ఒపిగ్గా తమఅభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్‌కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని...మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. పౌరసేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయించామన్నారు.

ఇందులో భాగంగా మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని చెప్పారు. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అని స్పష్టం చేశారు. నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజ >>2

## రేపు కేబినెట్ భేటీ

**విజయవాడ డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 3న మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 4కు బదులుగా 3నే కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం 4 గంటలలోగా ప్రతిపాదనలు పంపాలని శాఖాధిపతులకు సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం పంపారు. నిజానికి ఈ నెల 4వతేదిన కేబినెట్ జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది.అయితే ఒక రోజు ముందుగా నిర్వహిస్తోంది.ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకునే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

## రాజ్యసభ రేసు నుంచి తప్పుకున్న జనసేన

**విజయవాడ డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం నుంచి రాజ్యసభలో ఖాళీ అవుతున్న మూడు స్థానాలకు ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చింది. ఈ ఎన్నికల పోటీ నుంచి జనసేన స్వచ్ఛంధంగా తప్పుకుంది.మొదట ఈ సీటుకు పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగేంద్రబాబు(నాగబాబు) పోటీలో ఉంటారనే ప్రచారం జరిగింది.అయితే రాజ్యసభకు తాను పోటీ చేయడం లేదని నాగబాబు స్పష్టం చేసారు.అంతే కాకుండా ఇప్పటికే కూటమి భాగస్వామ్యంలో పలు పదవులు దక్కించుకున్న తమ పార్టీని ఈపోటీకి దూరంగా ఉంచాలని పవన్ కల్యాణ్ భావించారు.అదే విషయం కేడర్‌కు వివరించారు. సిఎం చంద్రబాబుకు ఆయన ఇదే విషయం చెప్పారు.ఇక మూడు స్దానాలో ఎవ్వరికి ఎన్ని అనే అంశంలో టిడిపి, బిజెపి లెక్క తెల్చుకోవాల్సి ఉంది. మూడింట్లో టిడిపి రెండు స్దానాలకు, బిజెపి ఒక స్థానానికి పోటీ చేయాలని ఆలోచన చేస్తున్నాయి.. వైకాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన మోపిదేవి వెంకట రమణారావు, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయడంతో ఇప్పుడీ ఉప ఎన్ని >>2

# మన్యంలో పేలిన తూటా



ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు

## ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్

### ఇల్లెందు, నర్సంపేట ఏరియా దళ కమాండర్ భద్రు మృతి

### దద్దరిల్లిన ఏటూరునాగారం అటవీప్రాంతం

**ములుగు జిల్లా క్రైమ్, డిసెంబరు1, ప్రభాత వార్త:** గత కొన్ని రోజులుగా తెలంగాణ ఛతిస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో అలజడి నెలకొంది. ఈ క్రమంలో వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులను ఇన్ఫార్మర్ల నేపంతో మావోయిస్టుల హత్యచేసిన ఘటన పాఠకులకి విదితమే...దీనితో బలగాలు అప్రమత్తం అయ్యాయి. గ్రేహౌండ్స్,యాంటీ మావోయిస్టు స్క్వాడ్ బృందాల క్యాబింగులు ఒక వైపు, మావోయిస్టుల వారోత్సవాలు మరో వైపు జరుగనున్న నేపథ్యంలో మన్యం చిగురుటాకుల వణికిపోతుంది. అటవీ సమీప ప్రాంతాల పల్లెల్లో ప్రజలకు ప్రశాంతత కరువైంది.పీఎల్ జీఏ ఆవిర్భవించి 24 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబరు 2 నుంచి 8వ తేదీ వరకు వార్షికోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టుపార్టీ తెలంగాణ రాష్ట్రకమిటీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏటూరునాగారం చల్పాక అటవీ ప్రాంతంలోజరిగిన ఎన్‌కౌంటర్ ఘటనతో మన్యం మరోమారు ఉలిక్కిపడింది. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీలో నవంబరు 23న ఇద్దరు అమాయక ఆదివాసులు ఊయకే. రమేశ్ ,ఊయకే.అర్జున్‌లను మావోయిస్టులు హత్య చేసిన తరువాత ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ములుగు జిల్లా పోలీస్ బృందం మావోయిస్ట్ పిఎల్‌జిఏ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు ఉదయం పూల కొమ్మ అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా సుమారు 12 నుండి 13 మంది ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టులు పోలీసులను చూసి కాల్పులు ప్రారంభించగా, పోలీసులు వారిని లొంగిపొమ్మని పదేపదే హెచ్చరికలు చేసిన మావోయిస్టులు వినకుండా కాల్పులు జరిపారు. పోలీస్ వారు తమ ఆత్మ రక్షణలో భాగంగా ఎదురు కాల్పులు జరిపారు.కొంత సమయం తర్వాత పోలీస్ వారు సంఘటన స్థలంలో పరిశీలించగా ఏడుగురు సిపిఐ మావోయిస్ట్ పార్టీ తెలంగాణ క్యాడర్‌కి చెందిన సభ్యులు 1) కుర్సం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు, 2) ఏగోలపు మల్లయ్య అలియాస్ కోటి, జిల్లా కమిటీ సభ్యుడు, 3) జమున, ఏరియా కమిటీ సభ్యురాలు 4) కరుణాకర్, ఏరియా కమిటీ సభ్యులుగా గుర్తించారు. మృతి చెందిన మిగతా ముగ్గురు పార్టీ సభ్యులను గుర్తించాల్సి ఉంది.సంఘటన స్థలం నుండి రెండు ఏకె47, ఒక జి3, ఒక ఇన్సాస్, ఒక 303 రైఫిల్, ఒక సింగిల్ షాట్, ఒక తపంచా మరియు కొన్ని కిట్ బ్యాగ్ లు, మావోయిస్ట్ విప్లవ సాహిత్యం పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఇక హోలిస్టిక్ కార్డులు

**విజయవాడ,డిసెంబరు1 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలలో ఇకపై విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులకు బదులు హోలిస్టిక్ కార్డులు (సమగ్ర ప్రగతి పత్రాలు) ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని తల్లిదండ్రులకు అందచేయాలని నిర్ణయించింది., అందుకు సంబంధించిన చర్యల్లో భాగంగా హోలిస్టిక్ కార్డులుపాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీలో పాఠశాలల్లో ఇప్పటి వరకు ప్రతి తరగతికి ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్నారు.ఈ కార్డుల్లో విద్యార్థుల హాజరు, పరీక్షల్లో వారు సాధించిన మార్కులను పొందుపరిచే వారు.ఇక పై ఈ విధానానికి స్వస్తి చెప్పి హోలిస్టిక్ కార్డులు ఇచ్చే దిశలో పాఠశాల విద్యా శాఖ కార్యచరణకు దిగుతుంది. కొత్తగా కొన్ని మార్పులు చేసి హోలిస్టిక్ కార్డులను రూపొందించారు. వీటిని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇవ్వనున్నారు. హోలిస్టిక్ కార్డులు లోపల పేజీలో క్యూఆర్ కోడ్‌ను పొందుపరిచారు. ఫోన్ ద్వారా దీన్ని స్కాన్ చేసి,విద్యార్థి అభ్యసన సవాళ్లను గుర్తించడానికి వీలుగా ఇది ఉపయోగపడుతుంది. విద్యార్థి అభిరుచులు, ఆసక్తులు, విద్యాపరమైన సామర్థ్యాలు, సవాళ్లను ప్రతి 6 నెలలకోసారి ఇందులో నమోదు చేస్తారు. విద్యార్థి బ్లడ్ గ్రూప్, ఎత్తు, బరువు, బీఎంఐ వంటి తదితర అంశాలు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. హోలిస్టిక్ కార్డుల ద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని ఎప్పటికప్పుడు అంచనా వేయవచ్చని విద్యాధికారులు చెబుతున్నారు.



## రైల్వే ప్రాజెక్టుల పూర్తికి రెండు టాస్క్‌ఫోర్స్ కమిటీలు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులు - జాతీయ రహదారులు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం రెండు వేర్వేరు టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలకు రాష్ట్ర రోడ్లు. భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్థన్ రెడ్డి నేతృత్వంలో పనిచేస్తోంది. .రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేయడానికి మంత్రి జనార్థన్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీలు రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్ అనుమతులు, లెవెల్ క్రాసింగ్ మూసివేతలకు సంబంధించి అనుమతులు, యుటిలిటీస్ షిఫ్టింగ్, నిధుల విడుదల వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది.గుర్తించిన సమస్యలను పరిష్కరించి, వేగవంతంగా రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నివేదికను రూపొందిస్తోంది మంత్రి జనార్థన్‌రెడ్డితో 9 మందితో టాస్క్ ఫోర్స్ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు.

రవాణా, రోడ్లు , భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి, సిసిఎల్ఎ ఛీఫ్ కమిషనర్, అటవీ శాఖ ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్, ఆర్‌బీ (ఆర్ ఎస్ డబ్ల్యూ) శాఖ చీఫ్ ఇంజనీర్, ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ వాల్తేర్), చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ రోడ్ సేఫ్టీ ప్రాజెక్ట్స్ సికింద్రాబాద్), ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ - సికింద్రాబాద్), చీఫ్ ఇంజనీర్ (కనస్ట్రక్షన్ బెంగళూరు) సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెల సమావేశం కావడంతో పాటు, రాష్ట్రంలో రైల్వే పనులను వేగవంతం చేయడానికి ఆయా సమస్యలు పరిష్కరించడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడం జరుగుతుంది. ఇక జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయడానికి మంత్రి బిసి జనార్థన రెడ్డి ఆధ్వర్యంలోనే ఏర్పాటయిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్ర రోడ్లు,రవాణా, హైవే శాఖ) పనులనపరిశీలిస్తుంది. అవి త్వరితగతిన పూర్తిచేయడమే కీలకంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు >>2

## కారు ప్రమాదంలో ముగ్గురు డాక్టర్లు మృతి

### విడపనకల్లు వద్ద దుర్ఘటన

### పొగమంచు కారణంగా అదుపు తప్పిన కారు



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

**విడపనకల్లు, డిసెంబరు1 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా విడపనకల్లు వద్ద ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వైద్యులు ప్రాణాలు కోల్పోగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. తీవ్రమైన పొగమంచు, అతివేగం కారణంగా ప్రమాదం జరిగి నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మండల కేంద్రంలోని >>2



భారీ వర్షాలకు పుదుచ్చేరిలో చెరువులను తలపిస్తున్న రోడ్లు

# తుఫాను ధాటికి తీరం విలవిల

>> రోడ్లు కోతకు గురైంది. మాయపట్నం, అమీనాబాద్, సూరాడపేట, జగ్గరాజుపేట, కొత్తపట్నం, సుబ్బంపేటలలో మత్స్యకారులకు తీవ్రనష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అలల ధాటికి బోట్లు, వలలు దెబ్బతిన్నాయని మత్స్యకారులు అంటున్నారు. వాతావరణం అనుకూలంగా లేని కారణంగా.. విశాఖపట్నం నుంచి రాకపోకలు నిర్వహించాల్సిన విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. చెన్నై నుంచి విశాఖపట్నం వచ్చే విమాన సర్వీస్, విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే విమాన సర్వీస్ రద్దు అయింది. తిరుపతి నుంచి విశాఖపట్నం వచ్చే విమాన సర్వీస్, విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే విమాన సర్వీస్ కూడా రద్దు అయింది. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

**విజయవాడ విమానాశ్రయం నుంచి పలు సర్వీసులు రద్దు**

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సాగించే పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. చెన్నై విమానాశ్రయాన్ని మూసివేయడంతో అక్కడినుంచి గన్నవరానికి రాకపోకలు నిర్వహించాల్సిన రెండు ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. తిరుపతి, షిర్డీ విమాన సర్వీసులు కూడా రద్దు అయ్యాయి. చెన్నై, షిర్డీ, తిరుపతి వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. తిరుపతి (రేణిగుంట) విమానాశ్రయంలోని రన్‌వేపై నీళ్లు చేరడంతో ఏడు విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. తుఫాను నేపథ్యంలో చెన్నై, తిరుపతి వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చెన్నై ఎయిర్ పోర్టును అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. చెన్నై నుంచి హైదరాబాద్ రావాల్సిన పలు విమానాలను రద్దు చేశారు. హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లాల్సిన విమానాలు కూడా రద్దయ్యాయి. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన ఏడు విమానాలతో పాటు తిరుపతి నుంచి హైదరాబాద్ విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్ లైన్స్ ప్రకటించాయి. ప్రతికూల వాతావరణం వల్ల చెన్నైకు పది విమానాలు రద్దు చేసినట్లు ఎయిర్ పోర్ట్ అధికారులు వెల్లడించారు. ముంబయి, త్రివేండ్రం వెళ్లే పలు విమాన సర్వీసులు కూడా రద్దు చేశారు.

# రైతన్నకు తీవ్ర నష్టం

>> మండలాల్లో కూడా వర్షం ప్రభావం తీవ్రం కావడం వలన అక్కడి నుంచి ప్రవహిస్తున్న నదుల నీళ్లు లోతట్టు గ్రామాల వైపు మళ్లుతున్నాయి. అధికారులు ప్రతి రెండు మూడు గంటలకు వర్షపాతం వివరాలు సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నారు. ప్రత్యేకించి నిడిగొట్టు మండలాల్లోని వర్షపాతం ఎక్కువగా నమోదవుతోంది. ఈ వర్షంతో ఇప్పటికే పలుచోట్ల తీరప్రాంత గ్రామాలు విలవిల్లాడుతుంటే, మరోవైపు పులికాట్ సరస్సులోకి వరదనీరు విస్తృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే అక్కడ మత్స్యకారులు వేటను మానుకొని కుప్పాలలోనే తలదాచుకుంటున్నారు. రేవుల్లో ఉంచిన పడవలు దెబ్బతిన్నాయని పలు పురు జాలర్లు తెలిపారు. కనీసం తాము మండల కేంద్రానికి వచ్చి చెప్పుకుందామన్నా ఎడతెరిపి లేని వర్షాలు, సక్రమంగా లేని రహదారుల వలన సాధ్యం కావడం లేదన్నారు. పాముల కాలువ సమీపంలో ఇప్పటికే పంట పొలాలు మునిగిపోగా, కాళంగి నది వాటంబేడు రోడ్డులోకి ఏ క్షణమైనా ప్రవహించడానికి సిద్ధంగా నీటి ప్రవాహం పెరిగింది. ఆదివారం సాయంత్రానికి మండల పరిధిలోని పాముల కాలువ, కరిపేటి కాలువలకు కూడా వర్షపు నీరు ఎక్కువగా చేరడంతో ఆ పరివాహక పంట పొలాల రైతులు భయపడుతున్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ

>> లకు చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇసుక డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా సరఫరా పెంచాల్సిందిగా సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, ధరలు, అక్రమ రవాణా, సరఫరా ఇతర ఫిర్యాదులపై ముఖ్యమంత్రి అధికారులతో కీలకంగా వర్చువల్ సమావేశాల ద్వారా సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఇసుక లభ్యతపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లభ్యత, పారదర్శకంగా సరఫరా, అక్రమాల నియంత్రణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి మరోమారు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక లభ్యతను పెంచాల్సిందిగా సీఎం ఆదేశించారు. రవాణా, తవ్వకం వ్యయం భారం వినియోగదారులపై ఎక్కువగా పడకుండా చూడాలని సూచించారు. జిల్లాల్లో ఇసుక ధరల్ని పునః సమీక్షించాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు.


# ఫెంగల్ తుఫాన్‌తో ఎడతెరపిలేని వానలు

## • నిండిన జలాశయాలు • గోగర్భండ్యామ్ గేట్లు ఎత్తివేత

**తిరుమల,డిసెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలకు తిరుమలలోని ఐదు ప్రధానజలాశయాలు వరద నీటితో పూర్తిగా నిండిపోయాయి.రెండురోజులుగా భారీ వర్షాలతో తిరుమలలో ప్రధాన జలాశయాలు గోగర్భండ్యామ్, ఆకాశగంగ,పాపవినాశనమ్, కుమారధార,పసుపుధారతీర్థాలకు వరదనీరు చేరింది. ఆదివారం ఉదయం 6గంటలకే జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరదనీటితో నిండిపోయి నిండుకుండల్లా ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో గోగర్భమ్ డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లును తెరిచి నీటిని బయటకు వదిలిపెట్టారు. ఇప్పటికే ముందు జాగ్రత్తగా పాపవినాశమ్ మార్గం, శ్రీవారిమెట్టుదారులు మూసివేశారు. భక్తులను అనుమతించడం లేదు. తమిళనాడులో తుఫాన్ తీరం దాటడంతో ఆదివారం ఉదయం నుండి తిరుపతి జిల్లాలో తిరుపతి,తిరుమల,శ్రీకాళహస్తి,సత్యవేడు ప్రాంతాల్లో వర్షం తగ్గుముఖం పట్టింది.

**నిండిన జలాశయాలు:**

తిరుమలకు ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీరు చేరింది. దీంతో గేట్లను తెరచి నీటిని వదిలారు. గోగర్భం డ్యామ్‌లోనే నిండిన నీటితో తిరుమల అవసరాలకు ఐదారునెలలు సరిపడే నీటినిల్వ ఉంది. పాపవినాశనం 697.14అడుగుల పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతోంది. పాపవినాశనం గేట్లు మంగళవారం తెల్లవారుజామున తెరచి నీటిని బయటకు విడుదలచేశారు. ఆకాశగంగ జలాశయమ్ కూడా 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యంతో నిండుకుంది. ఈ గేట్లను తెరిచారు. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాల నీటిసామర్థ్యం కుమార ధార ప్రాజెక్టు 890.80మీటర్లుకాగా వరదనీరు 898.24మీటర్లు చేరింది. పసుపుధారప్రాజెక్టు 896.35మీటర్లుకాగా 898.24మీటర్లు అత్యధికంగా వరదనీరు చేరింది. రెండు జలాశయాల్లో పసుపు ధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం. ఈ రెండు కూడా పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14,304, 49లక్షలగ్యాలన్ల నీటిసామర్థ్యం.ఈ జలాశయాలు నిండుకోవడంతో మరో ఏడాదిన్నర వరకు నీటినిమస్యతలెత్తే అవకాశం లేదు. రెండేళ్ళ తరువాత మళ్లీ ఇప్పుడు తిరుమలలోని జలాశయాలన్నీ పూర్తిగా వరదనీటితో నిండుకోవడంతో టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా భక్తుల సంఖ్య రోజుకు లక్షమంది వరకు తిరుమలకు వస్తుండటంతో నీటివాడకం కూడా అధికంగానే ఉంది. తిరుమలలో మంచినీటి సమస్య ఇబ్బందులు తప్పినట్లేనని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, వాటర్‌వర్క్సు విభాగం అధికారులు భావిస్తున్నారు.



గోగర్భండ్యామ్ పూర్తిగా నిండటంతో గేట్లు తెరచి నీటిని కిందకు విడుదల చేస్తున్న దృశ్యం



బంగ్లాదేశ్‌లో చిన్మోయ్ కృష్ణదాస్ అరెస్టుకు నిరసనగా బెంగళూరులో ఆదివారం ఆందోళన చేస్తున్న ఇస్కాన్ సభ్యులు

# టాస్క్‌ఫోర్స్ కమిటీలు

>> సంబంధించి సమస్యలను సులభతరం చేయడంతో పాటు క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోంది. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని ఈ కమిటీలో 12 సభ్యులుంటారు. ఈ కమిటీలో జలవనరుల శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, విద్యుత్ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, సీసీఎల్ ఎ ఛీఫ్ కమిషనర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, గనులు, భూగర్భవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రవాణా, ఆర్ బీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, అటవీ శాఖ ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్, రీజనల్ ఆఫీసర్, రీజనల్ ఆఫీసర్, ఆర్ బీ, ఆర్ ఎస్ డబ్ల్యూ ఛీఫ్ ఇంజనీర్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ రోడ్ సేఫ్టీ ప్రాజెక్ట్స్ సికింద్రాబాద్ ) సభ్యులుగా ఈ కమిటీ ఉండనుంది. మంత్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని ఈ కమిటీ ప్రతి నెల సమావేశం కావడంతో పాటు, రాష్ట్రంలో జాతీయ రహదారుల పనులు వేగవంతం కావడానికి ఆయా సమస్యలు పరిష్కరించడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడం జరుగుతుందని మంత్రి జనార్దన్‌రెడ్డి తెలిపారు.

# తప్పుకున్న జనసేన

>> కలు జరగనున్నాయి. ఈ ముగ్గురిలో ఇద్దరు మళ్లీ పోటీకి దిగబోతున్నారు. బీద మస్తాన్‌రావు తెలుగుదేశం పార్టీ నుంచి ,ఆర్ కృష్ణయ్య భారతీయ జనతా పార్టీ తరపున తిరిగి బరిలో నిలవబోతున్నారు. మోపిదేవి స్థానాన్ని కొత్తవారికి ఇవ్వనున్నారు. మూడో సీటు కూడా టిడిపి ఖాతాలోకి రానున్న నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన ఆశావహులు గట్టిగానే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కంభంపాటి రామ్మోహన్‌రావు, భాష్యం రామకృష్ణ ,వంగవీటి రాధాకృష్ణ తదితరులు ఈ ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు ఉప ఎన్నికలు జరుగుతున్న స్థానాలకు మిగిలిన పదవీకాలం విషయానికొస్తే మోపిదేవి 2026 జూన్ వరకు, మస్తాన్ రావు, కృష్ణయ్యల పదవీకాలం 2028 జూన్ వరకూ ఉన్నాయి.

# విభజన సమస్యలపై నేడు 2 రాష్ట్రాల సిఎస్‌ల సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు1:** రాష్ట్ర విభజన సమస్యలు, పరిష్కారంపై సోమవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నీరబ్‌కుమార్ ప్రసాద్, శాంతికుమారి ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది.విజయవాడ వేదికగా జరిగే ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పెండింగ్, ద్వైపాక్షిక అంశాలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించనున్నారు.ఇంధన శాఖ, ఆర్థిక శాఖ, కన్జ్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ స్లపస్, కార్మిక, ఫ్యాక్టరీల శాఖ, రెవెన్యూ, ఎక్సైజ్, హోంశాఖ అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు.ఏపీ, తెలంగాణకు చెందిన సుమారు 20 మంది ఐఏఎస్, 4 ఐపీఎస్ అధికారులు, సెక్రటేరియట్ అధికారులు సమావేశంలో పాల్గొననున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 487722
2nd Prize Rs.7000/- 35934
3rd Prize Rs.3500/-
01052 02214 28507 31409 39327
56448 69824 76225 85457 89228
4th Prize Rs.200/-
1390 1595 1602 2235 3440
4335 4720 5343 7035 8652
5th Prize Rs.100/-
0204 1573 1958 2020 5460
5575 7065 7505 7681 8921
6th Prize Rs.50/-
0005 1592 4362 5830 7002 8699
0144 1635 4457 5891 7372 8822
0189 1933 4494 5919 7486 8960
0211 2053 4513 5999 7508 8999
0233 2241 4519 6195 7521 9052
0245 2657 4555 6201 7562 9060
0283 2779 4571 6264 7605 9084
0519 3054 4841 6332 7644 9240
0731 3184 5001 6349 7717 9395
1004 3199 5252 6399 7887 9646
1101 3535 5399 6444 7944 9705
1250 3631 5446 6543 7975 9725
1252 3650 5477 6555 8221 9818
1379 3725 5617 6760 8340 9898
1497 4027 5619 6849 8516 9902
1518 4040 5693 6851 8605
1527 4098 5716 6997 8662

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 497681
2nd Prize Rs.7000/- 35037
3rd Prize Rs.3500/-
10694 26112 42685 50724 65802
66527 70288 77383 78065 92016
4th Prize Rs.200/-
0969 2178 2453 3045 4629
4743 7307 8565 9035 9794
5th Prize Rs.100/-
0298 3199 3847 6449 7031
7081 7352 7830 7883 9408
6th Prize Rs.50/-
0015 1848 3582 5371 6918 8655
0025 1898 3658 5389 6991 8823
0029 2042 3849 5597 6992 8883
0079 2054 4029 5823 7336 8889
0179 2109 4060 5922 7348 8906
0391 2295 4134 5925 7426 9286
0508 2617 4144 5988 7436 9299
0589 2666 4231 6054 7494 9411
0752 2767 4304 6301 7720 9473
0931 2821 4326 6399 7874 9498
1052 3104 4328 6408 7886 9560
1061 3152 4559 6414 7988 9605
1112 3181 4579 6467 8049 9825
1138 3239 4670 6574 8072 9887
1263 3267 4853 6613 8179 9893
1530 3429 5087 6787 8269
1788 3447 5300 6810 8550

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 863952
2nd Prize Rs.7000/- 30133
3rd Prize Rs.3500/-
09278 17665 19929 26557 35447
57135 73073 82348 91320 92296
4th Prize Rs.200/-
0746 1440 2578 3765 4094
4279 4952 5934 7127 8062
5th Prize Rs.100/-
2400 4743 5365 6854 7779
8493 8944 9232 9473 9644
6th Prize Rs.50/-
0028 1794 3263 4665 6671 8297
0091 1868 3273 4839 6692 8438
0275 1882 3288 5047 7235 8442
0298 1897 3370 5111 7399 8500
0337 2258 3510 5289 7432 8640
0447 2455 3806 5356 7437 8654
0494 2581 3869 5375 7466 8904
0592 2639 3884 5416 7488 8933
0677 2655 4029 5429 7624 8955
0702 2745 4032 5735 7658 9321
0737 2758 4065 5801 7944 9403
0902 2898 4129 5920 8102 9556
0912 2978 4452 6042 8131 9599
1008 3148 4481 6192 8138 9844
1192 3162 4534 6324 8191 9936
1243 3166 4567 6416 8252
1302 3235 4635 6661 8291

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 528366
2nd Prize Rs.7000/- 40053
3rd Prize Rs.3500/-
35846 59494 60849 63027 63124
71828 80036 82714 83744 93314
4th Prize Rs.200/-
1903 2094 2205 2953 5234
5247 5976 6909 7462 8841
5th Prize Rs.100/-
0158 0973 1190 2891 6520
6996 7537 8001 8330 9031
6th Prize Rs.50/-
0010 1543 4102 5847 6929 9000
0012 1653 4118 5890 7039 9140
0240 1803 4205 5919 7042 9197
0245 1931 4250 6009 7209 9208
0371 2221 4328 6148 7211 9288
0414 2342 4517 6173 7301 9300
0533 2347 4609 6177 7320 9451
0568 2458 4857 6178 7356 9484
0691 2530 4964 6293 7520 9639
0754 2651 5082 6372 7849 9647
0826 2729 5354 6377 8107 9804
0876 2770 5428 6552 8254 9862
0964 2922 5524 6630 8353 9881
0987 3247 5542 6753 8566 9906
1385 3415 5652 6754 8655 9957
1448 3770 5665 6840 8730
1493 4074 5792 6865 8867

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 982293
2nd Prize Rs.7000/- 42566
3rd Prize Rs.3500/-
01308 12805 20680 30068 44379
72613 73792 77205 79783 84013
4th Prize Rs.200/-
0212 0575 0942 2026 3493
3584 7129 7200 8312 9013
5th Prize Rs.100/-
0427 2203 2649 3334 5659
6907 7177 8934 9661 9778
6th Prize Rs.50/-
0036 1373 3481 5208 7110 8253
0080 1430 3544 5242 7135 8393
0099 1881 3708 5364 7252 9002
0168 2239 3723 5409 7356 9007
0356 2315 3876 5429 7378 9014
0554 2448 3992 5451 7535 9038
0572 2487 4172 5595 7580 9117
0694 2789 4431 5614 7704 9241
0724 2904 4517 5781 7706 9268
0760 3124 4565 5919 7869 9336
0803 3171 4617 6368 7881 9461
0822 3191 4700 6408 8084 9487
0909 3198 4704 6549 8113 9620
0976 3249 4907 6780 8142 9864
1333 3317 5043 6970 8149 9906
1334 3333 5056 7040 8202
1351 3396 5080 7068 8239

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 366105
2nd Prize Rs.7000/- 62039
3rd Prize Rs.3500/-
44126 54210 63604 66058 68489
78849 79819 80645 97461 98981
4th Prize Rs.200/-
1479 1828 2016 3307 3954
4506 6140 6667 9003 9193
5th Prize Rs.100/-
0818 1348 1629 1651 2459
3367 3641 5019 7732 9919
6th Prize Rs.50/-
0182 1468 3449 5355 6490 8458
0335 2096 3539 5363 6798 8471
0377 2176 3590 5470 6908 8487
0426 2253 3635 5508 6909 8648
0529 2272 3708 5542 6996 8759
0647 2283 3804 5840 7209 8810
0697 2290 3838 5910 7252 8831
0710 2355 4037 5926 7381 8858
0893 2369 4349 5991 7388 9165
1024 2383 4364 6062 7467 9252
1086 2680 4461 6196 7518 9261
1239 2718 4470 6233 7532 9397
1264 2766 4968 6240 7550 9525
1265 2895 5052 6261 7706 9734
1291 3254 5061 6298 7980 9742
1366 3423 5148 6370 8080
1377 3431 5185 6448 8399

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 126216
2nd Prize Rs.7000/- 99067
3rd Prize Rs.3500/-
04404 14866 21509 25629 30595
39345 40375 46564 65133 78338
4th Prize Rs.200/-
0442 0739 1479 2180 3348
3977 6887 8409 8524 9537
5th Prize Rs.100/-
0382 1194 3389 3538 4947
5724 6995 7115 8520 9866
6th Prize Rs.50/-
0009 1641 3134 5135 6473 8060
0294 1690 3202 5138 6479 8165
0453 1713 3266 5284 6507 8172
0499 1767 3317 5342 6835 8204
0503 2018 3336 5478 6937 8218
0505 2112 3531 5522 7107 8290
0521 2117 3649 5796 7127 8366
0775 2450 3665 5833 7150 8419
0790 2524 3956 5920 7248 8510
0870 2533 3976 6015 7343 8641
1082 2797 4348 6024 7356 8798
1131 2837 4499 6063 7476 9117
1181 2842 4757 6136 7704 9431
1257 2888 4834 6184 7724 9527
1388 2917 5059 6369 7743 9894
1425 3010 5060 6442 7879
1474 3133 5083 6452 7932

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 213216
2nd Prize Rs.7000/- 87835
3rd Prize Rs.3500/-
16598 21145 25193 26270 27905
53970 59803 65613 77423 95689
4th Prize Rs.200/-
0173 1006 1975 4427 4584
5817 6168 6899 7558 9689
5th Prize Rs.100/-
2885 3004 4141 4315 6562
7034 7184 7192 7551 9470
6th Prize Rs.50/-
0036 2105 3665 5622 7093 8727
0153 2130 3679 5667 7227 8803
0184 2207 3949 5782 7419 8855
0185 2269 3962 5815 7461 8982
0299 2278 4114 6025 7597 9081
0369 2309 4266 6107 7706 9090
0431 2489 4417 6219 7791 9110
0729 2493 4482 6242 7864 9315
0742 2501 4512 6254 7958 9401
0812 2653 4674 6272 8004 9571
1220 2685 5178 6409 8016 9660
1305 2709 5246 6455 8181 9796
1522 2780 5281 6754 8224 9866
1676 3108 5300 6931 8522 9877
1804 3290 5590 7018 8588 9968
1835 3433 5593 7059 8599
2062 3607 5608 7068 8676

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 926959
2nd Prize Rs.7000/- 62471
3rd Prize Rs.3500/-
02576 10155 10690 21576 39157
67961 68422 86982 91820 96469
4th Prize Rs.200/-
1255 1403 2844 3259 3573
4761 5290 5783 8674 9238
5th Prize Rs.100/-
0124 0398 0824 2905 4055
5162 5908 7547 8097 9091
6th Prize Rs.50/-
0031 1235 3022 4586 6518 8806
0067 1251 3026 4657 6633 9030
0102 1617 3209 4802 6637 9084
0156 1683 3216 4975 6722 9145
0207 1743 3270 5128 6916 9288
0235 1901 3325 5151 7155 9359
0259 1952 3626 5201 7441 9394
0337 1958 3637 5231 7753 9395
0374 2073 3660 5234 7831 9507
0589 2237 3890 5313 8168 9537
0800 2374 3940 5335 8260 9575
0861 2393 4291 6087 8297 9659
0999 2793 4336 6304 8379 9682
1075 2820 4514 6314 8461 9702
1151 2885 4537 6357 8628 9943
1167 2974 4546 6397 8629
1209 2998 4575 6467 8691

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 135841
2nd Prize Rs.7000/- 74872
3rd Prize Rs.3500/-
21639 33114 36124 45673 46672
51505 68100 80850 94835 96635
4th Prize Rs.200/-
1408 1999 2524 3203 3758
4840 7498 7849 8925 9595
5th Prize Rs.100/-
0356 0847 1315 2651 3176
4868 6035 6726 7452 8004
6th Prize Rs.50/-
0071 1623 2739 4516 6636 7880
0132 1686 2755 4615 6645 8177
0170 1810 2812 4667 6708 8182
0226 1820 2901 4767 6839 8200
0254 1854 2950 4783 6863 8271
0549 1861 3110 4875 6950 8344
0613 1900 3138 5047 6985 8387
0708 1904 3205 5201 6992 8610
0768 2048 3400 5349 7080 8767
0913 2061 3449 5809 7112 8871
0991 2129 3576 5818 7466 9112
1004 2149 3892 6000 7502 9488
1103 2477 4055 6197 7583 9516
1106 2509 4177 6301 7598 9812
1305 2693 4285 6344 7612 9958
1440 2703 4382 6566 7712
1462 2713 4463 6612 7745

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 638853
2nd Prize Rs.7000/- 51397
3rd Prize Rs.3500/-
16277 27118 27775 49741 51166
51725 62974 73391 84752 95703
4th Prize Rs.200/-
2408 2545 2911 5498 6180
6245 6655 6910 7505 8539
5th Prize Rs.100/-
0293 0321 1535 1633 3230
3925 5346 6532 7086 8818
6th Prize Rs.50/-
0149 1885 3570 5090 7018 8630
0160 1999 3577 5102 7162 8641
0193 2090 3766 5176 7220 8663
0286 2198 3936 5198 7413 8748
0552 2329 3984 5348 7542 8850
0717 2611 4038 5383 7549 8943
0746 2627 4126 5539 7563 9140
0990 2706 4416 5758 7596 9202
1010 2742 4530 5763 7741 9211
1120 2834 4577 5768 7778 9328
1200 2851 4646 5943 8035 9388
1251 2864 4723 6076 8043 9603
1287 2989 4756 6091 8112 9730
1370 3004 4808 6206 8277 9832
1410 3482 4840 6217 8343 9892
1674 3491 4891 6224 8376
1814 3546 5033 6911 8558

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 126112
2nd Prize Rs.7000/- 94579
3rd Prize Rs.3500/-
15673 26336 26789 37708 48780
59112 59937 72349 72794 83387
4th Prize Rs.200/-
0374 0819 1663 2762 5748
7141 8409 8857 9349 9658
5th Prize Rs.100/-
0670 0752 0801 1562 1876
4833 5215 5867 8895 8943
6th Prize Rs.50/-
0098 1407 4299 5484 6847 8770
0439 1520 4302 5512 6857 8809
0449 1532 4362 5572 6926 8816
0477 1664 4378 5668 7136 8837
0534 2233 4407 5779 7195 8860
0550 2451 4667 6077 7201 8878
0607 2505 4701 6084 7329 8882
0616 2977 4749 6090 7331 8983
0703 3413 4886 6110 7641 8986
0770 3489 4901 6137 7711 9060
1007 3494 4924 6197 7885 9086
1141 3548 5013 6229 7913 9375
1164 3635 5049 6307 8053 9411
1217 3661 5158 6404 8175 9441
1338 4087 5184 6616 8394 9716
1340 4144 5307 6680 8706
1360 4210 5479 6755 8708

# టిసిఎస్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

>> ఇస్తూ ప్రభుత్వం ఉత్తరం జారీ చేసింది. అంతేకాకుండా టిసిఎస్ కార్యకలాపాలు త్వరితగతిన ప్రారంభమయ్యేందుకు సంబంధిత అధికారులు అందరూ సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

తొలి దశలో 2000 మంది ఉద్యోగులతో కార్యకలాపాలను ప్రారంభించనుంది. అదనపు నిర్మాణాల కోసం మరొక 1600 చదరపు మీటర్ల కూడా టిసిఎస్‌కు ప్రభుత్వం కేటాయించింది. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఋషికొండ పై హిల్ నెంబర్ 1,2 లలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. అయితే చాలాకాలం ఈ కొండపై మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో గత ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపకపోవడంతో దిగ్గజ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించడానికి ఆసక్తి చూపలేదు. ఆ తర్వాత కాలంలో చిన్న చిన్న ఐటీ కంపెనీలు మాత్రమే ఇక్కడికి వచ్చాయి తప్ప పెద్ద కంపెనీలు ఇక్కడికి వచ్చేందుకు మొగ్గు చూపలేదు. కొద్ది కాలం కిందట ఇన్ఫోసిస్ విశాఖ ఐటీ సెజ్ నుంచి కార్యకలాపాలు మొదలుపెట్టింది. తాజాగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఐటీ మంత్రిగా ఉన్న లోకేష్ విదేశాల్లో పర్యటించి ఐటి పరిశ్రమలను మన రాష్ట్రానికి రప్పించేందుకు విశేష కృషి చేశారు. ఆ ప్రయత్నంలోని భాగంగానే టిసిఎస్ విశాఖకు వచ్చిందని చెప్పటంలో ఏ మాత్రం సందేహం లేదు. యాంకర్ ఐటీ కంపెనీగా టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభిస్తే, మరిన్ని ఐటీ కంపెనీలు ఈ ప్రాంతానికి తరలి రానున్నాయి.

**20,000 మందికి పరోక్ష ఉపాధి**

ఐటీ దిగ్గజ సంస్థ టిసిఎస్ విశాఖలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ప్రత్యక్షంగా 10,000 మందికి, పరోక్షంగా 20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఋషికొండ ఐటీ పార్క్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ.నరేష్ కుమార్ తెలియజేశారు. టిసిఎస్ రాకతో మరిన్ని ఐటి కంపెనీలు విశాఖకు వస్తాయని దీనివలన అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన చెప్పారు. టిసిఎస్ వంటి ప్రముఖ సంస్థను విశాఖకు రప్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ తీసుకున్న చొరవకు నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రమాదంలో ముగ్గురు డాక్టర్లు మృతి

>> స్థానిక భారత్ పెట్రోల్‌బంక్ సమీపంలో జాతీయ రహదారి-42పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వైద్యులు దుర్మరణం చెందారు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. విజయనగర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఒపిడి) బళ్లారికి చెందిన ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న ముగ్గురు వైద్యులు బ్యాంకాక్ విహారయాత్ర ముగించుకుని తిరిగి స్వస్థలానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వైద్యులు కన్నుమూశారు. బళ్లారికి చెందిన ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ యోగేష్, డాక్టర్ గోవిందరాజ, డాక్టర్ అమరేగౌడ విహారయాత్ర కోసం బ్యాంకాక్‌కు వెళ్లారు. విదేశీయాత్ర ముగించుకుని రాత్రి బెంగుళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడినుండి కారులో బళ్లారికి బయలుదేరారు. అర్ధరాత్రి దాటిన తరువాత అనంతపురం జిల్లా విడపనకల్లు వద్ద జాతీయ రహదారిపై వీరి వాహనం ప్రమాదానికి గురైంది. పొగమంచు కారణంగా వేగంగా వెళుతున్న కారు చెట్టును ఢీ కొట్టినట్లు సమాచారం. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. అతివేగంగా వచ్చి చెట్టును ఢీ కొనడంతో ముగ్గురు వైద్యులు గోవిందరాజ (52), యోగేష్ (54), ప్రైవేటు ఆసుపత్రి మేనేజర్ వెంకటనాయుడు (53) అక్కడికక్కడే మృతి చెందగా అమరేగౌడకు తీవ్రగాయాలయ్యాయి. అతన్ని బళ్లారి ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బళ్లారి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏబివిఎస్‌బి శ్రీనివాస్ పరిశీలించారు.

# సియోనిహైవేపై రోడ్డుప్రమాదం

## అంబులెన్స్ తిరగబడి నలుగురు మృతి

**సియోని(ఎంపి), డిసెంబరు 1:** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లానుంచి బీహార్‌కు వెళుతున్న ఓ అంబులెన్స్ ప్రమాదం పెను విషాదాన్ని నింపింది. ఓ రోగినికర్నూలు జిల్లానుంచి బీహార్‌లోని చంపారన్‌కు తరలిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఆదివారం ఉదయం ఓ పాదచారుడిని ఢీకొట్టిన అంబులెన్స్ఆ తర్వాత స్తంభాన్ని ఢీకొని బోల్తాపడిందని పోలీసులు తెలిపారు. జబల్‌పూర్ నాగ్‌పూర్ హైవే ఎన్‌హెచ్34పై చోటుచేసుకున్న ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా ఐదుగురికి గాయాలయినట్లు తెలిపారు. అనిశ్‌షా(18) అనే రోగిని కర్నూలునుంచి బీహార్‌లోనిచంపారన్‌లో తమ స్వగ్రామానికి తరలిస్తుండగా ఈఘటన జరిగింది. ప్రమాదం సమయంలో అంబులెన్స్‌లో ఇద్దరు డ్రైవర్లతోపాటు అనిష్‌షా కుటుంబసభ్యులు ఆరుగురు ఉన్నారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో పాదచారుడిపైకి దూసుకెళ్లిన అంబులెన్స్ ఆ తర్వాత ఒక స్తంభం ఢీకొని బోల్తాపడింది. ఈప్రమాదంలో మృతులను 35 ఏళ్లప్రమిత షా, నాలుగేళ్లప్రిన్స్‌షా, 36 ఏళ్ల ముకేష్‌షా, 40 ఏళ్ల సునీల్‌షాగా గుర్తించారు.

## వారం - వర్జ్యం

తేది : 02-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి మ.12.44
జ్యేష్ఠ మ.3.45
వర్జ్యం రా.12.03-1.43
దు.మ.12.27-1.12, 2) మ.2.41-3.26
శుభసమయం : ఉ.6.00-6.50,
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. వస్తు భద్రతకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. అరుగుదల లోపిస్తుంది.

**వృషభం :** ఋణాలు మీద వడ్డీలు తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**మిథునం:** దూరప్రాంతాలలోని మీ వారి క్షేమ సమాచారం తెలుస్తుంది. ప్రముఖులతో పరిచయాలు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వ్యవహారాలు అనుకూలిస్తాయి.

**సింహం:** అన్నింటా మీదే పైచేయిగా ఉంటుంది. సంఘసేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

**కన్య :** గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. షేర్లు భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** దీర్ఘకాలిక ఋణాలను కొంతవరకు తీర్చగలుగుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** మంచికి పోయి ఒక సందర్భంలో చెడ్డవారు అవతారు. నేర్పు, ఓర్పు నైపుణ్యాలను కలిగి ఉంటారు.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. శత్రువులు సమస్యలను సృష్టించినా అధిగమిస్తారు.

**మకరం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:** ఉద్యోగులు విధి నిర్వహణలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** కుటుంబ బాధ్యతలను కొంతవరకు తీర్చుకోగలుగుతారు. శ్రమకు తగిన ఫలితం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

2-12Pg3exHMNWJQE.qxd:2-12Pg3exHMNWJQE.qxd 1/1/02 9:22 AM Page 1



## న్యాయశాఖ జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు పెంపు

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని న్యాయశాఖ జ్యుడీషియల్ ఆఫీసర్ల( న్యాయాధికారులు ) పదవీ విరమణ వయసును పెంపు చేస్తూ ప్రభుత్వ జీవో ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తెలిపారు. ఇప్పటి వరకు పదవి విరమణ వయసు 60 సంవత్సరాలు కాగా, ఒక సంవత్సరం పెంచి పదవీ విరమణ వయసును 61 గా జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఉత్తర్వులు 1 నవంబరు 2024 నుండి అమల్లోకి వస్తాయని తెలిపారు. రాష్ట్రంలోని న్యాయశాఖ జ్యుడిషియల్ ఆఫీసర్లకు పదవి విరమణ వయస్సును పెంచుతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నట్లుగానే వారి రిటైర్మెంట్ వయసును ఎన్డీఏ ప్రభుత్వం పెంచింది.ఆ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది.



## గరుగుబిల్లిలో అక్రమ మైనింగ్ ఆపాలి: సిపిఐ నేత రామకృష్ణ

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు లేఖ

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** గరుగుబిల్లి అక్రమ మైనింగ్ వ్యవహారంపై వాస్తవాలు బయట పెట్టాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ లేఖ రాశారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను నియంత్రించాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలో అత్యం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అక్రమ మైనింగ్‌ను ఆపాలని అందులో కోరారు. ఈ ప్రాంతంలో డ్రిల్లింగ్ వల్ల భూగర్భ జలాలు, తాగునీరు కలుషితమైపోయాయని పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధులకు గురై ఇప్పటికే 12 మంది మృతి చెందగా అనేక మంది అనారోగ్యం పాలయ్యారని చెప్పారు. అక్రమ మైనింగ్ తో తులవల్ల కొండచెరువునుంచి దిగువ పొలాలకు వర్ష నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అత్యం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కఠిన చర్యలు చేపట్టాలని రామకృష్ణ లేఖలో కోరారు.

## దేశంలోని వైద్యులందరికీ జాతీయ వైద్య కమిషన్ యూనిక్ ఐడీ జారీ

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని వైద్యులందరికీ జాతీయ వైద్య కమిషన్ యూనిక్ ఐడీ నంబరు జారీ చేస్తోంది. ఆయా రాష్ట్రాల్లోని వైద్య మండళ్లు జారీచేసే రిజిస్ట్రేషన్ నంబరుకు ఇది అదనంగా ఉంటుంది. దీనివల్ల వైద్యులకు సంబంధించి పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తున్నాయి. వారు ఎక్కడ చదివారు? ఎక్కడ ప్రాక్టీస్ చేస్తున్నారు? వారి అర్హత సర్టిఫికెట్లు నిజమైనవా కాదా అనే వివరాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. వైద్యుల వివరాలను వెబ్‌సైట్‌లో చూసే అవకాశమూ ఉంది. దేశం మొత్తం మీద 13.08లక్షల మంది అల్లోపతి వైద్యులు ఉన్నారు. అయితే మన రాష్ట్రంలో 2016 నుంచి ప్రైమరీ సభ్యత్వం పొందినవారు 39,249 మంది, రెన్యువల్స్ పొందిన వారు 36,694 మంది ఉన్నారు. ఇప్పటివరకు నేషనల్ మెడికల్ రిజిస్టర్‌లో రాష్ట్రం నుంచి 2000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మిగిలిన వారు జాతీయ వైద్య కమిషన్ సూచించిన వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్‌ల సందర్భంగా నిశిత పరిశీలన ఎక్కువైనందున అక్రమ వైద్యుల గుట్టు రట్టవుతోంది. డాక్టర్ విద్య పూర్తిచేసిన వారు వైద్య మండళ్ల కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకున్న తర్వాతే ప్రాక్టీసు చేయాలి. ఒకవేళ వేరే రాష్ట్రానికి వెళ్లాలనుకుంటే ముందుగా నమోదు చేసుకున్న కార్యాలయం నుంచి నో అబ్జెక్షన్ తీసుకోవాలి. ఆ తర్వాత వెళ్లాలనుకున్న రాష్ట్రంలోని మండలి కార్యాలయం నుంచి రిజిస్ట్రేషన్ పొందాలి. ఈ క్రమంలోనే నకిలీ వైద్య సర్టిఫికెట్ల ఘటనలు బయటపడుతున్నాయి.గడచిన 2 నెలల్లో రాష్ట్రంతో 5 నకిలీ సర్టిఫికెట్ల ఘటనలు ఏపీ వైద్యమండలి కార్యాలయం దృష్టికి వచ్చాయి.

# ప్రతి యేటా నార్ల ఉత్తమ పాత్రికేయ అవార్డులు

### విజయవాడలో ఘనంగా నార్ల వెంకటేశ్వరరావు 116వ జయంతి

### ముగ్గురు పాత్రికేయులకు ఒక్కొక్కరికి రూ.50వేలు నగదు పురస్కారం

### పద్మ భూషణ్, అచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



ఆదివారం విజయవాడలో జరిగిన నార్ల వెంకటేశ్వరరావు 116వ జయంతి సందర్భంగా ప్రసంగిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** పాత్రికేయ జగత్తులో ధృవతార దివంగత నార్ల వెంకటేశ్వరరావు పేరిట ఇకపై ప్రతి సంవత్సరం ఉత్తమ పాత్రికేయ అవార్డులను అందించనున్నట్లు పద్మ భూషణ్, అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ తెలిపారు. పత్రికా సంపాదకీయలను ఒక ఉద్యమంగా, సామాజిక సంస్కరణలకు స్ఫూర్తిగా ఉపయోగించిన నార్ల, పత్రికా సమాజానికి దిక్సూచి వంటి వారని కొనియాడారు, నార్ల వెంకటేశ్వరరావు 116వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆయన విగ్రహం వద్ద నివాళి అర్పించారు. లోక్ నాయక్ ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగగా పలువురు సాహితీ వేత్తలు, రచయితలు, పాత్రికేయులు నార్ల విగ్రహానికి పుష్పార్చన గావించారు. ఈ సందర్భంగా అచార్య యార్లగడ్డ మాట్లాడుతూ ఆధునిక తెలుగు జర్నలిజానికి ఆద్యునిగా వినతికెక్కిన నార్ల వెంకటేశ్వరరావు నీతి, నిజాయితే తన ఆభరణంగా వ్యవహరించారన్నారు. అనాడు అధికార దుర్వినియోగంపై ఎక్కు పెట్టిన ఎన్నో సంపాదకీయాలు నేటి తరానికి మార్గదర్శిగా నిలుస్తాయన్నారు. లోక్ నాయక్ ఫౌండేషన్ నేతృత్వంలో ఇకపై ప్రతి సంవత్సరం ముగ్గురు జర్నలిస్టులకు ఒక్కొక్కరికీ రూ.50వేల నగదు పురస్కారంతో విజయవాడ వేదికగా నార్ల ఉత్తమ పాత్రికేయ అవార్డులను అందిస్తామన్నారు. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేస్తామని, ఇందుకోసం లబ్ధప్రతిష్టులతో కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అవార్డుల ప్రదానం ప్రతి సంవత్సరం డిసెంబరు 1 వతేదీన క్రమం తప్పకుండా జరగుతుందని అచార్య యార్లగడ్డ స్పష్టం చేసారు. లోక్ నాయక్ పౌండేషన్ గత 21వ సంవత్సరాలుగా విశాఖ వేదికగా ఉత్తమ సాహితీ వేత్తలకు రూ.2 లక్షల పురస్కారం, ముగ్గురు సామాజిక సేవకులకు జీవన సాఫల్య పురస్కారాలుగా ఒక్కొక్కరికి లక్ష వంతున రూ.3 లక్షలు, మొత్తంగా రూ.5 లక్షల నగదు బహుమతితో క్రమం తప్పకుండా అందచేస్తూ వస్తుందన్నారు. తాజాగా పాత్రికేయిలకు కూడా పురస్కారాలు అందించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, ప్రముఖ కవి బండ్ల మాధవరావు, ప్రముఖ విద్యావేత్త గుమ్మా సాంబశివరావు, సుంకర నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 1,ప్రభాతవార్త:** శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి డిసెంబరు నెలలో మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బందరు–కొల్లాం–బందరు ప్రత్యేక రైళ్లు : ఈ నెల 2,9,16వ తేదీల్లో సోమవారాల్లో మచిలీపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07145 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం మధ్యాహ్నం 3.15గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరి,మంగళవారం రాత్రి 9.20గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07146ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 4,11,18వ తేదీల్లో బుధవారాల్లో తెల్లవారు జామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి గురువారం ఉదయం 7గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు పేదన,గుడివాడ, విజయవాడ, న్యూగుంటూరు,తెనాలి, బాపట్ల, చీరాల,ఒంగోలు, సింగరాయకొండ, కావలి,నెల్లూరు,గూడూరు, రేణిగుంట,కాట్పాడి,జోలార్ పేట్,సేలం,ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్,తిరువళ్ల, చెంగనూరు, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. **మౌలాలి-కొల్లాం-మౌలాలి ప్రత్యేక రైళ్లు :** మౌలాలి నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07143ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6,13,20,27వ తేదీల్లో శుక్రవారం ఉదయం 11.30గంటలకు మౌలాలి నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 7గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి మౌలాలి వెళ్లే నెంబర్ 07144ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 08,15,22,29వ తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10గంటలకు మౌలాలి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో చర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల,ఒంగోలు, నెల్లూరు,గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్,సేలం, ఈరోడ్, తిరుప్పూర్,కోయంబత్తూర్, పాల్ఘాట్, త్రిశూర్,అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్, కొట్ట యాం, చెంగనచేరి, తిరువళ్ల, చెంగనూరు, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం

### టీడీపీ కార్యకర్త ఆత్మహత్యపై ఎక్స్‌లో లోకేశ్ భావోద్వేగ పోస్టు



**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం కార్యకర్త శ్రీను ఆత్మహత్యపై మంత్రి నారాలోకేశ్ ఎక్స్‌లో భావోద్వేగ పోస్టు చేశారు. అన్నా..అన్నా.. అని పిలుస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసే శ్రీను తనకు ఆపద వస్తే ఒక్క మెసేజ్ చేయాలని పించలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు, ఐ మిస్ యూ అంటూ తన బాధను వ్యక్తపరిచారు. కష్టమేంటో కూడా అతడు చెప్పుకోలేదని లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఓ అన్నగా తానున్నానని వారికి అండగా అంటూ అన్ని బాధ్యతల్ని నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కష్టసుఖాలను పంచుకుందాం అంటూ కార్యకర్తలకు లోకేశ్ పిలుపునిచ్చారు. సమస్యలను కుటుంబం, స్నేహితులు, బంధువులు, పార్టీలో హితులు, ఎవరితోనైనా షేర్ చేసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని దయచేసి ఆత్మహత్య లాంటి తప్పుడు నిర్ణయాలు ఎవరూ తీసుకోవద్దని కోరారు. బతికే ఉందాం మరో నలుగురిని బతికిద్దాం అంటూ పిలుపునిచ్చారు. శ్రీను ఆత్మహత్య గురించి తెలుసుకొని కాపాడేందుకు తీవ్ర ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తనకు చెప్పాల్సిందని, కానీ, ఇలా ప్రాణాలు తీసుకోవడం చాలా విచారకరమని లోకేశ్ అన్నారు. అందరి కష్టాలను శ్రీను తన దృష్టికి తెచ్చేవాడు.. వారి కష్టాల పరిష్కారంకు కృషి చేసేవాడు. కానీ, తన కష్టం గురించి మాత్రం ఎప్పుడూ చెప్పలేదు. నీకు ఆపద వస్తే ఈ అన్నకి ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా? దిద్దలేని చాలా పెద్ద తప్పుచేశావు తమ్ముడు. అంటూ లోకేశ్ పేర్కొన్నారు. దయచేసి ఇటువంటి తప్పుడు నిర్ణయాలు ఎవ్వరూ తీసుకోవద్దు అని లోకేశ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 3 లక్షల 25 వేల మందికి హెచ్‌ఐవి

### ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులో ఎపి శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి

విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచ వ్యాప్తంగా 2030 నాటికి హెచ్ఐవీని పూర్తిగా నిర్మూలించే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి శ్రీ క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి మాట్లాడుతూ రాష్ట్రంలో హెచ్ఐవీ వైరస్ బారిన పడే వారిలో యువత ఎక్కువగా ఉంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "టేక్ ది రైట్స్ పాత్" అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 3 లక్షల 25 వేల మందికి హెచ్ఐవీ ఉన్నట్లు అంచనాలు ఉన్నాయన్నారు. ఇందులో 2 లక్షల 75 వేల మంది మాత్రమే చికిత్స తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో యువతకు 50 కి.మీ. కన్నా తక్కువ దూరంలో లింక్ ఏఆర్‌టీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏపీ శాక్స్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సరస్వతి మాట్లాడుతూ హెచ్ఐవి నిర్మూలన మన అందరి బాధ్యత అని, అది అవగాహనతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జేడీలు డాక్టర్. టి. మంజుల, డాక్టర్. కామేశ్వర్ ప్రసాద్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రవర్తి, అడిషనల్ డీఎం అండ్ హెచ్వో డా. జే. ఉషారాణి, కోఆర్డినేటర్ డా.రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. పద్మావతి, డాక్టర్. సమరం తదితరలు పాల్గొన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ గ్రౌండ్ నుంచి తుమ్మల పల్లి కళా క్షేత్రం వరకు ఎయిడ్స్ అవగాహనపై అనేక నినాదాలు ఇస్తూ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఏపీ శాక్స్ ఆధ్వర్యంలో విభిన్న విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభను కనపరిచిన వారిని అభినందిస్తూ సర్టిఫికేట్, మెమొంటోలను అందించడం జరిగింది. తదుపరి వినూత్న రీతిలో సోషల్ మీడియా లో ఫ్లాష్మాబ్స్ ద్వారా అవగాహన కల్పించడానికి యువతముందుకు రావడంతో వారిని అభినందిస్తూ మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారు.

## వీడియో వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ గ్రంథాలయ 57 వ వారోత్సవాల సందర్భంగా నవంబర్ నెలలో "విద్యార్థి వాహిని మా గ్రంథాలయం" అనే శీర్షికతో నిర్వహించిన వీడియో వక్తృత్వ పోటీల విజేతలను ప్రకటించారు. వారికి ఆదివారం ఠాగూర్ గ్రంథాలయంలో బహుమతులు అందజేసారు. ఈ పోటీల్లో ఇతర ప్రాంతాల విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు పోస్టు ద్వారా పంపించారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ మరియు అడిషనల్ గవర్నమెంట్ లీడర్ చిన్నం రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ శాల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొని వారి యొక్క మేధాశక్తిని నైపుణ్యతను అభివృద్ధి చేసుకున్నచో భవిష్య త్తులో ఉన్నత స్థానాలలో నిలబడతారని సమా జానికి మంచి చేసే పౌరులుగా తయారవుతారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిం చుచున్న విద్యార్థి వికాస వాహిని సంస్థ అధ్య క్షులు వి కేశవరావు ని ప్రత్యేకంగా అభినం దించినారు. విద్యార్థి వికాస వాహిని అధ్యక్షులు వి కేశవరావు మాట్లాడుతూ నేటి బాలబాలికలు గంధాలయాలను తరచుగా సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్ట్స్ సొసైటీ కార్యదర్శి పావులూరి చిదంబేశ్వరరావు విజ యవాడ లైన్స్ క్లబ్ జోనల్ సెక్రటరీ మహమ్మద్ ఇస్మాయిల్ గ్రంథాలయ అధికారిని కే. రమాదేవి సిబ్బంది కే రాంబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠకులు పాల్గొన్నారు.



వీడియో వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## స్త్రీలు చైతన్యవంతమై సమాజాన్ని చైతన్యం చేయాలి

### దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** అణగారిన వర్గాలకు చెందిన స్త్రీలపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కొవాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ అన్నారు. ఏ వర్గానికి చెందిన మహిళలైనప్పటికి అంతా ఈ పరిస్థితులను ప్రతిఘటించాలన్నారు. స్త్రీలపై జరిగే హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమంలో భాగంగా దళిత స్త్రీ శక్తి అధ్వర్యంలో గత నెల 27వ తేదీ నుండి నేటి వరకు గుంటూరు, కృష్ణ,ఎన్టీఆర్ జిల్లాలలోని పాఠశాలలు, కళాశాలలు, మురికివాడలు,గ్రామాల్లో ప్రచారో ద్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ,నేషనల్ కో–ఆర్డినేటర్ జాబాలి సత్యకామ,జిల్లా కో–ఆర్డినేటర్లు రోజా,రాణిలు పాల్గొన్నారు. విజయవాడలో జరిగిన ముగింపు సభలో ఝాన్సీ మాట్లాడుతూ రోజు రోజుకీ బాలికలపై,స్త్రీలపై పెరుగుతున్న హింసకు ప్రధాన కారణాల్లో కుటుంబం ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. హింస లేని సమాజం రావాలంటే తల్లిదండ్రులు చైతన్యవంతులయి సన్మార్గంలో నడిపించాలని కోరారు. మత్తు పదార్ధాలు,మాదక ద్రవ్యాలు సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయన్నారు. యుక్త వయ స్సులో పిల్లలు చెడు స్నేహాలకు తావివ్వకుండా,భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. పేదరికం పోవాలంటే ఒకే ఒక్క ఆయుధం చదువేనని,అందుకు చదువుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా పేదల జీవితాల్లో మార్పు రాదనీ,నిజమైన మార్పు రావాలంటే మనం చైతన్యవంతుల వడము అవ్వడమే పరిష్కార మార్గమన్నారు.




స్త్రీలపై జరిగే హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమ ముగింపు సభలో గెడ్డం ఝాన్సీ

# తిరుమల సమాచారం

## జనవరి 10నుంచి వైకుంఠ ద్వారదర్శనం

### 10న వైకుంఠ ఏకాదశి,11న ద్వాదశి

### పదిరోజులు విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనం



**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ వైష్ణవాలయాలలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా ప్రసిద్ది. కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మోక్షమార్గం వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠ ద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేయనుంది. జనవరిలో వైకుంఠద్వారం తెరచి ఉంచే 10వతేదీ నుండి జనవరి 19వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీ చేయనున్నారు.

**జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 10వతేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం జరుగుతంది. శ్రీదేవిభూదేవిసమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరధాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

## కొండపై తగ్గిన వానజోరు, డ్యామ్‌ల గేట్లు తెరచిన టిటిడి



**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఫెంగల్ తుఫాన్‌తో ఎడతెరపి లేకుండా మూడురోజులుగా కురుస్తున్న వర్షాలతో తిరుమల,తిరుపతిలో భారీగా వరదనీరు జలాశయాలకు చేరింది. భారీగా కురిసిన వరదనీటితో తిరుమలలోని జలాశయాలన్నీ పూర్తిగా నిండిపోయాయి. ఆదివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం డ్యామ్‌ల గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ డ్యామ్‌ల పరిసరాల్లో ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదివారం మధ్యాహ్నం నుండి వర్షంజోరు తగ్గింది. చిరుజల్లులతో కూడిన వాన అప్పుడప్పుడు కురిసింది. కొండపై విపరీతమైన చలివాతావరణం నెలకొంది.

## ఆలయాల పవిత్రత కాపాడటం అందరి బాధ్యత

### తిరుపతిలో భక్తుల ర్యాలీ




**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ఆలయాల్లో పవిత్రతను కాపాడుకోవడానికి హిందూ సనాతన భోర్డును ఏర్పాటు చేయాలని, హిందూ దేవాలయాల పరిరక్షణ ప్రతి హిందువుపై ఉందని బిజెపినేత, శ్రీవారిభక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం తిరుపతిలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెలగపూడి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో బాలాజీకాలనీలోని జ్యోతిరావుపూలే విగ్రహం నుండి పంచముఖ ఆం జనేయస్వామి విగ్రహం వరకు హిందూ సనాతన ధర్మాన్ని రక్షించాలంటూ ర్యాలీ చేపట్టారు. టిటిడిలో సమాచార హక్కు చట్టం తీసుకురావాలని, తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలను భక్తులకు తెలిసేలా ప్రతి సంవత్సరం ఆడిట్ రిపోర్టు టిటిడి వెబ్‌సైట్‌లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. తిరుమలలో అవినీతి నిర్మూలనకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీకారం చుట్టడం శుభపరిణామమన్నారు.

## 'కల్తీ' కారకులపై వేటుకు 'సిట్' సిద్ధం!



**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి కారకులను గుర్తించిన సిబిఐ సిట్ అధికారులు చర్యలకు సిద్ధమవుతోంది. వారంరోజులు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తు చేపట్టిన సిట్ బృందం దోషులెవరనేది తేల్చే పనిలో నిమగ్నమైంది. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు సిద్ధం చేశారు. పవిత్రమైన లడ్డూలను కలుషితంచేసిన పాపం పై శిక్ష ఎవరికి పడనుందనేది రెండు రోజుల్లో తేలిపోనుంది. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు డైరీ నిపుణులతో ఇప్పటికే ప్రస్తుత టిటిడి అధికారులు ఓ కమిటీ ఏర్పాటు చేసిన టిటిడి , ఎన్‌డిఆర్ఎ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సురేంద్రనాథ్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ఆచార్య స్వర్ణలత, బెంగళూరుకు చెందిన డాక్టర్ మహదేవన్ అభిప్రాయాలు తీసుకున్నారు. నెయ్యి రుచిని పొందడానికి వెన్నను 120డిగ్రీల సెంటిగ్రేడ్‌లో 2–5నిమిషాలు వేడిచేస్తే నాణ్యత తెలిసిపోతుందని చెబుతున్నా అందుకు తగ్గట్లు టిటిడిలో ఎందుకు చర్యలు తీసుకోలేదనేది సిట్ ఆరా తీసింది.



## ప్రత్యేక హోమాలతో లోకక్షేమం

### వేదోక్తంగా ముగిసిన కార్తీకమాస పూజలు

**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం అనుబందంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో నెలరోజులపాటు జరిపించిన పలు రకాల హోమాలు, ప్రత్యేక పూజలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. వేదోక్తంగా నెలరోజులపాటు ఆలయంలో నిర్వహించిన ఈ హోమమహోత్సవాలతో లోకక్షేమం, మానవాళి ఆయురారోగ్యాలతో ఉంటారని ఆలయ అర్చకులు అనుగ్రహించారు. ఆదివారం ఉదయం ఛండీహోమాన్ని నిర్వహించి మహాపూర్ణాహుతితో మొత్తం హోమమహోత్సవాలను ముగించారు.

పంచ ఉత్సవమూర్తులకు పలు రకాల రుద్రయాగం,కపిలేశ్వరహోమం, గణపతి హోమం, సుబ్రమణ్యేశ్వరహోమం, కామాక్షి హోమం, కాలబైరవహోమం, చండీ హోమంతో సాయంత్రం మహాపూర్ణాహుతి, మహా శాంతి అభిషేకం,కలశ ఉద్వాసన కపిలేశ్వ రస్వామి పుష్కరిణిలో పవిత్రంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

2-12Pg6exHMNWJQE.qxd:2-12Pg6exHMNWJQE.qxd 1/1/02 9:24 AM Page 1






ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వెన్నపూస సుబ్బిరెడ్డి

# సమస్యలను పరిష్కరించకుంటే దశల వారీ ఉద్యమం

## ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే దశల వారి ఉద్యమం చేపడతామని ఏపీ విద్యుత్తు కార్మిక సంఘాల పోరాట కమిటీ( ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ) హెచ్చరించింది. ఎపి విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల , కార్మికుల ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ కార్యవర్గ సమావేశము విజయవాడ నగరంలోని సి. ఐ . టి .యు రాష్ట్ర కార్యాలయములో ఆ కమిటీ చైర్మన్ పి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని అదాని, టాటాకు దారాదత్తం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయతింస్తోం దన్నారు. అడ్డగోలుగా కుదుర్చుకున్న పి పి ఏ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు .స్మార్ట్ మీటర్స్ ఏర్పాటుచేసి ప్రజల మీద పెద్దఎత్తున విద్యుత్ భారాలు వేయబోతున్నారని అన్నారు. దేశములో విద్యుత్ రంగాన్ని నాశనం చేయడానికి మోడీ సర్కార్ ముందుకెళ్తోందన్నారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా పోరాడి విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలన్నారు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వెన్నపూస సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ఎపి విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఇరవై ఐదువేల మంది కాంట్రాక్టు కార్మికుల దీర్ఘ కాల డిమాండ్స్‌ను గత ప్రభు త్వం పట్టించుకోలేదన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పెర్మనెంట్ చేస్తానని హామీ ఇచ్చిన వైస్ .యస్ జగన్ మోహన్ రెడ్డి మాట నిలుపు కోకుండా ముఖ్యమంత్రి పీఠం నుండి దిగిపోయా డన్నారు. తెలుగుదేశం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా నారా లోకేష్ యువ గళం లో తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల డిమాండ్స్ ను పరిస్కరిస్తామని హామీ ఇచ్చారని అయన తన మాట నిలబెట్టుకుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సమావేశములో స్ట్రగుల్ కమిటీ నాయకులు ముజఫర్,సూరిబాబు మోహన రావు, గంగయ్యశివశంకర్ పుల్లారెడ్డిలు మాట్లాడారు.

# హ్యాట్రిక్ కోసం ఒకరు..ఉనికి కోసం మరొకరు..

## రైల్వే ఎన్నికల ప్రచారానికి నేడు తెర




**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 1,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఈనెల 4,5,6వ తేదీల్లో జరుగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రచా రానికి నేడు తెరపడనుంది. రైల్వే కార్మిక సంఘాలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని తమతమ విజయం కోసం విరోచితంగా పోరాడు తున్నాయి. ఎన్నికలకు ఇక రెండు రోజుల గడువు మాత్రమే ఉండటంతో రైల్ భవన్/రైల్ నిలయంలపై విరోచిత పోరాటాల ఫలితంగా అరుణ పతాకాన్ని ఎగురవేయాలని ఒకరు,త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మరొకరు శ్రమతోడ్చి పనిచేస్తున్నాయి. 1924నుంచి రైల్వే కార్మికహక్కులకై,శతాబ్దకాలంగా కార్మికోద్యమ చరిత్రలో యాజమాన్యం ఎంతటి అడ్డంకులు,అవాంతరాలను సృష్టించిన వాటిని ఏమాత్రం లెక్కచేయకుండ సమర్ధవంతంగా ఎదురొడ్డి ప్రాణ త్యాగాలు సైతం చేసిన ఎఐఆర్ఎఫ్, యాజమాన్యం తో సంప్రదింపులు చర్చలు జరిపి రైల్వే కార్మికులకు న్యాయం చేకూర్చిన కార్మిక సంఘాలు ఈ ఎన్నికలను సవాలుగా తీసుకుని గెలుపు కోసం పోరాడుతున్నాయి. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపును రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించి పోల్ అయిన మొత్తం ఓట్లలో 30శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఓట్లు సాధించిన కార్మిక సంఘాలను గుర్తించాలని నిర్ణయించడంతో,2007నవంబరు 26,27,28వ తేదీల్లో జరిగిన తొలి రహస్య బ్యాలెట్ ఎన్నికలలో నాడు ఎఐఆర్ఎఫ్ దేశస్థా యిలో 13రైల్వే జోన్‌లలో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. రెండు జోన్‌లలో ఎన్‌ఎఫ్ఐఆర్,మరొక జోన్‌లో బిఆర్ఎంఎస్‌లు విజయం సాధించి గుర్తింపు పొందాయి. 2013ఏప్రిల్ 25,26,27వ తేదీల్లో జరిగిన రెండో దఫా ఎన్నికలలో ఎఐఆర్ఎఫ్-11 జోన్‌లలోను,ఎన్‌ఎఫ్ఐఆర్ కాస్త పుంజుకుని 06జోన్‌లలో గెలుపొందాయి. ప్రస్తుతం జరుగు తున్న మూడో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో రెండు కార్మిక సమాఖ్యలు కూడా తమ విజయం కోసం ఉనికిని కాపాడుకోవడం కోసం రేయింబవళ్ల అవిశ్రాంతంగా శ్రమిస్తు న్నాయి. రైల్వే కార్మికోద్యమ చరిత్రలో రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఆది నుంచి చారిత్రాత్మకమైన కీలకపాత్ర పోషిస్తోంది. ఎన్‌ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య,సహాయ కార్యదర్శి భరణి భానుప్రసాద్,ఎఐఆర్ఎఫ్ జాతీయ కోశాధికారి శంకర్‌రావులు సైతం ఇప్పటికే డివిజన్‌లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. డివిజనల్ రైల్వే కార్మిక సంఘాలు,ముఖ్యంగా రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్,ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్‌లు ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకొని ఆయా సంఘాల కార్మికులను, నారీ లోకం మహిళా సిబ్బంది సైతం రాయలసీమ జిల్లాలలో,డివిజన్ వ్యాపితంగా పర్యటించి ముమ్మరంగా ప్రచారం నిర్వహించాయి. రైల్వే జోన్‌లో పోటీ ఢీ అంటే ఢీ అన్న రీతిలో హోరా హోరీగా సాగుతుంది. వీరితో పాటుగా మరో మూడు కార్మిక సంఘాలు సైతం ఎన్నికల బరిలో ఉన్నప్పటికీ పోటీ ప్రధానంగా మజ్దూర్ యూనియన్,ఎంప్లాయిస్ సంఘ్‌ల మధ్యనే ఉంది. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో విజ్ఞులైన ఓటరు మహాశయులు తమ ఓటును ఎవరికి వేయాలో అనేవిషయంలో ఇప్పటికే తుది నిర్ణయానికి వచ్చేసినట్టు పరిస్థితులను బట్టి అర్ధమవుతోంది. ఇకఎన్నికలు జరగడమే తరువాయి ఏమైనా ఫలితాలు పూర్తి ఏకపక్షంగా ఉండే అవకాశం ఉంది.

# జెసి వ్యాఖ్యలపై స్పందించిన వెంకటరామిరెడ్డి



**అనంతపురం, డిసెంబరు 1 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి నేత, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పై వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన ఆరోపణపై అనంత ఘాటుగా స్పందించారు.మీ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు భయపడం. ప్రాణం అందరికీ ఒక్కటే. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాట చేయడానికి వెనుకాడం అంటూ తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డికి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు, అవినీతి ఆరోపణలపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి గురించి మొన్న ప్రెస్‌మీట్‌లో మాట్లాడా. ఎక్కడ చూసినా అవినీతి జరుగుతోందని, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని అన్నాను. ఒకరిని ఉద్దేశించి కాకుండా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇసుక, మట్టి, మద్యం, బూడిద వ్యాపారంలో ఉన్నారని చెప్పా. ఈ విషయాలన్నీ పత్రికలు ఘోషించినవే..! ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చినవే. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కూడా వాళ్ల పార్టీ మీటింగ్స్‌లో చెప్పారు. చంద్రబాబు చెప్పినా పరిస్థితి మారలేదనే మేం మాట్లాడాం. మీలా గతంలో బెదిరించినోళ్లు జిల్లాలో ఉన్నా మాఫియాను మాత్రం తయారు చేయలేదు. ఇలాంటి మాఫియా జిల్లాకే హానికరం. ఆయనకు కూడా హానికరమే. ఇది మంచిది కాదు. పత్రికల్లో రాస్తే వాళ్లను బెదిరిస్తారు. వాళ్ల పార్టీ వాళ్ల మీదకే వెళ్తారు. అధికారులను బెదిరిస్తారు. ఐఏఎస్, ఐసీఎస్‌లను బెదిరిస్తారు. అందరూ నోరు మూసుకుంటున్నట్లు మమ్మల్ని మూసుకోమంటే కుదరదు. మీ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు ఎవరూ భయపడర్మ అని తెలిపారు.



కాళంగి నదిని పరిశీలిస్తున్న ఎస్ఇ మదనగోపాల్

# నిండిన ప్రాజెక్టులు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 1 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు నిండి గేట్లు తెరచుకున్నాయి. మూడురోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలకే అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు ధ్వంసమయ్యాయి. తిరుపతి,శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లోని ప్రాజెక్టులు నిండటంతో ఇంకా ఇన్‌ఫ్లో ఉండటంతో ఇరిగేషన్ ఎస్ఇ మదనగోపాల్, తిరుపతి ఎస్‌పి సుబ్బరాయుడు,స్థానికపోలీసులు ఆయా పరిధిల్లో అప్రమత్తమయ్యారు. సాధారణంగా ఈశాన్య రుతుపవనాల ద్వారా నవంబర్ మాసం సగటు సాధారణ వర్షపాతం 332 మి.మీలు నమోదు కావాలి. కానీ కేవలం 224 మి.మీలు మాత్రమే నమోదైంది. డిసెంబర్ సాధారణ సగటు వర్షపాతం 174 మి,మీలు నమోదు కావాల్సి ఉండగా డిసెంబర్ 1 ఉదయం రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు 88 మి.మీలు నమోదైంది. ఇక అక్టోబర్ మాసం సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా 320 మి.మీలు నమోదైంది. అక్టోబర్ మాసం వర్షాలతో బాగా నెమ్ము ఎక్కిన భూమిపై నవంబర్ వర్షాలతోపాటు ఫెంగల్ తుఫానుతో ప్రాజెక్టులు పొంగి పొర్లాయి.

**ప్రాజెక్టులలో నీటి పరిస్థితి:** తిరుపతి జిల్లాలో ఫెంగల్ తుఫాన్‌తో సాగునీటి ప్రాజెక్టుల పొంగిపొర్లాయని ఎస్ఇ నందగోపాల్ వివరించారు. శ్రీకాళహస్తి పట్టణం గుండా పారే స్వర్ణముఖి నది నుంచి 11275.55 క్యూసెక్కుల నీరు సముద్రం పాలౌతుంది. కాగా ఆరణియార్‌కు సంబంధించిన నాలుగు గేట్లు తెరచినారు. ఎఫ్ఆర్ లెవల్ 281 అడుగులు కాగా ఆదివారం ఉదయం 276.8 అడుగుల నీరు చేరింది. ఇన్‌ఫ్లో 4050 క్యూసెక్కులుండగా గేట్లు తెరచి నీటిని వదలిపెట్టారు. అలాగే మల్లిమడుగు రిజర్వాయర్ 366 అడుగులు కాగా రిజర్వాయర్ నిండటంతో 4250క్యూసెక్కుల నీటిని స్వర్ణముఖికి వదలి పెట్టినట్లు ఎస్ఇ నందగోపాల్ వివరించారు.

# ఆధిపత్యం కోసమే హత్య

## హిజ్రా హాసిని హత్య కేసు ఛేదించిన పోలీసులు




వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

**నెల్లూరు క్రైమ్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** జిల్లాలో సంచలనం రేపిన హిజ్రా నాయకురాలు హాసిని హత్య కేసును పోలీసులు ఛేదించారు. హిజ్రాలలో ఉన్న రెండు గ్రూపుల మధ్య ఆధిపత్యమే ఈ హత్యకు దారి తీసినట్లు, అందుకు కొందరు పాత నేరస్తులు సహకరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలను ఆదివారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. చిన్న చెరుకూరు గ్రామానికి చెందిన మాణికల హాసిని (33) హిజ్రాల సంఘానికి నాయకురాలిగా వ్యవహరిస్తున్నారు. కేవలం నెల్లూరు నగరం మాత్రమే కాకుండా రాయలసీమలోని అన్ని జిల్లాలు, కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, రాయచూరు, ధార్వాడ్ తదితర ప్రాంతాల్లోని హిజ్రాలందరికి హాసిని నాయకిగా వ్యవహరిస్తున్నారు. అంతకుముందు ఇదే తరహాలో హిజ్రాల అందరికీ నాయకురాలిగా వ్యవహరిస్తున్న రాయపనేని అలేఖ్య కు, హాసినికి మధ్య విభేదాలు నెలకొన్నాయి. తనకంటే చిన్నది అయిన హాసిని ఎదగడం సహించలేకపోయిన అలేఖ్య సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నది. ఇదే సమయంలో మరో రెండు హిజ్రా గ్రూపులకు నేతృత్వం వహిస్తున్న సులోచన, షీలాలకు హాసినితో విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలో అలేఖ్యతో జత కూడిన సులోచన, షీలాలు హాసిని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయంలో తమకు సహకరించాలని సుందరయ్య కాలనీకి చెందిన చింతల భూపతిని కోరగా అతను తన స్నేహితులతో కలిసి హాసినిని చంపేందుకు నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో నవంబర్ 26వ తేదీ విడవలూరు మండలం పార్లపల్లి లోని మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు ముగించుకుని కారులో వస్తున్న హాసినిని కొడవలూరు మండలం టపాతోపు రైల్వే అండర్ పాస్ వద్ద తమ వాహ నాలతో అడ్డగించి 15 మంది ముద్దాయిలు అతి దారుణంగా హాసినిని చంపి వేశారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుల్లో 12 మందిని అరెస్టు చేశారు. అరెస్టు కాబడిన ముద్దాయిలు: ఇల్లపు వంశీకృష్ణ (నాలుగో మైలు), మొలతాటి రాము (మార్టూరు మండలం, బాపట్ల జిల్లా), తాండ్ర కార్తీక్ (అల్లీపురం), అంబూరు (4వ మైలు), షేక్ మస్తాన్ వలి (4వ మైలు), కొత్త పార్టీ వెంకటాద్రి (నాల్గవ మైలు), కొత్తపల్లి రాజేష్(కిసాన్ నగర్), గురునాథం నరసింహ (4వ మైలు), నెల్లూరు వంశీ (జేజే పేట, ఇందుకూరుపేట మండలం), ఊటుకూరి శివ (బోడిగాడి తోట), రాయపనేని అలేఖ్య ( జనార్దన్ రెడ్డి కాలనీ), చింతల భూపతి (సుందరయ్య కాలనీ). మరో ముగ్గురు నిందితులు అరెస్టు కావాల్సి ఉందని, వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, కొడవలూరు, వెంకటాచలం, నెల్లూరు రూరల్ సీఐలు సురేంద్రబాబు, సుబ్బారావు, వేణు లతోపాటు వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులపై విస్తృత సమీక్ష



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాసరెడ్డికి, నిత్యాన్నదాన ప్రసాదంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త :** రాబోయే 100 సంవత్సరాలకు భక్తులకు కావాల్సిన సౌకర్యాల కల్పన దిశగా మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తామని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం మహామండపంలో జరిగిన మాస్టర్‌ప్లాన్ అభివృద్ధి పనులపై జరిగిన విస్మృత సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ పనులు గతంలో కొంతమేర అమలు చేసి మధ్యలో ఆపినందున తిరిగి కొనసాగిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి అమలుచేస్తున్న ప్రసాదం స్కీం ద్వారా నిధులు పొందేందుకు వీలుగా కాటేజీలు, వెయిటింగ్ రూంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్రం అమలు చేస్తున్న టెంపుల్ టూరిజం ద్వారా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, వీలైనన్ని ఎక్కువ నిధులు అందుకునేలా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఈ సమీక్షలు పలు సూచనలు చేశారని, వాటిని మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్‌ప్లాన్‌ను వివరంగా తెలిపారు.

**ఆలయాభివృద్ధికి కృషిచేస్తామన్న ఎంపి:** దుర్గమ్మ ఆలయాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. ఈ సమీక్షలో దేవదాయశాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, దేవదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1లక్షను విజయవాడకుచెందిన జి రామిరెడ్డి ఫ్రూట్స్ అధినేత జి రామిరెడ్డి సతీసమేతంగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై కేసు పెట్టలేదు: బాలిక తండ్రి రమణ వివరణ

**తిరుపతిరూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై కేసు పెట్టాలని నేను పోలీసులకు చెప్పలేదు. నా కూతురుపై దాడి జరిగితే మేమే స్వయంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని పిలవడం జరిగిందని బాలిక తండ్రి రమణ మీడియాకు తెలియజేసారు. యర్రావారిపాళ్యం మండలం, యలమందలో ఓ బాలికపై దాడి జరిగిన విషయం తెల్సిందే. వాస్తవాలు తెలియకుండా అన్ని పత్రికలలో కథనాలు వచ్చాయి. దీనిపై యర్రావారిపాళ్యం పోలీసుస్టేషన్‌లో చెవిరెడ్డిపై కేసు నమోదైన విషయం తెల్సిందే. దీనిపై స్పష్టత ఇవ్వటానికి బాలిక తండ్రి రమణ మీడియా ముందుకు వచ్చారు. ఆదివారం పద్మావతిపురంలో టిటిడి మాజీ చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రమణ మాట్లాడుతూ నా కూతురుపై దాడి జరిగితే మేము స్వయంగా పిలవడం జరిగిందని, చెవిరెడ్డిపై కేసు పెట్టమని ఎవరికి చెప్పలేదన్నారు. తాను చదువుకోలేదని, పోలీసులు సంతకం పెట్టమంటే పెట్టానే తప్ప, చెవిరెడ్డిపై కేసు పెట్టలేదన్నారు. నా బిడ్డకు అన్యాయం జరిగితే సహాయం చేయడానికి వచ్చిన మంచి మనిషిపై కేసు ఎలా పెడతామని వాపోయారు.

# మేకలకాపరిని హత్యచేసిన వ్యక్తి అరెస్ట్

## కావలి డిఎస్పీ శ్రీధర్

**కావలి (నెల్లూరు), డిసెంబరు 1 ప్రభాతవార్త:** కొండాపురం మండలం గానుగపెంటలో మేకలకాపరి బంకా తిరుపాలును హత్యచేసిన వ్యక్తిని అరెస్ట్‌చేసి అతనివద్ద ఉన్న కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు కావలి డిఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. డబ్బు ఆశతో మేకలకాపరి బంకా తిరుపాలును కావడిమల్లి అలియాస్ గురునాధం మాల్యాద్రి కత్తితో హత్యచేశాడన్నారు. పొలంలో పశువులకాపరివద్ద




ఉన్న 23 మేకలను అపహరించాడన్నారు. గత నెల 27వ తేది మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో బంకా తిరుపాలును హత్యచేసి అతను మేపుకుంటున్న 23 మేకలను అపహరించాడన్నారు. ఈ మేకల విలువ 2లక్షల 30వేలు ఉంటుందన్నారు. ఈ మేకలను తోలుకుని అగ్రహారం రోడ్డులో పోతుండగా నలుగురు వ్యక్తులు మాట్లాడుకోవడం చూసి వారివద్దకు పోయి డబ్బులుకు ఇబ్బందిగా ఉందిఅని చెప్పి తక్కువ ధరకు మేకలను అమ్ముతానని చెప్పాడన్నారు. వారిలో ఇద్దరువ్యక్తులు గోపి, నవీన్‌లకు చెరొక మేకను అమ్మి 4500లు తీసుకున్నాడన్నారు. మరో వ్యక్తి గోవర్ధన్‌కు అనుమానం వచ్చి తనఫోన్‌లో వీడియో తీశారన్నారు. అది గమనించిన కావడి మల్లి అలియాస్ గురునాధం మాల్యాద్రి భయపడి మేకలను అక్కడే వదిలేసి తప్పించుకుని పారిపోయాడన్నారు. కత్తితో పొడిచిన తిరుపాలు చనిపోయాడని తెలిసి పోలీసులు ముద్దాయికోస వెతుకులాట ప్రారంభించారన్నారు. ఈ విషయం తెలుసు కుని సత్యవోలు విఆర్ లో వద్ద కావడిమల్లి లొంగిపోయారన్నారు. ఈ కేసులో కలిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి. వెంకట నారాయణ, కొండాపురం ఎస్ఐ ఎం.వెంకట రావు, వింజ మూరు ఎస్ఐ కె.ప్రతాప్, హెడ్‌కానిస్టేబుల్ బి.రమేష్ కుమార్, కానిస్టేబుళ్లు ఆర్ మహేష్, పి. సుబ్రహ్మణ్యం, యు.రాజశేఖర్, యన్.సురేష్, వింజమూరు కానిస్టేబుల్ యస్‌కె.సుల్తాన్‌బాష, కొండాపురం కానిస్టేబల్ యం.ప్రతాప్, ఏఆర్‌పిసి కె.శ్రీకాంత్‌లు ఈ కేసులో కృషిచేశారన్నారు. ఈ సమావేశంలో కలిగిరి సి.ఐ వెంకటరమణ, కొండాపురం ఎస్ఐ వెంకటరావులు పాల్గొన్నారు.

# శివయ్యను దర్శించుకున్న 30వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబరు 1 ప్రభాతవార్త:** ఆదివారం సుమారు 30 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. ఓ వైపు వర్షం కురుస్తున్నా భక్తులు పట్టించుకోకుండా హాజరయ్యారు. రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేలు జరగగా అభిషేకాలు ఏనిమిది పదులు వరకు జరిగాయి. అయితే ఉదయం నుంచి ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి, డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్సె పెక్టర్లు హరియాదవ్, సుదర్శనంలు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఇఒ బాపిరెడ్డి స్వతహాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది.

**6వేల రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 2070 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 1620 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 3179 మంది, రూ.750టిక్కెట్లతో 1494, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 435 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 379 మంది, రూ.5వేల టిక్కెట్లు 105 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 123 శనీశ్వరాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 37 శనీశ్వరాభిషేకాలు 24,నిత్యకళ్యాణ సేవల్లో 7 జరిగినట్లు సమాచారం అందించారు.



# కల్పవృక్ష వాహనంపై కోర్కెలు తీర్చే అలివేలు మంగ

**తిరుచానూరు, డిసెంబరు 1, ప్రభాత వార్త:**కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి అలివేలుమంగమ్మ కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం ఉదయం కల్పవృక్ష వాహనంపై రాజగోపాలస్వామివారి అలంకారంలో చంద్రకోలు, దండం ధరించి పద్మావతి అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిరహించారు. అనంతరం ఉత్స వర్లను వాహనం మండపంకు వేంచేపు చేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం తిరువీధులలో తులకరి చినుకుల నడుమ కల్పవృక్ష వాహనంలో అలివేలుమంగమ్మ భక్తులను అనుగ్రహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి అనుగ్రహానికి పాత్రులైనారు. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, చలపతి, ఏవియస్ఓ సతీష్ పాల్గొన్నారు.



# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు


## పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం డిసెంబర్ మాసంలో జాతర నిర్వహణకు ముస్తాబౌతుంది. ఈ నేపధ్యంలో దేవస్థానం ఇఒ టి.బాపిరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఏడుగంగమ్మల జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. జాతరలు మన సంప్రదాయాలకు దిక్సూచిలని ఎంఎల్‌ఏ అన్నారు. ప్రతి ఏడాది నిర్వహించే ఏడుగంగమ్మల జాతర ప్రభుత్వ కార్యక్రమం అని వివరించారు. ఈ ఏడాది జాతరలో దేవస్థానం ప్రధాన పాత్ర వహించాలని సూచించారు. సాధారణంగా ఏ ప్రాంతంలో అయినా రాష్ట్రంలో అయినా ఒక చోట గంగమ్మను ప్రతిష్ఠించి పూజలు జరపటం ఆనవాయితి కానీ శ్రీకాళహస్తిలో ఏడు చోట్ల ఏడు గంగమ్మలను ప్రతిష్టించి పూజలు నిర్వహించటం ఆనవాయితి అన్నారు. ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా జాతరను నిర్వహించుటకుఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులకు ఎంఎల్‌ఏ సూచించారు.

**8న చాటింపు,11,12న జాతర:** ఓ వైపు చలి,మంచు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. ఈ నెల 8 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్దం చేస్తు న్నారు. డిసెంబర్ 11,12 తేదుల్లో జాతర నిర్వహించుటకు సిద్దం చేస్తున్నారు.

# జాతీయ స్థాయిలో మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణిల ప్రతిభ

**సచివాలయం,డిసెంబరు 1,ప్రభాతవార్త :** 2024 అండర్ 20 జాతీయ మహిళా ఫుట్‌బాల్ జట్టు ట్రయల్ కోసం ఇద్దరు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిభావంతులైన క్రీడాకారిణిలు ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఎంపికచేసింది. అనంతపురం జిల్లా మందల అనూష,కడప జిల్లాకు చెందిన తమటపు అరుణ ఈ ట్రయల్ రన్‌కు ఎంపికయ్యారు.గతేడాది కూడా ఆంధ్రప్రదేశ్ నుండి ఇద్దరు జూనియర్ అమ్మాయిలు జాతీయ జట్టు ప్రాబబుల్స్‌గా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్రంలో టోర్నమెంట్‌లు ఎక్కువగా నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుండడంతో ఏపి క్రీడాకారిణిలు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్నారు. ఆటలో తమను




ప్రోత్సహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్‌లకు ఈ సం దర్భంగా మందల అనూష, తమటపు అరుణ కృతజ్ఞతలు తెలిపారు. మందల అనూష, తమటపు అరుణలు మరిన్ని విజయాలు అందుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని,పేరు ప్రఖ్యాతలు జాతీయస్థాయిలో పెంచాలని ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కోటగిరి శ్రీధర్,డేనియల్ ప్రదీప్‌లు ఆకాంక్షిస్తూ వారికి అభినందనలు తెలిపారు.

2-12Pg5exN.qxd:2-12Pg5exN.qxd 1/1/02 7:17 AM Page 1



# అక్రమ వలసదారులకు అమెరికాలో విడిది!

## బైడెన్ పాలనపై వివేక్ రామస్వామి ధ్వజం



**వాషింగ్టన్, డిసెంబరు 1:** అక్రమ వలసదారులకు వసతి కల్పించేందుకు న్యూయార్క్‌లోని పాకిస్థాన్ ప్రభుత్వ హోటల్‌కు 1860.40 కోట్లను చెల్లించడాన్ని రిపబ్లికన్ పార్టీ నాయకుడు వివేక్‌రామస్వామి అభ్యంతరం వ్యక్తం చేసారు. అక్రమ వలసదారులకోసం పన్నుచెల్లింపుదారుల నిధులతో విడిది ఏర్పాట్లుచేయడాన్ని ప్రశ్నించారు. అమెరికాలో వారికి ఆశ్రయం కల్పించడగానికి న్యూయర్క్ నగరపాలక సంస్థ పాక్‌ప్రభుత్వానికి చెందిన రూజ్‌వెల్ట్ హోటల్‌కు సొమ్ముచెల్లిస్తోందని వార్తలు రావడంపై ఆయన స్పందించారు. ఇటీవల అమెరికాకు చెందిన రచయిత జాన్ లెఫెవ్రే సోషల్‌మీడియాలో అనేక విమర్శలు చేసారు. మన్హట్టన్‌లోని రూజ్‌వెల్ట్ హోటల్ ప్రస్తుతం పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ యాజమాన్యం అధీనంలో ఉందని, అందులో అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించడానికి న్యూయార్క్ నగరం పాకిస్థాన్‌ప్రభుత్వానికి 220 మిలియన్ డాలర్లు చెల్లిస్తోందని పాక్ దివాలా తీయకుండా ఐఎంఎఫ్‌తో చేసుకున్న 1.1 బిలియన్ డాలర్ల డీల్‌లో భాగంగానే ఈ హోటల్‌ను ఎంచుకున్నారని వివేక్ ఆరోపించారు. ఈ స్వీట్ డీల్‌కు ముందు 2020 నుంచి ఈ స్టార్ హోటల్ సరైన బుకింగ్స్‌లేక మూతపడిందని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేరుతో ఉన్న ఈ 19 అంతస్తుల భవనం ప్రస్తుతం ఈ వ్యవహారానికి కేంద్రంగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. మొత్తం 1200 గదులున్నాయన్నారు. ఈ పోస్టుకు వివేక్ స్పందిస్తూ అక్రమ వలసదారులకు పన్ను చెల్లింపుదారులే పాక్ ప్రభుత్వహోటల్ విడిదిని ఏర్పాటు చేసారని అంటే నగర పన్నుచెల్లింపుదారులే మన దేశంలో వారు ఉండేందుకు డబ్బులు చెల్లిస్తున్నారని ఇదిమరీ విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన అనంతరం టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) సంయుక్త సారథులుగా నియమించారు. ఏటా ప్రభుత్వం ఖర్చుచేస్తున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికట్టడానికి ఫెడరల్ సంస్థలను పునర్నిర్మించడానికి వీరిద్దరూ కృషి చేస్తారని ట్రంప్ ప్రకటించారు.వీరు వలంటీర్లుగా ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రభుత్వం తరపున పోరాట వీరులుగా ఉంటారని ట్రంప్ తాను గెలిచిన వెనువెంటనే ప్రకటించడం గమనార్హం.

# ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్

## కాష్ పేరు ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్‌డీసీ, డిసెంబరు 1:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రభుత్వ యంత్రాంగాన్ని సన్నద్ధంచేసుకుంటున్నారు. పలువురు భారత సంతతికి చెందిన ప్రముఖులకు కీలక పదవులు కూడా కేటాయిస్తున్నారు. ప్రముఖ న్యాయవాది కశ్యప్ పటేల్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్‌గా ఆయన్ను నియమించనున్నట్లు ఆదివారం ప్రకటించారు. కాష్ గొప్ప న్యాయవాది అని పరిశోధకుడని అమెరికాలో అవినీతి నిర్మూలనకు న్యాయాన్ని గెలిపించేందుకే నిరంతరం శ్రమిస్తున్నారని అమెరికా ప్రజలకు అండగా నిలిచారని ఆయన నియామకంతో ఎఫ్‌బిఐకి పూర్వవైభవం తీసుకొస్తామని ట్రంప్ అన్నారు.ట్రంప్‌కు వీరవిధేయుడిగా కశ్యప్‌కు పేరుంది. కశ్యప్ కుటుంబ మూలాలు గుజరాత్‌లో ఉన్నాయి. ఆతడి తల్లితండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. ఆతడి తండ్రి ఉగాండలో నియంత ఇడీ అమీన్ బెదిరింపుల కారణంగా అమెరికాకు వలసవచ్చారు. న్యూయార్క్‌లోని గార్డెన్‌సిటీలో 1980లో కశ్యప్ పుట్టాడు. యూనివర్సిటీ ఆఫ్ రిచ్‌మండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తిచేసాడు. ఆ తర్వాత ఒక లా సంస్థలో పనిచేయాలనుకున్నా కొలువు లభించలేదు. దీనితో ఆతడు మియామీ కోర్టుల్లో పబ్లిక్ డిఫెండర్‌గా పనిచేసి అనేక హోదాల్లో న్యాయవ్యవస్థల్లో సేవలందించారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరి పోటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశరాజధాని ఢిల్లీకేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీకి వచ్చేఏడాదిజరిగే ఎన్నికల్లో ఏపార్టీతోను పొత్తులు పెట్టుకోమని ఆప్ ఒంటరిగానే పోటీచేస్తుందని ఇండియా కూటమితో పొత్తుకు తాము సిద్ధంగా లేమని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీఎ న్నికల్లో ఆప్ పొత్తులకు దూరంగానే ఉండాలని భావించిందని, ఒంటరి పోరుకే తాము ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఆప్ అధినేత చేసిన ప్రకటనతో ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయంలోకూడా పంజాబ్‌లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించిన సంగతి తెలిసిందే. 13 స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగింది. ఇపుడు ఢిల్లీ ఎన్నికల్లో పొత్తులేకుండాచేస్తామని కాంగ్రెస్ కూడా ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఆప్ కూడా ఒంటరిపోరుకు సిద్ధం అంటూ తాజాగా తెలిపింది. దక్షిణ ఢిల్లీలోని మాలవీయనగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి దాడికిపాల్పడిన ఘటన సంచలనం రేపినసంగతి తెలిసిందే. మెరుపువేగంతో స్పందించిన భద్రతా సిబ్బంది ఆతడిని అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. ఈ దాడిపై కేజ్రీవాల్ కూడా స్పందించారు.

అసలు నేను చేసిన తప్పేమిటి? ఢిల్లీ శాంతి భద్రతల అంశాన్ని లేవనెత్తాను. కేంద్ర మంత్రి అమిత్‌షా ఈ విషయంలో చర్యలు తీసుకుంటారని ఆశించాను కానీ దానికి బదులు పాదయాత్రలో నాపైనే దాడి జరిగింది.ఒకవ్యక్తి నాపై ద్రావకం విసిరాడు.

త అది ప్రమాదకరం కాదు కానీ అది హానికరం కావొచ్చు. మేం ప్రజాస మస్యలను లేవనెత్తామని మీకు తీలైతే గ్యాంగ్ స్టర్లను అరెస్టు చేయించాలని మమ్మల్ని టార్గెట్ చేసుకోవడం మంచిది కాదని హితవుపలికారు.

# బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీ తెస్తే 100శాతం సుంకాలు వేస్తాం: ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్‌ట్రంప్ మరికొన్ని రోజుల్లో అధికారాన్ని చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా బ్రిక్స్‌దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందిస్తే వాటిపై 100శాతం వరకూ సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. బ్రిక్స్ సదస్సుల్లో ఉమ్మడి కరెన్సీపై దృష్టిపెట్టాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ పిలుపుపైట్రంప్ స్పందించి సుంకాలను విధిస్తామని హెచ్చరికలు చేసారు. బ్రిక్స్ సభ్యదేశాలు అమెరికా డాలర్‌కు దూరంగా ఉండాలని ప్రయత్నిస్తున్నాయని, బ్రిక్స్‌దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందించకూడదని, శక్తివంతమైన అమెరికా డాలర్‌కు బదులు మరో కరెన్సీని తీసుకురాకూడదని, అలాచేస్తే ఆయా దేశాల దిగుమతులపై 100శాతం సుంకం వేస్తామని, దీనితోపాటు ఆదేశాలు అమెరికాతో ఉన్న వాణిజ్యబంధం కూడా వదులుకోవాల్సి వస్తుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియా ఖాతాలో హెచ్చరించారు. అక్టోబరులో రష్యాలోని కజాన్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ నేపథ్యంలోనే బ్రిక్స్‌దేశాలు ఉమ్మడిగా కరెన్సీ రూపొందించడంపై దృష్టిసారించాలని రష్యాఅ ధ్యక్షుడు పుతిన్ విజ్ఞప్తి చేసారు. బ్రిక్స్ పదిదేశాలకు ఉమ్మడి కరెన్సీని తీసుకువచ్చేందుకు సమయం ఇంకా ఆసన్నం కాలేదు. దానిపై నెమ్మదిగా అడుగులు వేస్తాం లేదంటే ఐరోపా సమాఖ్యకు ఎదురైన సమస్యలకంటే పెద్దవి ఎదురవుతాయన్నారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యా పనిచేస్తోందని పుతిన్ చెప్పారు. సభ్యదేశాలు కొత్త ఆర్థిక సాధనాలను వినియోగించాలని, సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నట్లు కూడా పుతిన్ చెప్పారు. సెంట్రల్ బ్యాంకులతో ఆ దేశాలకు సన్నిహిత సంబంధాలు రావాలని, డాలరు వాడడం సరైనదేనా అనే ఆలోచనలో యావత్ ప్రపంచం ఉందని, అందుకే చెల్లింపుల్లో, రిజర్వుల్లో దాని పరిమాణం తగ్గుతోందని, అమెరికా మిత్రదేశాలు కూడా డాలర్ నిల్వలను తగ్గించుకుంటున్నాయని పుతిన్ ఈ సదస్సులో ప్రకటించి సంచలనం సృష్టించారు.



# ప్రజావ్యతిరేక శక్తులను తరిమికొడదాం

## వయనాడ్ సభల్లో ప్రియాంక గాంధీ



**వయనాడు,డిసెంబరు 1:** కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వయనాడ్‌లోని మనంతవాడిలోజరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు ఉన్న హక్కులన్నింటినీ నిర్వీర్యంచేసేందుకు ప్రయత్నించే శక్తులపై తాము ఎంతోకాలంగాపోరాటంచేస్తుంటే ప్రధాని నరేంద్రమోడీ మాత్రం ప్రజలగురించి కాకుండా తమ స్నేహితుల అభివృద్ధికి కృషిచేస్తున్నారని ఆరోపించారు. వయనాడులో వరదలు సృష్టించిన విలయంలోప్రజలు తీవ్రంగా నష్టపోయినా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సాయం అందించడంలేదని మండిపడ్డారు. వయనాడు ఎంపిగా అక్కడిప్రజల అవసరాలు హక్కులకోసం పార్లమెంట్‌లో తన గొంతుకను వినిపిస్తానని వారికోసం శక్తివంచనలేకుండా పనిచేస్తానని అన్నారు. మనదేశంలో ఉన్న వ్యవస్థలను బలహీనంచేయడానికి ప్రయత్నిస్తున్న వారికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ఏజెన్సీలను ఎన్డీయే ప్రభుత్వం పావులుగా వాడుకుంటూ ప్రతిపక్షాలను భయపెడుతోందని ధ్వజమెత్తారు. రెండురోజుల కేరళ పర్యటనలో ప్రియాంక రాహుల్‌గాంధీతోకలిసి ముందురోజు లోక్‌సభ సెగ్మెంట్‌పరిధిలోని తిరువంబాడి ముక్కం, నికంబూర్‌లోని కొల్లై, వందూరు, కొయ్‌కోడ్ మలప్పురం జిల్లాల్లోని బహిరంగసభల్లో పాల్గొన్నారు. ఆదివారం మనంతవాడిప్రాంత ప్రజలను కలిసి వారి బాగోగులు తెలుసుకున్నారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో ఎంపిగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష ఎన్నికల్లో అరంగేట్రంచేసిన ప్రియాంక తొలి అడుగులోనే వయనాడు స్థానంనుంచి భారీ విజయం నమోదు చేసారు. ఈ ఉప ఎన్నికలో తమ ప్రత్యర్థిపై 4.11 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ ఏడాదిజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తన సోదరుడు రాహుల్ గాంధీకి ఇక్కడ కేవలం 3.64 లక్షలమెజార్టీ వస్తే ప్రియాంక ఆమెజార్టీని కూడా దాటేసి రికార్డు సృష్టించారు.



# గాలిలోనే చక్కర్లు కొట్టిన ఇండిగో విమానం

**చెన్నై, డిసెంబరు 1:** బంగాళా ఖాతంలో సంభవించిన పెనుతుపాను ప్రభావంతో తమిళనాట భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాలాప్రాంతాల్లో వరదనీరు అలాగే నిలిచిపోయింది. చెన్నై విమానాశ్రయంలో కూడా నీరుచేరింది. రన్‌వేలు నీటిలో ఉండటంతో విమానాలు దిగేందుకు ఎగిరేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. వర్షాల ఉధృతి పెరగడంతోకొన్ని గంటలు విమానాశ్రయాన్నే మూసేయాల్సి వచ్చింది. కాగా చెన్నై విమానాశ్రయంలో ఒక విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. ఇండిగో ఎయిర్‌లైన్స్ ఎయిర్‌బస్ విమానం ల్యాండింగ్ అయ్యేందుకు ప్రయత్నించగా ప్రతికూల వాతావరణపరిస్థితులకు పట్టుకోల్పోయింది. దాంతో తిరిగి గాల్లోకి మళ్లీ ఎగిరింది. భారీ వర్షాల కారణంగా పుదుచ్చేరిలో పర్యాటక ప్రాంతాలన్నింటినీ మూసివేసారు. వాతావరణపరిస్థితులు మెరుగుప డిన తర్వాత ఇండిగో ఎయిర్‌లైన్స్ ఆదివారం ఉదయం నుంచి తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యే పరిస్థితులు కనిపించకపోవడంతో గాలిలోనే ఇండిగో చక్కర్లు కొట్టింది.

# ఇవిఎం ట్యాంపరింగ్ చేస్తానన్న వ్యక్తిపై కేసు



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఈవీఎంలను హ్యాక్ చేయగలనని పేర్కొన్న ఒక వ్యక్తిపై ముంబయిలో పోలీస్ కేసునమోదు అయింది. మెషిన్ ఫ్రీక్వెన్సీలను వేరుచేయడంద్వారా ఈవీఎంలను ట్యాంపరింగ్‌చేయగలనంటూ సోషల్‌మీడియాలో ఆతడు చెప్పడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. అవి తప్పుడు నిరాధారమైన వాదనలని స్పష్టం చేసింది. ఎలక్ట్రానిక్‌ఓటింగ్ మెషిన్‌ను హ్యాక్‌చేయడంతోపాటు ట్యాంపరింగ్ చేయగలనంటూ ఒక వ్యక్తిచెపుతున్న విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవీఎంల హ్యాకింగ్‌గురించి చెప్పినట్లు తెలుస్తోంది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం ఆతడిని సయ్యద్‌షుజాగా గుర్తించింది. ఆతడిపై మహారాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంబయి పోలీసులు గతనెల 30న కేసునమోదుచేసారు. ఈవీఎంలపై తప్పుడు వాదనలుచేస్తున్న ఈ వ్యక్తిపై ముంబయి సైబర్ పోలీసులు కేసు నమోదుచేసారు. 2019లో కూడా ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈతడిపై ఢిల్లీలో కేసు నమోదయింది. ప్రస్తుతం ఇతను ఇతర దేశంలో ఉన్నట్లు ఈసీ తెలిపింది. ఈవీఎం అనేది స్వతంత్ర వ్యవస్థ కలిగిన మెషిన్ అని వైఫై లేదా బ్లూటూత్ వంటి వాటితో దీనినిఅనుసంధానం చేయలేమని వెల్లడించింది ఈవీఎం ట్యాంపరింగ్ అనేది అసాధ్యమని ఎన్నికల సంఘం తేటతెల్లం చేసింది.

# అక్రమ చొరబాట్లలో భారతీయులే అధికం



**వాషింగ్టన్, డిసెంబరు 1:** కెనడా సరిహద్దుల్లోంచి అక్రమంగా అమెరికాలోనికి చొరబడేందుకు ప్రయత్నించి పట్టుబడుతున్న భారతీయుల సంఖ్య ప్రతిరోజూ పెరుగుతోంది. 2023-24లో కెనడా సరిహద్దునుంచి అమెరికాలోకి చొరబడేందుకు యత్నించిన వారిలో 23 శాతం మంది భారతీయులే ఉన్నారని అమెరికా సరిహద్దు విభాగం ప్రకటించింది. అక్రమ చొరబాట్ల సమస్య అమెరికా కెనడాలమధ్య దౌత్యపరమైన సమస్యగా మారిందంటే సమస్య తీవ్రత అర్థం చేసుకోవాలి. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్‌ప్రొటెక్షన్ లెక్కలను చూస్తే 2022లో కెనడానుంచి అక్రమంగా అమెరికాలోకి చొరబ డేందుకు లక్షా 9 వేల 535 మంది యత్నించగా అందులో 16శాతంమంది భారతీయులే. 2023-24లో ఈ సంఖ్య 47 వేలకు చేరింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేసిన తర్వాత ఈచొరబాట్లపై ఎలా స్పందిస్తారన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది. అయితే తాను బాధ్యతలు చేపట్టినవెంటనే అక్రమ వలసదారులను కట్టడిచేసి వారిని వెనక్కి పంపిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే హెచ్1బి వీసాల జారీ ప్రక్రియను కూడా హేతుబద్ధీకరణ చేస్తామని ప్రకటించారు. భారతీయులతోపాటు ఇతర దేశాలకు చెందినవారు కూడా లేకపోలేదు. అయితే కెనడా సరిహద్దుల్లోంచి సులువుగా అమెరికాలోప్రవేశించవచ్చన్న భావనతో చొరబాట్లకు పాల్పడుతున్నారు. ఇటీవలి తకాలంలో సరిహద్దు భద్రతను అమెరికా కట్టడిచేయడంతో ఎక్కువ మంది పట్టుబడుతున్నారు. వీరిలో అత్యధికులు భారతీయులే కావడం విచారకరం.

# బిజెపి సమీక్షకు సీతాసోరెన్ డుమ్మా



**రాంచి, డిసెంబరు 1:** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై విశ్లేషించుకునేందుకు నిర్వహించిన బిజెపి సమావేశానికి జార్ఖండ్ సీఎం బంధువు అయిన సీతాసోరెన్ హాజరుకాకపోవడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. పార్టీ ఎన్నికలకు ముందు సీతాసోరెన్ జార్ఖండ్‌ముక్తి మోర్చాకు రాజీనామాచేసి బిజెపిలో చేరి దుంకా అసెంబ్లీ స్థానంనుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. దీనితో ఇపుడు మళ్లీ ఆమె జెఎంఎంవైపు దృష్టి మళ్లించారన్న టాక్ వినిపిస్తోంది. ఓటమిపై విశ్లేషణ చేసేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బాబూలాల్ మరాండి ఓటమి అభ్యర్థులందరితోనూ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి అందరూ హాజరు అయినా సీతాసోరెన్ మాత్రం రాలేదు. దీనిపై విస్తృత స్థాయిలోప్రచారం తెరపైకి వచ్చింది. దీనికితోడు జెఎంఎం నేతలు కూడా పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్న ప్రకటనలు జారీచేయడంతో ఓటమి పాలయిన అభ్యర్థులు అంతా మళ్లీ జెఎంఎంలోకి వచ్చేస్తారన్న భావన పెరిగింది. అలాగే చంపయి సోరెన్ రావాలని భావిస్తే పార్టీలోకి ఆహ్వానిస్తామని జెఎంఎం ప్రతినిధి కూడా స్పష్టంచేసారు. అయితే సీతాసోరెన్ రాకపోవడంపై బాబూలాల్ స్పందిస్తూ ఇదొక సాధారణ సమావేశం అని సాంప్రదాయంగానే ఈ సమీక్షలు నిర్వహిస్తుంటామని అందరూ రావాలని నిబంధన ఏదీ ఖచ్చితంగా లేదని కొట్టివేసారు. అయితే సమావేశానికి సీతాసోరెన్ బయటిప్రాంతంలో ఉండటం వల్ల రాలేకపోయినట్లు సమాచారం ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న జెఎంఎం ఇపుడు అసమ్మతిరాగం వినిపించిన నేతలందరినీ ఒకేవేదికపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులోభాగంగానే సీతాసోరెన్‌నను సప్రందించగా ఈ అంశం జెఎంఎం పార్టీ అంతర్గత విషయమని పార్టీ మారే ప్రశ్న ప్రస్తుతం అప్రస్తుతమని అన్నారు. అయితే జెఎంఎం మాత్రం పార్టీని వీడివెళ్లిననేతలందరినీ వెనక్కి తెచ్చుకునేందుకు కృషిచేస్తోందని చెప్పారు. అయితే బిజెపి సమీక్షా సమావేశానికి హాజరుకాక పోవడంపై సీతాసోరెన్ స్పందిస్తూ ఆ సమావేశం ఏమీ అంత ముఖ్యమైనది కాదని అన్నారు. అదేవిధంగా మాజీ సీఎం చంపయిసోరెన్ ప్రస్తుత ఎన్నికల్లో సరాయికేలా నియోజకవర్గంనుంచి గెలిచారు. జెఎంఎం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరుగా ఉన్నారు. జెఎంఎంకు ఆయన ఎంతోముఖ్యం అందులోనూ 28 గిరిజన రిజర్వుడు సీట్లలో జెఎంఎం ఒక్క స్థానంలో మాత్రమే ఓటమి పాలయి బిజెపికి ఇచ్చింది. జెఎంఎం ప్రధాన కార్యదర్శి పార్టీప్రతినిధి సుప్రియో భట్టా చార్య మాట్లాడుతూ చంపయిదాదా రావాలను కుంటే జెఎంఎం తలుపులు ఎప్పటికీ తెరిచే ఉంటాయని సంచలన ప్రకటన చేసారు.



ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

# కారును ఢీకొన్న ట్రక్కు.. ఐదుగురు దుర్మరణం

**రాయ్‌పూర్, డిసెంబరు 1:** ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకున్నది. రాయ్‌పూర్ నుంచి అంబికాపూర్ వెళ్తున్న కారును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ఈ నలుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సుర్గుజా జిల్లా అంబికాపూర్-బిలాస్‌పూర్ జాతీయ రహదారి 130పై ఉదయపూర్ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం తర్వాత ట్రక్కు డ్రైవర్ తప్పించుకునేందుకు తన వాహనాన్ని రివర్స్ చేయగా కారు మరింత దెబ్బతిన్నది. మృతులను చంగురభతా రాయ్‌పూర్ వాసులుగా గుర్తించారు. జగదల్‌పూర్‌కు కారులో బయలుదేరగా.. ఉదయపూర్ అదానీ గెస్ట్‌హౌస్ సమీపంలో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాలను కట్టర్ల సహాయంతో తొలగించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# ఫోన్ కాల్‌లో సోనియాగాంధీ కోసం గంటసేపు ఎదురుచూశా

## రాజ్యసభ మాజీ డిప్యూటీ చైర్‌పర్సన్ నజ్మాహెప్తుల్లా



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా స్వీయ జీవితచరిత్ర 'ఇన్ పర్స్యూట్ ఆఫ్ డెమోక్రసీ: బియాండ్ పార్టీ లైన్స్' అనే పుస్తకం తాజాగా విడుదలైంది. ఇందులో ఆమె కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి, తనకు మధ్య జరిగిన ఓ సంఘటన గురించి పంచుకున్న విషయాలు బయటకు వచ్చాయి. అదేంటంటే 1999లో తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యానని ఆ విషయం తెలియజేయడానికి కాంగ్రెస్ పార్టీ అప్పటి అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఫోన్ చేశానని నజ్మా హెప్తుల్లా పేర్కొన్నారు. అయితే ఆమె సిబ్బంది ఒకరు తనతో మాట్లాడి 'మేడం బిజీగా ఉన్నారు.. లైన్‌లో ఉండండి' అని చెప్పారని, తాను గంటపాటు ఫోన్ లైన్‌లో ఉన్నా సోనియాగాంధీ తనతో మాట్లాడలేదని తెలిపారు. ఈ ఘటనలో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని.. మళ్లీ ఆ విషయం గురించి సోనియాతో ప్రస్తావించలేదని పేర్కొన్నారు. అయితే అంతకుముందు ఐపియు ప్రెసిడెంట్ పదవికి తన పేరును సిఫార్సు చేసే ముందు ఆమె తనకు అభినందనలు తెలిపారని గుర్తు చేసుకున్నారు. అదే సమయంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి ఫోన్ చేయగా ఆ విషయం విని ఆయన సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. భారత దేశానికి గౌరవం తెచ్చా వని మెచ్చుకున్నారని తెలిపారు. 2000 సంవత్సరంలోనూ న్యూయార్క్‌లో జరిగిన 'మిలీనియం కాన్ఫరెన్స్ ఆఫ్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్' కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సోనియాగాంధీని ఆహ్వానించగా.. తాను రాలేకపోతున్నానని చివరి నిమిషంలో కబురు చేశారని అన్నారు. కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని.. దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయబేధాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని అందువల్లే ఎందరో రాజకీయ అనుభ వజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొ చ్చారు. కానీ ఇందిరాగాంధీ హయాంలో పార్టీ లోని ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యం ఉండేదని ఆమే స్వయంగా ప్రజల్లోకి, పార్టీ నేతల్లోకి వచ్చి పరిస్థితులు తెలుసుకునేవారని గుర్తు చేసుకున్నారు.

# జనాభా సంఖ్యను పెంచాలి



ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**ముంబై, డిసెంబరు 1:** జనాభా తగ్గుదలపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో క్షీణత కొనసాగితే సమాజం దానంత అదే నశించిపోతుందని పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. కుటుంబ ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. కుటుంబాలు సమాజంలో భాగమని తెలిపారు.

'జనాభా తగ్గుదల అనేది ఆందోళనకర అంశం. జనాభా శాస్త్రం ప్రకారం జనాభా పెరుగుదల రేటు 2.1 కన్నా దిగువకు వెళితే.. సమాజం నశిస్తుంది. దానిని ఎవరూ అంతం చేయాల్సిన అవసరం లేదు. అదేవిధంగా భాషలు కనుమరుగవుతాయి. భారత జనాభా విధానం కూడా ఈ రేటు 2.1 కన్నా తక్కువ ఉండకూడదని చెబుతోంది. మన దేశానికి సంబంధించి ఇది మూడుగా ఉండాలి. ఈ సంఖ్య చాలా కీలకం. ఎందుకంటే సమాజ మనుగడకు అది అవసరం' అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

1960-2000 మధ్య రెట్టింపైన ప్రపంచ జనాభా పెరుగుదల రేటు ఆ తర్వాత నుంచి తగ్గుముఖం పడుతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రతి మహిళ 2.1 మందికి కంటేనే పాత తరాన్ని భర్తీ చేసే స్థాయిలో జననాలు జరుగుతాయి. దీన్ని జనాభా భర్తీ రేటు అంటారు. 2.1కి దరిదాపుల్లో ఉన్న దేశాల్లో భారత్, అర్జెంటీనా, ట్యునీసియా ఉన్నాయి. 2.1 కన్నా తక్కువ రేటు ఉన్న దేశాల్లో అమెరికా, బ్రెజిల్, మెక్సికోలు ఉండగా.. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో అంతకన్నా తక్కువ కనిపిస్తోంది.

# ట్రంప్‌తో కెనడా ప్రధాని ట్రూడో భేటీ

**వాషింగ్టన్, డిసెంబరు 1:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు చేసిన ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే దీనిపై చర్చించేందుకు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగో ఎస్టేట్ ఈ బేటీకి వేదిక అయింది. ఇరువురు నేతలు వివిధ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. 'నేను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోతో సమావేశమయ్యాను. ఇరు దేశాలు కలిసి పనిచేయడానికి అవసరమైన అనేక అంశాలపై మాట్లాడుకొన్నాం. అక్రమ వలసలు, పెంటనిల్ స్మగ్లింగ్ అంశాలు చర్చకు వచ్చాయి. అమెరికా కార్మికులకు నష్టం కలిగించని వాణిజ్యపరమైన అంశాలపై అభిప్రాయాలు పంచుకొన్నాం. చైనా నుంచి వస్తున్న పెంటనిల్ కారణంగా మా పౌరులు మాదకద్రవ్యాలకు బానిలుగా మారడాన్ని చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశా. ఈ భయంకరమైన వినాశనాన్ని అంతం చేసేలా ట్రూడో మాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పేర్కొన్నారు. మరోవైపు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి పనిచేసేందుకు తాను ఎదురు చూస్తున్నట్లు ట్రూడో ఎక్స్ వేదికగా వెల్లడించారు.



# కన్యకా పరమేశ్వరి ఆలయంలో మార్గశిర మాస ఉత్సవాలు.



విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

పాత నగరం వన్ టౌన్ ఏరియాలో గల కురుపాం మార్కెట్ మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మార్గశిర మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు డిసెంబర్ 2వ తేదీ నుండి డిసెంబర్ 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవాలయ సంఘ అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి దోమా వెంకట బాలాజీకుమార్ గారు తెలిపారు. ఈ సందర్భంగా మార్గశిర మాస ఉత్సవాల కరపత్రం ఆలయ ప్రతినిధులు విడుదల చేశారు. మార్గశిర మాసములో వచ్చే నాలుగు లక్ష్మి వారములలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు మరియు సామూహిక కుంకుమ పూజలకు సంబంధించిన సామగ్రి యావత్తు దేవస్థానం వారు ఉచితంగా అందజేయుచున్నట్లు తెలిపారు. మార్గశిర మాసంలో మొదటి లక్ష్మివారం అమ్మవారికి రజిత వస్త్రాలంకరణ, తామర గింజలతో విశేష పూజ మరియు మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, రెండవ లక్ష్మి వారం అమ్మవారికి ముత్యాల వస్త్రాలంకరణ, లక్ష్మీగవ్వలతో ప్రత్యేక పూజ మరియు మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, మూడవ లక్ష్మివారం అమ్మవారికి సువర్ణ వస్త్రాలంకరణ, గోమతి చక్రాలతో పూజా కార్యక్రమం మరియు సామూహిక కుంకుమ పూజలు మరియు నాలుగవ లక్ష్మి వారం (26-12-2024) నాడు అమ్మవారికి కనకమహాలక్ష్మి రూపంలో ప్రత్యేక అలంకరణ, భారతీయ కరెన్సీ నాణెములతో ప్రత్యేక పూజ మరియు సామూహిక కుంకుమ పూజలు వుంటాయని శ్రావణమాస ఉత్సవ కమిటీ సభ్యులు బాదం నాగవెంకట కమలశ్రీ, కట్టమూరి ప్రసన్న, కడిమిశెట్టి దంతేశ్వరి, పాలూరి స్వర్ణలత, చెప్పారు. మార్గశిర మాసంలో ప్రత్యేక పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షములు పొందవలసిందిగా కోరుతున్నారు

## జోరుగా 12వ వార్డులో టీడీపీ సభ్యత్వం

విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త



స్థానిక 12వ పెదగదిలి కొండవాల ప్రాంతంలో ఆదివారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్ దువ్వి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొండవాలు ప్రాంతంలో నివాసముంటున్న వారు సభ్యత్వ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. వంద రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షలు ఇన్సూరెన్స్ తో పాటు విద్య, వైద్య వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గాడి సత్యం, పాల్తేరు శేషగిరి, నక్కిన శివ, గజ్జి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గీత మౌఖిక పోటీలకు విశేష స్పందన

జగదాంబ, డిసెంబర్, 01, ప్రభాతవార్త



వన్ టౌన్ ఏరియాలో గల శ్రీ గీతా ప్రచార సమితి కార్యాలయంలో శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీ గీతా జయంతిని పురస్కరించుకుని శ్రీ గీతా మౌఖిక పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. ప్రత్యక్షంగా 250 మంది ఆన్లైన్ ద్వారా 150 మంది శ్రీ గీతా మౌఖిక పోటీల్లో నాలుగు విభాగాల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థి దశనుండే భగవద్గీతలో గల శ్లోకాలను పూర్తిగా నేర్చుకోని తద్వారా ప్రతి ఒక్కరూ గీత సారాంశాన్ని తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యక్షులు పి జగన్మోహనరావు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునునికి ఉపదేశించిన భగవద్గీతను నేర్చుకోవడం ద్వారా సంస్కారము, భక్తి, జ్ఞానము ప్రతి ఒక్కరికి కలుగుతుందన్నారు. వేదుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎం వనజాదేవి, కోశాధికారి జీవితా ప్రసాద్, జి లక్ష్మీనరసింహం అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు శ్రీ గీతా ప్రచార సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పలువురు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ రహిత సమాజం కోసం ర్యాలీ

గాజువాక, డిసెంబర్, 01, ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా శ్రీనగర్ డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎయిడ్స్ రహిత సమాజం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డిజైర్ సొసైటీ నుంచి జగ్గు జంక్షన్ వరకు సాగింది. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి అంటూ ప్లే కార్డు, నినాదాలు తో ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక బి. జె. పి కన్వీనర్ కరణ%శే%రెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ, ప్రజలందరు ముందుకొచ్చి హెచ్ ఐ వి రహిత సమాజాన్ని నిర్మించడం లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ ర్యాలీ లో హెల్ప్ ది హెల్ప్ లెస్, సౌల్స్ ఆఫ్ హ్యుమానిటీ సభ్యులు డిజైర్ సొసైటీ సిబ్బంది%శే%డి పి. లక్ష్మణ, పరుసురాం (రవీంద్ర స్కూల్ ప్రిన్సిపాల్), డాక్టర్ కొన్నాకూటి విజయ కుమార్, పూర్ణిమ, ఎస్.రజినీ కుమారి,పి. జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్‌లో రైల్వే కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం

మాధవధార, డిసెంబర్, 01, ప్రభాతవార్త



విశాఖలో రైల్వే కార్మిక యూనియన్ ఎలక్షన్ లో భాగంగా ఆదివారం నాడు ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మర్రిపాలెం ప్రాంతంలో ఉన్న రైల్వే క్వార్టర్స్ సౌత్ అండ్ నార్తిక్వార్టర్స్‌లో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రైల్వే ఉద్యోగుల ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ నాయకులు జెండా పట్టిన కార్మికుల గుర్తు,సీరియల్ నెంబర్(3)కి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్నా, ఓపీఎస్ అమలు కావాలన్నా శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ కన్వీనర్ ఎమ్.వి.పాపారావు, ఎన్నికల ప్రచార కన్వీనర్ వైర్మన్ మూలపహేశ్వరరావు (బంగారం), బ్రాంచ్ కార్యదర్శి ఎస్ రాజశేఖర్, ప్రెసిడెంట్ అయినవలంటి రమేష్ బాబు మర్రిపాలెం రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ కెంతల్ నారాయణమూర్తి, ఇతర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నిష్కామ ఫౌండేషన్ 'నిర్విషయం మనః' ఉపన్యాసం

జగదాంబ, డిసెంబర్, 01, ప్రభాతవార్త



నిష్కామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వియోపి క్యాంపస్లో గల డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియం ధ్యానం: "నిర్విషయం మనః" అనే అంశంపై నవంబర్ 30 మరియు డిసెంబర్ 1 తేదీల్లో రెండు రోజుల లెక్చర్ సిరీస్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నిష్కామ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అరుణాజీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ పీవీ సుధాకర్ (అనిల్ నీరుకొండ ఎడ్యుకేషన్ సొసైటీ డీన్) నిష్కామ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఆయన లిభగద్గీత అధ్యయనంలో ప్రాముఖ్యత గురించి వివరించారు. అదనపు అతిథి డాక్టర్ కుమార రాజా (కుమార రాజా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్) కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అరుణాజీ ధ్యానం ప్రాముఖ్యతను, మనసును నియంత్రించడం ధ్యాన సాధనలో ఎంత ముఖ్యమో వివరించారు. ధ్యాన సాధనలో ఎదురయ్యే అవరోధాలు మరియు ధ్యానం చేయడానికి అనుసరించవలసిన విధానాలను వివరించారు. విశాఖపట్నం ప్రజలు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై, ఆత్మీయంగా స్వీకరించారు.

## ఋషి కొండ భవనాలను మ్యూజియంగా తీర్చిదిద్దాలి

జగదాంబ, డిసెంబర్, 01, ప్రభాతవార్త



గత ప్రభుత్వం నిర్మించి వినియోగం లో లేని ఋషి కొండ భవనాల వినియోగం అంశం పై ఆదివారం విశాఖ పౌర గ్రంథాలయం లో అభిప్రాయ సేకరణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు కన్వీనర్ నరవ ప్రకాశ రావు స్వాగతం పలుకుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ వచ్చి భవనాలను తిలకించి భవనాల వినియోగం పై ప్రజాభిప్రాయ లు.సూచనలు తెలపాలని కోరిన నేపథ్యం లో ఈ రౌండ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు సమావేశం సుమారు ముప్పైమంది పాల్గొన్నారు ముఖ్యులు ఆచార్య వి.బాల మోహన్ దాస్.ఆచార్య ఎం ముత్యాలనాయుడు...మాజీ.శాసన మండలి సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ...మంత్రి శ్యాంప్రసాద్ ..కల్నల్ సుబ్బారావు...కెప్టెన్ కే.యెన్‌నాయుడు.. జయశ్రీ మరియు.సోహన్ హట్టం గాడి ..సీనియర్ జర్నలిస్ట్ ఎస్.శివశంకర్....కొత్తపల్లి వెంకట రమణ. ...డాక్టర్ శీతల్ ...మేడామస్సాన్.రెడ్డి ..వివిధ బౌద్ధ.సంఘాల ప్రతినిధులు పాల్గొని అభిప్రాయాలు తెలిపారు ,తక్షణం భవనాలను ప్రజలు తిలకించేందుకు.అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలి ,వినియోగం కోసం నిపుణుల.కమిటీ ఏర్పాటు.పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి నిర్మించిన భవనాలు ఏళ్ల తరబడి వినియోగం.లోకి తీసుకోవడం సబబు కాదు.ప్రజా ధనం తో కట్టిన భవనాలను ప్రజల కే ఉపయోగ పడాలి ,సుమారు 27,ఖ్లాక్ లు ఉన్న వాటిని ఒక్కొ.ఖ్లాక్ ని వివిధరకాల కార్యక్రమాలకు కేటాయించాలి ,పూర్తి స్థాయి గల మ్యూజియం గా మార్చి,నగరం లో గల వివిధ మ్యూజియం లను ఒక చోట ఉండే విధంగా తీర్చి దిద్దాలి.అందు లో బుద్ధ స్థ.కూడా భాగం కావాలి,సమావేశ మందిరాల లో దేశ విదేశ.సమావేశాల నిర్వహణకు కేటాయించాల్లి,ప్రభుత్వ ఆదాయ వనరులుగా కాకుండ ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలి ,టూరిజం శాఖకు కేటాయించి ఆ ప్రాంతాన్ని టూరిస్టు హబ్.గా తీర్చి.దిద్దాలి .ప్రైవేట్ ఏజెన్సీ.కి అప్పగించ కుండా ప్రభుత్వ.అధీనం లో ఉండాలి ,భవిష్యత్తులో ఇంతటి భారీ బడ్జెట్లో భవన నిర్మాణలకు దూరంగా ఉండాలి. కాల పరిమి తి కి లో బడి పై అంశాల అమలుకు చర్యలు తీసుకోవాలని వక్తలు అభిప్రాయం తెలిపారు

## ఋషికొండ బీచ్‌లో ట్యూషన్ విద్యార్థుల పిక్నిక్

జగదాంబ, డిసెంబర్, 01, ప్రభాతవార్త



కార్తీక మాసం చివరి రోజు వివేకానంద ట్యూషన్ విద్యార్థులకు వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో పిక్నిక్ ఋషికొండ బీచ్ లో జరిగింది. ఈ సందర్భంగా ఋషికొండ వెంకటేశ్వర స్వామి గుడి ఋషికొండ బీచ్ లో ఉండే శివాలయం జూ పార్క్ ని చూపించి బీచ్ లో విద్యార్థులకు ఆటలు నిర్వహించి అందరూ కలిసి వనభోజనాలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు, నిర్వాహకులు మాట్లాడుతూ రామకృష్ణ మఠం సహకారంతో వివేకానంద సంస్థల్లో ఉచిత ట్యూషన్ సెంటర్ నిర్వహించబడుతుందని ఈ ట్యూషన్ లో చదివిన విద్యార్థులకు చదువుతోపాటు భగవద్గీత పురాణ జ్ఞానం నామ సంకీర్తన విద్యార్థుల వ్యక్తి వికాసం కోసం ప్రతివారం నిర్వహిస్తున్నామని ఈవారం విద్యార్థుల పిక్నిక్ నిర్వహించి ప్రముఖ దేవాలయాలు చూపించి ఆటలు ఆడించి చివరగా ఆర్కే బీచ్ దగ్గర ఉండే రామకృష్ణ మఠాన్ని దర్శించామన్నారు.

## అలరించిన 'వినోదాల విందు' స్కిట్స్

జగదాంబ, డిసెంబర్, 01, ప్రభాతవార్త



ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ మరియు హైదరాబాద్) నిర్వహించే "వినోదాల విందు" 'స్థానిక పౌరగ్రంథాలయంలో ఆదివారం జరిగింది. ముందుగా ఇటీవలమరణించిన బాదంగీరు సాయి ఆత్మ శాంతి కి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కామెడీ స్కిట్స్ కనబడంలేదు. కుర్చీని వదలడం లేదు. అప్పడాల కర్ర. సినిమా షటింగ్. రంభ సూపర్ మార్కెట్. దర్శం చెయ్యండి. సెల్ ఫోన్ రిపేర్. తుమ్ముతో తంటా. వదిలిరాలేరా. డాక్టర్ పేషెంట్. పతియే దైవం.కాలు జారింది. మొదలైన లఘు నాటికలు ప్రదర్శించారు నటించినవారు.ఎం వి. సుబ్రహ్మణ్యం.జగన్నాథ్ ప్రకాష్, డేవిడ్ రాజు. భాను.ప్రకాష్ . నాయుడు. పోర్ట్ శేషు. ఈమంది జశ్వరరావు.రామనాథం.శివ జ్యోతి.సీత.వెంకటేశ్వరరావు. పుష్పమి.అతిథులు తిలక్ పట్నాయక్. సనీ మూర్తి. వి వి కృష్ణం రాజు గార్డచేతుల మీదుగా మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమం యావత్తు ఎం వి సుబ్రహ్మణ్యం నిర్వహించారు.

## దిగ్విజయంగా ముగిసిన కాకి గోవిందరెడ్డి పాదయాత్ర

గాజువాక, డిసెంబర్, 01, ప్రభాతవార్త



తుంగాం నుంచి భద్రాచలం వరకు జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్, ఎం బి సి మాజీ చైర్మన్ కాకి గోవింద రెడ్డి చేపట్టిన చంద్రబాబు కోసం నేను సైతం పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. నవంబర్ 20వ తేదీన జీవీఎంసీ 69వ వార్డ్ తుంగాం లో ప్రారంభమైన ఈ యాత్ర 370 కిమీ 12రోజుల పాటు కొనసాగి ఆదివారం భద్రాచలం సీతారాముల దర్శనంతో ముగిసింది. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గత ప్రభుత్వం 2023లో అక్రమంగా అరెస్టు చేసినందున కలిగిన ముత్యం లా విడుదలై మరల ముఖ్యమంత్రిగా పగ్గాలు చేబడితే విశాఖ జిల్లా తుంగాం తన స్వగ్రామం నుండి భద్రాచలం వరకు పాదయాత్రగా వెళ్లి శ్రీ రాముల వారిని దర్శించుకుంటానని మ్రొక్కు కున్నానని కోరిక నేరవేరడం వలన మ్రొక్కు తీర్చుకున్నాను ఇది చాలా ఆనందంగా ఉందని కాకి గోవింద రెడ్డి తెలిపారు. తన పాదయాత్రకు మార్గ మధ్యలో సంఘీభావం తెలిపిన ప్రతీ ఒక్కరికి ముఖ్యంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు కు తెలుగు తమ్ముళ్లకు, కూటమి నేతలకు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,ప్రజలకు మరింత సేవ చేసుకునే శక్తి ని ఆయనకు ఆ భద్రాచలం రామయ్య ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో ఆయనతోపాటు సంగ్రాని వరహాల రాజు,గొల్లపల్లి నరసింగరావు , కోన హరి,దొమ్మేటి అప్పారావు , సబది అచ్చిబాబు ,వార్డు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మానసిక వైద్యశాల రోగులకు వీల్‌చైర్స్ వితరణ

గాజువాక, డిసెంబర్, 01, ప్రభాతవార్త



గాజువాక గొంతువానపాలెం భజన మండలి ఆధ్వర్యంలో సత్య సాయి బాబా 100 వ జన్మదిన సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం విశాఖ ప్రభుత్వ మానసిక వైద్యశాల వైద్యులకు రోగుల ఉపయోగార్థం (సూర్యనారాయణ జ్ఞాపకార్థం )వీల్ చైర్, వాకర్ లను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో విశాఖపట్నం సత్యసాయి సేవకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 8 వరకు సూపర్ వాల్యూ డేస్

విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

చలికాలం లో అవసరమైన అన్ని రకాల ఉత్పత్తులు తమ ప్రత్యేక స్టోర్ లో అందుబాటులో ఉంచినట్లు అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి చెప్పారు. వెచ్చని ఆహారాన్ని, నిత్యావసరాలను అన్నింటినీ కూర్చి పెట్టుకోవటానికి ఇది అనువైన సమయం అన్నారు. అమెజాన్ ఫ్రెష్ వారి సూపర్ వాల్యూ డేస్, 30 నవంబర్ నా ప్రారంభమైందని నుండి 8 డిసెంబర్ వరకు, తాజా పండ్లు కూరగాయలు, స్నాక్స్, పానీయాలు, నిత్యావసర వస్తువులతో సహా పలు రకాల ఉత్పత్తుల పై 50% వరకు తగ్గింపును పొందగలరన్నారు. చలికాలం మన ముందున్న తరుణంలో చలికాలంలో అభిమానించే ఆశీర్వాద్, వేదక, టాటా సంపన్న్, పార్లె, నివియా, హిమాలయ, న్యూట్రిజేనా, దోవ్ వంటి వాటిని ఎక్స్‌ప్లోర్ చేసి మీ ప్యాంట్రీని స్టాక్ చేసి పెట్టుకోండి. వాటిని మీరు కోరిన సమయంలో మీ ఇంటి వద్దకు స్లాటెడ్ డోర్ స్టెప్ డెలివరీల ద్వారా పొందవచ్చు అన్నారు. కొత్త కస్టమర్ అయినా లేక ఇంతకు మునుపే కస్టమర్ అయినా కాని, ప్రతి ఒక్కరికీ గొప్ప డీల్స్ మరియు వాల్యూ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయనీ, వాటితో వారు, రానున్న సీజన్లో భారీగా సొమ్మును ఆదా చేసుకోవచ్చు అని తెలిపారు.

## అగనంపూడి ఏరియా హాస్పిటల్‌లో ఘనంగా జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



అగనంపూడి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

అగనంపూడి ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ప్రజా సంఘాలు కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం హాస్పిటల్ ఆవరణలో జరిగిన సమావేశంలో డాక్టర్ కే సంతోషి రూప మాట్లాడుతూ ఎయిడ్స్ సందర్భంగా ఈ సంవత్సరం హక్కుల మార్గాన్ని అనుసరించడం నా ఆరోగ్యం నా హక్కు నేపథ్యం తో అవగాహన కార్యక్రమం నిర్వహించామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెచ్ఐవి బాధితుల్లో మహిళలు ఎక్కువ సంఖ్యలో 1 లక్ష 22 వేల 124 మంది మహిళలు పురుషుల సంఖ్య 99వేల45 మంది థర్డ్ జెండర్లు 759 మంది చికిత్స పొందుతున్నారని లైంగిక సంబంధాల వల్ల ఎయిడ్స్ సోకుతుందని కావున అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం విస్తృత చర్యలు చేపట్టింది ఎయిడ్స్ సోకిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మెడిసిన్ ఇస్తూ హెచ్ఐవి బాధితులకు ఆర్థిక సహాయం కోసం ఏఆర్టి పింఛను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో కు జమ చేస్తున్నారు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఎయిడ్స్ వ్యాధిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఐ టి సి టి కౌన్సిలర్ రవి రాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐ సి టి ఎస్ ల్యాబ్ ఇంచార్జ్ కే కళావతి 85 వార్డు టిడిపి ఇంచార్జ్ గంటకోరు అప్పారావు బిజెపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అంగులూరు ఈశ్వరరావు వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కడిమి హనుమంతరావు బాల బొమ్మల శ్రీనివాసరావు ఏ చంద్రశేఖర్ సిహెచ్ ప్రసాద్ నీలాపు దుర్గాప్రసాద్ పులగ పూరి ఆశాలత ఆసుపత్రి డాక్టర్స్ వి ప్రశాంతి సిబ్బంది ఎస్ కే మున్ని దాడి స్వాతి మరియు అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ ఒక్కరినీ హెచ్.ఐ.వి. బారిన పడకుండా చేద్దాం




విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

ఈ రోజు డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా కొత్త నినాదంతో, ఆశయంతో జరుపుకుంటున్నాము. ఈ సంవత్సరం "హక్కుల మార్గాన్ని అనుసరించండి– నా ఆరోగ్యం, నా హక్కు" అనే కొత్తగా ఏ ఒక్కరిని హెచ్.ఐ.వి. బారిన పడకుండా చేయడం, ఇప్పటికే హెచ్.ఐ.వి. సోకిన వారిని ఎటువంటి వివక్షలేకుండా సామాజికంగా కలుపుకొని పోవడం అనేది ప్రధాన అంశంగా అన్ని ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వేతర సంస్థలు, వివిధ నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు సంయుక్తంగా ఈ రోజు అవగాహన ర్యాలిని నిర్వహించడం జరిగినది. ఈ యొక్క ర్యాలి కలెక్టర్ ఆఫీస్ నుండి ఆంధ్రా మెడికల్ కాలేజీ వరకూ కొనసాగి అక్కడ మానవహారం గా ఏర్పడి విద్యార్థులచే నినాదాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన జరిగినది. తదుపరి జిల్లా కలెక్టర్ , జిల్లా DLSA,శ్రీమతి శేషమాంబ జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి,, Dr. Bhuchibabu%, AMC ప్రిన్సిపాల్, Dr. శివానంద, KGH సూపరింటెండెంట్, Dr.కృష్ణవేణి HOD SPM, మాధవి శత ,AD, Disible Welfare, Dr. పూర్ణేంద్ర బాబు గారు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణాధికారి, DCHS, PD ICDS శేషమ్మ %ఆ% పారా మెడికల్ సిబ్బంది హాజరు కాగా HIV/AIDS బాధిత పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు కలిసి సహపంక్తి అల్పాహారం సేవించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా DLSA,శ్రీమతి శేషమాంబ గారు బాధిత పిల్లలతో మమేకమై వారి యొక్క యోగ క్షేమాలు, సమస్యలు తెలుసుకోవడం జరిగినది. తదుపరి జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగము నియంత్రణ విభాగం మరియు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన IEC స్టాల్స్ ను అధికారులు సందర్శించి వివరాలు తెలుసుకోవడం జరిగినది. అటు పిమ్మట అవగాహన సమావేశంలో పాల్గొని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. Dr. పూర్ణేంద్ర బాబు గారు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణాధికారి HIV/AIDS నివారణ లో భాగంగా జిల్లాలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, వివిధ సంస్థల ద్వారా అందిస్తున్న సేవలు, జిల్లా ఘణంకాలు అధికారులకు వివరించడం జరిగినది. %గా% సేవలకు అనుసంధానంగా బాధితులకు షుగరు, సంబంధిత రుగ్మతల సేవలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా DLSA శేషమ్మ గారు, జగదీశ్వరరావు, DM&HO, వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. HIV/AIDS నివారణ లో ఉత్తమ సేవలు అందించిన వారందరికి మరియు ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వ్యక్తులకు మరియు సంస్థల కు జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగినది.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ విశాఖపట్నం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుదర్శన్ పట్నాయక్ ఎన్నిక

విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ విశాఖపట్నం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గా జీవీఎ సుదర్శన్ పట్నాయక్ ఎన్నిక అయినారు. శనివారం సాయంత్రం 7గంటలకు సీతమ్మధార కేశవనిలయం లో జరిగిన ఆపస్ జిల్లా కార్యవర్గ సమావేశం లో ఈ ఎన్నిక జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరు అయిన ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు శరవన్నగారి బాలాజీ ఈ నియామకాన్ని ప్రకటించారు. సుదర్శన్ పట్నాయక్ ఇప్పటివరకు పిఠ్ టీ యు 102 విశాఖపట్టం జిల్లా అధ్యక్షులు గా ప్రైవేట్ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా పదవులు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమం లో ఆపస్ రాష్ట్ర బాధ్యులు ఎం పి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ కార్యదర్శి విశ్వనాథం ఇంకా జి రామ్ సురేష్ విస్సకోట ఫణికుమార్ త్రినాధ్ రజిని శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గోకులపాడు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. ఒక యువతి మృతి..

### యువకుడు తీవ్ర గాయాలు...

నక్కపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం గోకుల పాడు వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువతి మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు..! ఎస్సై విభీషణరావు సంఘటన వివరాలు తెలియజేశారు. అనకాపల్లి జిల్లా మునగపాక గ్రామానికి చెందిన బొద్దేడ ప్రశాంతి (19), అదే గ్రామానికి సంతోష్ అనే వ్యక్తి ఇరువురు ఒక ప్రైవేట్ ల్యాబ్ లో పనిచేస్తున్నారని, వీరు ఇరువురు కలసి బండిమీద కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానానికి దర్శనానికి వెళ్లారు. దర్శనం చేసుకుని తిరిగి ప్రయాణమై వస్తుండగా ఎస్. రాయవరం మండలం గోకుల పాడు వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు ఈ ప్రమాదంలో బొద్దేడ ప్రశాంతి తలకి బలమైన గాయం కావడంతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. సంతోష్ చికిత్స పొందుతున్నాడని, బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



జలపాతాలు వద్ద పర్యాటకులు తాకిడి

వివరాలు 8వ పేజీ..



పర్యాటకులను నిరాశ పరచిన ప్రకృతి అందాలు

వివరాలు 8వ పేజీ..






# విశాఖలో టిసిఎస్ కార్యకలాపాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- ఫలప్రదమైన ఐటీ మంత్రి లోకేష్ ప్రయత్నం
- విశాఖ ఐటీ రంగంలో గేమ్ చేంజర్ కాబోతున్న టిసిఎస్
- తొలి దశలో 2000 మందితో కార్యకలాపాలు

విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం విజయవంతమైంది. దేశంలోనే అత్యున్నత ఐటీ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కార్యకలాపాలు విశాఖ నుంచి ప్రారంభించడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది విశాఖ ఐటీ చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయంగా నిలవనుంది. అంతేకాకుండా టిసిఎస్ రాకను ఐటీ గేమ్ చేంజర్ గా అభివర్ణిస్తున్నారు ఐటీ నిపుణులు. టిసిఎస్ రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు రాష్ట్రానికి మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని చెప్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి.

8లో

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

పారిశుధ్యం, త్రాగునీరు, క్యూ లైన్ , ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి చేపట్టాలి

మార్గశిర మాసోత్సవాలు ఏర్పాట్లు పరిశీలించిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా బురుజుపేట శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో మరియు వెలుపల ఏర్పాట్లను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పరిశీలించారు. ఆలయ ఈవో శోభారాణి మరియు ఆలయ సిబ్బందితో కలిసి ఆలయ ఆవరణలో , ఆలయ ప్రాంగణంలో, ఆలయంలో వెలుపల మరియు ట్రాఫిక్ సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సాధారణ భక్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాట్లను చేసామని సిబ్బంది తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లపై ఆరా తీశారు. అదే విధంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ గానీ , త్రాగు నీరు, పారిశుధ్యం పై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని , కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మొదటిసారి చేపడుతున్న ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగాలని అన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించారు. పసుపు, కుంకుమ లతో అభిషేకం చేసి, హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవో శ్రీమతి శోభారాణి గారు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకొని, అమ్మవారి దర్శనం అందరికీ కలిగే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఈఓ తిరుమలేశ్వర్ రావు, ఈఈ రమణ మరియు ప్రభుత్వ సిబ్బంది కూటమి శ్రేణులు పాల్గొన్నారు..





8లో..

## అంగరంగ వైభవంగా గంటా పుట్టిన రోజు వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎం.వి.పి. కాలనీలోని ఆయన స్వగృహంలో సింహాచలం దేవస్థానం ప్రధాన పురోహితుడు గొడవర్తి శ్రీనివాసాచార్యుల నేతృత్వంలో వైదికులు



## అల్లూరి జిల్లా అరకులోయలో విషాదం

### అటవీ శాఖ క్వార్టర్లో నాన్నమ్మ , మనవడు అనుమానస్పద మృతి

వివరాలు 8వ పేజీలో



## శభాష్ లావణ్య..!

నక్కపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

అనారోగ్యంతో విశాఖపట్నం ఆసుపత్రి చికిత్స పొందుతున్న పెన్షన్ దారులకు సకాలంలో పింఛన్ అందజేసి ఆ సచివాలయం ఉద్యోగి శభాష్ అనిపించుకున్నారు. మండలంలోని పెద్దదొడ్డిగొల్లు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కి అదే సచివాలయం లో పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ జి.లావణ్య పెన్షన్ అందజేయాలని ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో విశాఖ కేజిహెచ్ లో ఉన్న షిలార్ కి పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ విధంగా సాహసించిన అగ్రికల్చర్ అసిస్టెంట్ లావణ్యని గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మీ ,భర్త నాగ అప్పలరాజు, ఎంపీటీసీ గొర్ల దుర్గ, జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, కూటమి నాయకులు ఓమ్మి. మురళీకృష్ణ ,గూడుపు అభినందించారు.

## ఐఎన్ఎస్ విశ్వకర్మలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం




విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

భారత నావికాదళ తూర్పు నౌకాదళ కమాండ్ కు ఉన్నతమైన బ్యాంకింగ్ సేవలు అందించడానికి తమ బ్యాంకింగ్ రంగ అత్యాధునికమైన ఏటీఎంను ఏర్పాటు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలియజేశారు. ఐఎన్ఎస్ విశ్వకర్మ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ పంకత్ శర్మ సమక్షంలో ఈఎంసి రియల్ అడ్మిరల్ ఎం ఎం ఎం రాజు ఏటీఎంను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ పతాన్, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది పాల్గొన్నారు.



# విశాఖలో టిసిఎస్ కార్యకలాపాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

దేశంలోనే అత్యంత ప్రధానమైన దిగ్గజ సంస్థ టిసిఎస్ కార్యకలాపాలను విశాఖ నుంచి ప్రారంభించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. విశాఖ ఐటీ హిల్స్ పై డినోటిఫైడ్ ప్రదేశంలో ఉన్న భవనం తమకు కావాలని టిసిఎస్ యాజమాన్యం కోరడంతో డల్లాస్ టెక్నాలజీస్ భవనంలోని లో 7, 774 చదరపు మీటర్ల వైశాల్యం కలిగిన ప్రదేశాన్ని టిసిఎస్ కు మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీ చేసింది. 2016లో డల్లాస్ టెక్నాలజీ సెంటర్ తమ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఈ భవనాన్ని కేటాయించింది. ఇప్పుడు ఇదే భవనంలోని కొంత భాగాన్ని టిసిఎస్ సంస్థకు ఎటువంటి అదనపు రుసుము లేకుండా సబ్ లీజుకు ఇస్తూ ప్రభుత్వం ఉత్తరం జారీ చేసింది. అంతేకాకుండా టిసిఎస్ కార్యకర్తలపాలు త్వరితగతిన ప్రారంభమయ్యేందుకు సంబంధిత అధికారులు అందరూ సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదులో హైటెక్ సిటీ ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన చంద్రబాబు ఇప్పుడు అదే జోష్ తో రాష్ట్రంలో విశాఖను ఐటి హబ్ గా తీర్చిదిద్దాలని కృతజ్ఞతలు ఉన్నారు. అందులో భాగంగానే టిసిఎస్ కంపెనీకి రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతున్నారు.

తొలి దశలో 2000 మంది ఉద్యోగులతో కార్యకలాపాలను ప్రారంభించనుంది. అదనపు నిర్మాణాల కోసం మరొక 1600 చదరపు మీటర్ల కూడా టిసిఎస్ కు ప్రభుత్వం కేటాయించింది. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఋషికొండ పై హిల్ నెంబర్ 1,2 లలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. అయితే చాలాకాలం ఈ కొండపై మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో గత ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపకపోవడంతో దిగ్గజ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించడానికి ఆసక్తి చూపలేదు. . ఆ తర్వాత కాలంలో చిన్న చిన్న ఐటీ కంపెనీలు మాత్రమే ఇక్కడికి వచ్చాయి తప్ప పెద్ద కంపెనీలు ఇక్కడికి వచ్చేందుకు మొగ్గు చూపలేదు. కొద్ది కాలం కిందట ఇన్ఫోసిస్ విశాఖ ఐటీ సెజ్ నుంచి కార్యకలాపాలు మొదలుపెట్టింది. తాజాగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఐటీ మంత్రిగా ఉన్న లోకేష్ విదేశాల్లో పర్యటించి ఐటి పరిశ్రమలను మన రాష్ట్రానికి రప్పించేందుకు విశేష కృషి చేశారు. ఆ ప్రయత్నంలోని భాగంగానే టిసిఎస్ విశాఖకు వచ్చిందని చెప్పటంలో ఏ మాత్రం సందేహం లేదు. యాంకర్ ఐటీ కంపెనీగా టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభిస్తే, మరిన్ని ఐటీ కంపెనీలు ఈ ప్రాంతానికి తరలి రానున్నాయి.

**20, 000 మందికి పరోక్ష ఉపాధి**

ఐటీ దిగ్గజ సంస్థ టిసిఎస్ విశాఖలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ప్రత్యక్షంగా 10, 000 మందికి, పరోక్షంగా 20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఋషికొండ ఐటీ పార్క్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ.నరేష్ కుమార్ తెలియజేశారు. టిసిఎస్ రాకతో మరిన్ని ఐటి కంపెనీలు విశాఖకు వస్తాయని దీనివలన అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన చెప్పారు. టిసిఎస్ వంటి ప్రముఖ సంస్థను విశాఖకు రప్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ తీసుకున్న చొరవకు నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## జలపాతాలు వద్ద పర్యాటకులు తాకిడి

**రాజవొమ్మంగి డిసెంబర్, 01, ప్రభాతవార్త**

ఆదివారం జడ్డంగి గ్రామ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయం ప్రక్కనే ఉన్న జలపాతాలు వద్ద పర్యాటకులు తాకిడితో ఆప్రాంతమంతా సందడిగా మారింది. రాజమండ్రి జి.ఎస్.కె. యం.న్యాయ కళాశాలకు చెందిన 70 మంది వచ్చారు. భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామిని దర్శించుకొని పూజలను చేశారు. వన బోజనాలను చేసి జలపాతాలు ప్రాంతానికి తరలివెళ్లారు. శివాలయానికి చేరుకోవడానికి బి.టి.రహదారి, జల్లుఘట్టం, శతాబ్దాల చరిత్రగల ఏకరాతి గృహాలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం, జలపాతాలు వద్దకు చేరుకోవడానికి వంతెన సౌకర్యం వంటి ఈ ఆలయ ప్రాంతమంతా అడుగు అడుగునా ఆధ్యాత్మికంగా ఉందని డా శ్రీధర్ నాయక్, నరసింహలు అన్నారు. పర్యాటక, ప్రకృతి అభిమానులకు ఈ ప్రాంతం ఒక మధురానుభూతిని అని కళాశాల డైరెక్టర్ శరత్ వెల్లడించారు. జలపాతాలు మధ్య ఆనందంగా గడిపి తిరిగి రాజమండ్రి తరలివెళ్లారు. 104 డా. శ్రీధర్ నాయక్, నరసింహ,జి.ఎస్.కె యం.న్యాయ కళాశాల డైరెక్టర్ శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యాటకులను నిరాశ పరచిన ప్రకృతి అందాలు

**చింతపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

ఆంధ్రకశ్మీర్ లంబసింగి సందర్శించిన పర్యాటకులకు ప్రకృతి అందాలు నిరాశపరచాయి. ఫెంగల్ తుఫాను ప్రారంభం వల్ల మూడు రోజులుగా గిరిజన ప్రాంతంలో తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు సైతంగా భారీగా పెరిగాయి. దీంతో చెరువులవేశం, లంబసింగి ప్రాంతాల్లో మంచు అందాలు కనుమరుగయ్యాయి. ఆదివారం ప్రకృతి అందాలను వీక్షించేందుకు వచ్చిన పర్యాటకులు తీవ్రనిరాశతో వెనుదిగారు. తుపాను ప్రభావం వల్ల పర్యాటకుల సంఖ్య కూడా తగ్గింది. చిరు వ్యాపారులకు అంతగా వ్యాపారం లేకుండా పోయింది.

## మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటాకు శుభాకాంక్షలు



**గాజువాక, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు జన్మదిన సందర్భంగా రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు విల్లారా మోహన్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కార్యాలయంలో కలిసి శాలువ వేసి,పుష్ప గుచ్చానిచ్చి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినవారిలో రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి సిహెచ్ కన్నారావు, విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జునరావు, అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ, అగనంపూడి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కొర్రాయి జగదీశ్వరావు, టిఎన్టియుసి నూకల సతీష్ కుమార్, నాయకులు, ఉక్కు నగరం విశాఖ విమల విద్యాలయం ఉపాధ్యాయురాలు విళ్ళ కవిత శ్రీ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ క్రీడా వేదికపై విశాఖ కీర్తి పతాకాన్ని ఎగుర వేయండి

### వీఏఏవి న్యూ చీఫ్ పేట్రన్ కమల్ బైడ్



**జగదాంబ, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

ద్వారకానగర్ లోని పౌర గ్రంధాలయం లో ఆదివారం జరిగిన "వెటరన్ అథ్లెటిక్ అసోసిషన్ ఆఫ్ విశాఖపట్నం" నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా వాకర్స్ ఇంటర్నేషల్ పీ ఆర్ ఓ, అసోసిషన్ న్యూ చీఫ్ పేట్రన్ కమల్ బైడ్ మాట్లాడుతూ ప్రతిభని చాటి పతకాలను సాధించిన మన అథ్లెట్స్ అంతర్జాతీయ క్రీడా వేదికపై విశాఖ కీర్తి పతాకాన్ని ఎగురవేయాలన్నారు. అథ్లెట్స్ అసోసియేషన్ బలోపేతానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి క్రీడాకారులకు తన సహకార మందిస్తానన్నారు. సభలో విశిష్ట అతిధిగా పాల్గొన్న జగద్గురుపీఠం డైరెక్టర్, అసోసియేషన్ న్యూ చీఫ్ అడ్వైజర్ డా. చింతలపాటి సత్యదేవ్ ప్రసంగిస్తూ సామాజిక సేవాసంస్థ " జనకులం ఫౌండేషన్ " ద్వారా మాస్టర్ ఇ. కె. నామాంకితంగా ఔత్సాహిక క్రీడాకారులకు తమవంతు సహకారం, ప్రోత్సాహం అందిస్తామని సత్యదేవ్ అన్నారు. ఈ సభలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.రంగారావు, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు గొర్లె నాగార్జున పాల్గొన్నారు. సభా సమన్వయకర్తగా వ్యవహరించిన డా. నండూరి రామకృష్ణ ఇన్స్టలేషన్ అధికారిగా పాల్గొని సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రమాణ స్వీకారం చేయించారు.

**నూతన కార్యవర్గం!**

వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం నూతన చీఫ్ పేట్రన్ గా కమల్ బైడ్ , చీఫ్ అడ్వైజర్ గా డా. చింతలపాటి సత్యదేవ్ , పేట్రన్ గా గోపిశెట్టి ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ గా జె.పృథ్వీరాజు, కో - ఆర్డినేటర్ గా జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి హెచ్. శ్రీనివాసరాజ , ఇండియ మాస్టర్స్ అథ్లెటిక్స్ జనరల్ మంగవరప్రసాద్ అధ్యక్షునిగా, కార్యదర్శిగా ఎల్ వి. సుధాకర్, కోశాధికారిగా ఎం . రామరావు, పీఆర్ఓగా వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్ పర్సన్ వంశీ చింతలపాటి తదితర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

## అల్లూరి జిల్లా అరకులోయలో విషాదం.

### అటవీశాఖ క్వార్టర్లో నాన్నమ్మ, మనవడు అనుమానస్పద మృతి



**అరకులోయ,డిసెంబర్, 01, ప్రభాతవార్త**

అరకు లోయ పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో అటవీ శాఖకు చెందిన క్వార్టర్ లో విషాదం చోటు చేసుకుంది. అటవీ శాఖ క్వార్టర్ లో నివాసం ఉంటున్న కొర్రా చిలకమ్మ (50), నాని (7) లు అనుమానస్పదంగా మృతి చెందారు. సుమారు ఎనిమిది ఏళ్లకు పైగా అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగూడ మండలం, సోవ్వ గ్రామానికి చెందిన కొర్ర చిలకమ్మ కుటుంబం స్థానిక పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నారు. వీరి కుటుంబం స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం కూలిపనులు ముగించుకొని ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు బోజనాలు ముగించుకొని నిద్రకు ఉపక్రమించారు. ఒక గదిలో ఇతర కుటుంబ సభ్యులు నిద్రపోగ మరో గదిలో కొర్ర చిలకమ్మ (55), మనవడు నాని(7) నిద్రపోయారు. ఉదయం కుటుంబ సభ్యులు నానమ్మ, మనవడిని లేపేందుకు ప్రయత్నించగా వారు విగత జీవులై పడి ఉన్నారు. రాత్రి సంపూర్ణ ఆరోగ్యంతో నిద్రపోయిన నానమ్మ, మనవడు ఉదయాన్నే విగత జీవులై కనిపించడం తో కుటుంబ సభ్యులను కన్నీరు మున్నీరుగా విలపించారు. అనుమానాస్పదంగా నానమ్మ, మనవడు మృతి చెందిన ఘటనపై అరకులోయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కవి...రచయిత... ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు

### పత్రికా రంగంలో నార్ల సేవలు మరువలేనివి

### ప్రముఖ రచయిత షిరసం ప్రతినిధి చలపతిరావు



**గాజువాక, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

రచియిత,కవి,పత్రిక ఎడిటర్ స్వర్గీయ నార్ల వెంకటేశ్వరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం వైష్ణవి ఫంక్షన్ హాల్ లో పారిశ్రామిక ప్రాంత విలేకర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వేడుకల్లో ముఖ్య అతిధిగా సంఘం గౌరవ అధ్యక్షులు, ప్రముఖ రచయిత,షిప్యార్డ్ రచయుతుల సంఘం ప్రతినిధి సుంకర చలపతిరావు పాల్గొని మాట్లాడుతూ పత్రికరంగంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆంధ్రప్రభ,ఆంధ్రజ్యోతి సంపాదుకులుగా అనేక సేవలు అందించారని అన్నారు. మధ్యప్రదేశ్ జబల్ పూర్ లో జన్మించిన ఆయన విజయవాడలో విద్యాబ్యాసం జరిగిందని విజయవాడ విశాఖలో స్థిరపడుతూ అనేక రచనలు రచించారని, తెలుగుదనం ఉట్టిపడేలా ఆయన రచించిన అనేక రచనలతో పాటు నార్ల శతకం ప్రసిద్ధికెక్కిందని కొనియాడారు. పార్లమెంట్ సభ్యయుడుగా అనేక సేవలు అందించారని,బుద్దిజం పట్ల ఆయనకు మక్కువ ఎక్కువని అన్నారు. విజయవాడ,విశాఖలలో ఆయనకు విగ్రహాలు ఏర్పాటు చేసి,ఆయన పేరు మీద భవనాలు నిర్మించి సముచిత స్థానం కల్పించడం గొప్ప విషయం అని అన్నారు. పత్రిక రంగంలో కొనసాగే ప్రతీ ఒక్కరు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం సంఘం కార్యవర్గం,సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం



**అగనంపూడి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

వార్డులో సమస్యలన్నీ ఎమ్మెల్యే పల్ల దృష్టికి తీసుకెళ్తామని వార్డ్ అధ్యక్షుడు , గవర సోమశేఖర్ అన్నారు. జనసేన పార్టీ పి ఎ సి సభ్యులు మరియు గాజువాక నియోజకవర్గం ఇంచార్జి శ్రీ కోన తాతారావు ఆదేశానుసారం జీవీఎంసీ 85 వ వార్డు, కొండయ్యవలస సిడబ్ల్యుసి లో జరిగిన జనసేనపార్టీ వార్డు మీటింగ్లో వివిధ గ్రామాల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తమ యొక్క సమస్యలు తెలియజేశారు, ముఖ్యంగా తమ తమ గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ, త్రాగునీరు సమస్య, గ్రామ కమ్యూనిటీ హాల్ లకు బౌండరీలు నిర్మించుట, అగనంపూడి గవర్నమెంట్ హాస్పిటల్ లో స్థానికులకు ఉద్యోగ కల్పన, మెరుగైన వైద్య సేవలు, ఫార్మా నిర్వాసితుల నిరుద్యోగ సమస్య, హెూమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ లో స్థానికులకు ఉద్యోగ కల్పన మొదలగు సమస్యలు తెలియజేసి వాటి పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు శ్రీ గవర సోమశేఖర్ రావు మాట్లాడుతూ నిస్వార్ధంగా పార్టీకి సేవ చేస్తున్న జనసైనికులను అభినందిస్తూ వారు తెలియజేసిన సమస్యలను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు దృష్టికి మరియు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు మరియు పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పంచకర్ల రమేష్ బాబు,దృష్టికి తీసుకునివెళ్ళి వాటి పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వార్డు కార్యవర్గ సభ్యులు జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా వైజాగ్ మారథాన్



**విశాఖపట్నం, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో సంధ్యామెరైన్స్ వైజాగ్ మారథాన్ కార్యక్రమాన్ని సాగరతీరంలో నిర్వహించారు, ఈ మారథాన్ లో 21కె, 10కె, 5కె, 3కె నాలుగు విభాగాల్లో నగరవాసులతో పాటు దేశం నలుమూలలనుంచి వయోభేదం లేకుండా ఔత్సాహికులు వేలసంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 4 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం 9 గంటలవరకు కొనసాగింది, జోరు వానను సైతం లెక్క చేయకుండ వేలాది మంది ఔత్సాహికులు సాగర తీరాన ఉత్సాహంగా పరుగు తీసారు. పాల్గొన్నవారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు శాఖవారు ట్రాఫిక్ ను నియత్రించారు. అలాగే వాలంటీర్లను, తక్షణ వైద్య సేవలకోసం డాక్టర్లను, అంబులెన్స్ లను నిర్వాహకులు అందుబాటులో ఉంచారు. వైజాగ్ రన్నర్స్ సొసైటీ ప్రెసిడెంట్ బాలకృష్ణా రాయ్ మాట్లాడుతూ వైజాగ్ రన్నర్స్ నిర్వహించిన సంధ్యా మెరైన్స్ వైజాగ్ మారథాన్ కార్యక్రమానికి నగరవాసులు వయోభేదం లేకుండా పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాల్గొన్నవారందరికీ ఫ్యూమ టీ షర్టులు, అరకు కాఫీ, రాగి మాల్ట్ తో పాటు అల్పాహారాన్ని నిర్వాహకులు అందజేశారు. కె. సతీష్ నేతృత్వంలో వందలాది మంది వైజాగ్ వాలంటీర్స్ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సేవలను అందించినదుకు కృతజ్ఞతలు తెలిపారు.

**విజేతలు వీరే** : 21కె. పురుషుల విభాగంలో వేదవ్యాస్, మహిళల విభాగంలో నవ్య వడ్డే 10కె పురుషుల విభాగంలో యోగేంద్ర యాదవ్, మహిళల విభాగంలో గ్రేస్ విజేతలుగా నిలిచారు వివిధ విభాగాలలో విజేతలకు 5 లక్షలకు పైగా నగదు పురస్కారాలను, బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య మెరైన్స్ డైరెక్టర్ ఆనంద్, హైదరాబాద్ రన్నర్స్ వ్యవస్థాపక ప్రెసిడెంట్ రాజేష్ వెచ్చా, యూనియన్ బాంక్ నుంచి జనరల్ మేనేజర్ షాలినీ మీనన్ మరియు ఇతర సభ్యులు, అపోలో హాస్పిటల్స్ నుంచి సి.ఓ.ఓ.రామచంద్ర,, సి.ఎమ్.అర్.నుంచి మావూరి వెంకట రమణ, శ్రీకన్య స్టీల్స్ ఎమ్.డి.శ్రీనివాస్, యంగ్ ఇండియా సంస్థ ప్రతినిధులు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతినిధులు హాజరై పది రూపాయల నాణేలపై అవగాహన కల్పించి జ్ఞాపికలు అందజేశారు, దివీస్ లాబొరేటరీస్ జనరల్ మేనేజర్ ప్రద్యుమ్న, నేటివ్ అరకు కాఫీ ఎం.డి వర్మ వైజాగ్ రన్నర్స్ సెక్రటరీ శ్రీనివాస్ కంచేటి, ట్రెషరర్ రాధిక, జానకి రామ్ , రాణా, మాధురి, శివ, గాయత్రీ, లీల ప్రసాద్, హర్మిందర్, సతీష్, రాంప్రసాద్, రాజశేఖర్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గంటా పుట్టిన రోజు వేడుకలు



(మొదటి పేజీ నుంచి)

వేద ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు కండువా కప్పి, నృసింహస్వామి వారి చిత్ర పటాన్ని , ప్రసాదాలను అందజేశారు. సాగర్ నగర్ లోని మొగ దారమ్మ ఆలయంలో అమ్మవారికి గంటా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రుషికొండ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.

**జనం తాకిడి**

గంటా ఇంటి వద్ద కార్యకర్తలు, అభిమానుల తాకిడితో కోలాహలంగా మారింది. భీమిలి నియోజకవర్గం, విశాఖపట్నం సిటీతో పాటు పాయకరావు పేట, చోడవరం, అనకాపల్లి తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున జనం ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసానికి తరలి వచ్చారు. వెల్లువలా వస్తున్న వారిని నియంత్రించడానికి ఒకదశలో పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. వేలాదిగా తరలి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానుల అభినందనలు అందుకుని వారు తీసుకు వచ్చిన కేక్ లను గంటా కట్ చేశారు. గంటాకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యన్నారాయణ తదితరులు పుట్టినరోజు అభినందనలు చెప్పారు.

**భారీ సంఖ్యలో హెూర్డింగ్స్**

గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సిటీలో భారీ సంఖ్యలో ఏర్పాటు చేసిన హెూర్డింగ్స్ టాక్ ఆఫ్ ది సిటీగా మారాయి. అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు సుమారు 150 హెూర్డింగ్స్ ను సిటీ అంతటా ఏర్పాటు చేశారు. ఎయిర్ పోర్ట్ నుంచి తగరపువలస వరకు, అలాగే సిరిపురం, బీచ్ రోడ్డు గంటా జన్మదినోత్సవ హెూర్డింగ్స్ తో పసుపుమయంగా మారాయి. అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున ఫ్లెక్సీలు కట్టారు.

**సామాజిక కార్యక్రమాలు**

గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా భీమిలి క్యాంప్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ ప్రారంభించారు. విద్యార్థినులకు ఉచిత





వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో గంటా అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

అనకాపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు బకాయి పడ్డబీమా పరిహారాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు వై .ఎన్ .భద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మామిడిపాలెం గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం లో సంక్షేమ బోర్డును నిలిపివేయడం వలన సుమారు40 వేల డెత్ క్లైములు పెండింగ్ లో ఉన్నాయని, అలాగే ఆడపిల్లల వివాహ ఖర్చులు, కాన్పు ఖర్చుల కింద ఇచ్చే పరిహారాలు కూడా పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి నిర్మాణ రంగాన్ని ఆదుకుంటామని వాగ్దానం చేసి 8 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం మాట నిలబెట్టుకోకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వ అవసరాలకు మళ్ళించిందని, అలా మళ్ళించిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న క్లైమేలన్నీ పరిష్కారం చేసి చనిపోయిన కార్మిక కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వాన్ని దేని అన్నారు. లేదంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు, ఎం కాశప్పారావు, అరిగా అప్పలకొండ, పీలా వెంకట్రావు, చెల్లూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ జీవితం పొందవచ్చు




అనకాపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

సక్రమంగా చికిత్స తీసుకొని, మందులు వాడితే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కూడా సంపూర్ణ జీవితాన్ని పొందవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మరియు జిల్లా లెప్రసి,ఎయిడ్స్,టీబి నియంత్రణాధికారి డా. ఎం ఎస్ వి కె బాలాజీ తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన అంతర్జాతీయ ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్టీఆర్ వైద్యాలయం నుండి నాలుగు రోడ్డు జంక్షన్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా చిన్న పిల్లల అత్యవసర చికిత్స భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, పురుషుల నుంచి మహిళ లకు హెచ్ఐవీ సోకుతోందని, ఇందుకు సంబంధించిన కేసులే అత్యధికంగా ఉంటున్నాయన్నారు. కొత్తగా నమోదవు తున్న కేసుల్లో ఎక్కువమంది బాధితుల వయసు 20–30 మధ్యన ఉంటుందని, గర్భిణు లకు హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరి చేసి పుట్టే బిడ్డకు వ్యాధి శోకకుండా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఒకరికంటే ఎక్కువ మందితో శృంగారం, కండోమ్ వాడకపోవడం, రక్త మార్పిడి, కలుషిత సిరంజీల వాడకంవల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని, వ్యాధికి గురైన వారిలో రోగనిరోధక శక్తి తగ్గుతుందని తెలిపారు. ఈ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కలిగించుటకు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. పెళ్లికి ముందే హెచ్ఐవి పరీక్ష చేయించుకోవడం ద్వారా, జీవిత భాగస్వామికి వ్యాధి సాగకుండా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. హెచ్ఐవి సోకిన వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని, వారి వివరాలు గోప్యంగా ఉంచడంతుందని, కావున మందులు సక్రమంగా వాడి సంపూర్ణ ఆరోగ్య జీవితాన్ని పొందాలని తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించుటకు వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమార్, ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ హేమ,బ్లడ్ బ్యాంక్ మెడికల్ అధికారి డాక్టర్ కనకదుర్గ, సిఎస్ఓ స్పందన మరియు హెచ్ఐవి సోకిన పిల్లలు మరియు వివిధ ఎన్జిఓలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆర్.ఆర్.సి వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టికి సత్కారాలు

అనకాపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త



గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు ను ఆదివారం పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలుపుతూ సత్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి శ్రీనివాసరావు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పని చేస్తూ బీసీ సమస్యలపై పోరాడారని అన్నారు. శ్రీనివాస్ సేవలను చంద్రబాబు గుర్తించి సముచిత స్థానం కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉల్లింగల గోవింద, అచ్చుతరావు, అప్పారావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ




నక్కపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని గుడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం పీహెచ్సీ వైద్యాధికారులు సుకన్య శ్రావణి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో నిర్మూలనకు సంబంధించి పలు నినాదాలు చేశారు. విచ్చలవిడి శృంగారం వద్దు– ఆరోగ్యం వద్దు అంటూ ప్లే కార్డులు పట్టుకొని ప్రదర్శన నిర్వహించారు. వైద్య సిబ్బంది లక్ష్మణమూర్తి, గంగాభవాని, శ్రీనివాసరావులు ఉన్నారు.

## నక్కపల్లిలో గంటా పుట్టినరోజు వేడుకలు.. పేదలకు దుప్పట్లు పంపిణీ





నక్కపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

భీమిలి శాసనసభ్యులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి టిడిపి జిల్లా యువ నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి, ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, మండల సీనియర్ నాయకులు కేవి సత్యనారాయణ (కె.వి) , జనసేన పట్టణ అధ్యక్షులు కోసూరి నానిబాబు , టిడిపి నాయకులు దేవవరపు లోవరాజు , సీనియర్ టిడిపి నాయకులు అల్లాడ రాము, కొప్పిశెట్టి వీరబాబు, పచ్చి పులుసు నాగేశ్వరరావు, బీసీ నాయకుడు కోసూరి శ్రీను , కర్రి సుబ్బారావు, బంగారి రాజు, అయ్యప్ప , కర్రి దుర్గ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గంటాను కలిసిన కసింకోట దేశం నాయకులు

కశింకోట డిసెంబర్, 01, ప్రభాతవార్త

మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను ఆదివారం కసింకోట మండల తెలుగుదేశం నాయకులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గంటను కలిసిన వారిలో గంట యువసేన నాయకులు జెర్రిపోతుల నూకు నాయుడు, గొంతిన గంగాధర్, నయనం శెట్టి రమణారావు, పరవాడపాలెం సర్పంచ్ బలిజ ముసిలి నాయుడు తదితరులు ఉన్నారు

## మార్గశిర మాసోత్సవాలుకు ఏర్పాట్లు పూర్తి...

ఎలమంచిలి, డిసెంబర్, 01, ప్రభాతవార్త



పట్టణములోని ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి సోమవారం తెల్లవారుజామున మూడు గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు.

## రహదారులు తవ్వేస్తున్నారు..
### అధికారులు దృష్టి పెట్టండి... గ్రామస్తులు వినతి...

నక్కపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త



నిత్యం గ్రామాలకు రాకపోకలు కొనసాగించే బీటీ రోడ్లను వ్యక్తిగత వ్యవసాయ అవసరాల కోసం త్రవ్వేస్తున్నారని తక్షణమే అధికారులు దృష్టి పెట్టాలని ఆ రహదారి ఆనుకుని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మండలంలోని రాజయ్యపేట– వేంపాడు గ్రామాలకు వెళ్లే మార్గమధ్యంలో ఈ రహదారులు ఈ విధంగా త్రవ్వేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఎవరికి వారే తవ్వేస్తే రహదారులు పాడవుతాయని తక్షణమే అధికారులు దృష్టి పెట్టి రహదారులు త్రవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


## ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో ఘనంగా గంటా జన్మదిన వేడుకలు



చోడవరం, డిసెంబర్, 01, ప్రభాతవార్త

చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో ఘనంగా గంట జన్మదిన వేడుకలు నిర్వహించారు ముందుగా ఎమ్మెల్యే రాజు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ పిఎసిఎస్ ప్రెసిడెంట్ బొంతు దేముడు బాబు, శివాలయం ఛైర్మన్ సురేష్, ఎంపీటీసీ రామలక్ష్మి నాయుడు, నడు సుధాకర్, ఎక్స్ ఎం పి టి సి మణితల్లి అప్పలరాజు, బాలికోన్నత పాఠశాల ఛైర్మన్ సత్తిబాబు, హరి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అలల ఉధృతికు కోతకు గురవుతున్న ఇసుక గట్లు..





నక్కపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా గత రెండు రోజుల నుంచి పెద్ద ఎత్తున సముద్రంలో ఎగిసిపడుతున్న కెరటాలకు ఇసుక గట్లు పెద్ద ఎత్తున కోతకు గురవుతున్నాయి. మండలంలోని రాజయ్యపేట ,బోయపాడు, డిఎల్ పురం, బంగారమ్మపేట, పెద్ద తీనార్ల తో పాటు సముద్రము ఆనుకొని ఉన్న గ్రామాల పరిధిలో ఈ పరిస్థితి కనిపిస్తుంది.! ఇప్పటికే రెవిన్యూ అధికారులు తుఫాను పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేశారు.




## హామీలు తుంగలో తొక్కిన చంద్రబాబు
## సామాన్యులని బెంగపాలు చేసిన చంద్రబాబు
### బాబు షూరిటీ కాదు బాబు మోసానికి గ్యారంటీ
### మండిపడ్డ మాజీ ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం డిసెంబర్, 01, ప్రభాతవార్త



అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని పదేపదే ఎన్నికల ముందు సుష్క వాగ్దానాలు చేసిన చంద్రబాబు నయవంచనతో ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ ప్రభుత్వ విప్ చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. ఆదివారం చోడవరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ఇప్పటికే రెండుసార్లు ట్రూ అఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై 15,485 కోట్ల రూపాయలు ప్రజలకు తెలియకుండా భారం మోపారని విమర్శించారు. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబుకు సాటి లేరని ఆ విషయంలో ఆయన బ్రాండ్ అంబాసిడర్ అని వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ – హామీలకు తూట్లు పొడుస్తూ ప్రజల నడ్డి విరవడానికి ఫిక్స్. చెప్పారు. ఆరు మాసాల్లోనే బాబు పాలనపై ప్రజలు విసిగెత్తిపోతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు రానున్న ఐదు సంవత్సరాలు కాలంలో ఇటువంటి కరెంటు చార్జీలు పెంచేది లేదని ఊరు వాడ గొంతే త్తి చెప్పిన బాబు – అందరికీ బుర్ర కరాబు చేస్తున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడకుండా నేను ఎటువంటి హామీలు ఇవ్వలేదని సిగ్గులేకుండా చెప్పడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎడాపెడ కరెంట్ చార్జీలతో బాదుదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆరు నెలల్లోనే ఎంత భారం మోపితే వచ్చే ఐదేళ్లలో ఎన్నిరెట్లు భారం మోపుతారో అర్థం కావడం లేదన్నారు. తాజాగా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రతి యూనిట్కు 92 పైసలు అదనపు చార్జీలు ఈ నెల నుంచి వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేశారని చెప్పారు. అంటే జనవరి నెల నుంచి ఈ అదనపు చార్జీలు వసూలు చేస్తారన్నారు. దీపావళి పండుగ కానుకగా 6000 కోట్ల భారం మోపిన బాబు సర్కార్, సంక్రాంతి కానుక గా మరో 9 400 కోట్లు భారం మోపుతుందని విమర్శించారు. 2023 24 సంవత్సరానికి సర్దుబాటు చార్జీల కింద 12,844 కోట్లు వసూలు చేసేందుకు డిస్కం ఇప్పటికే ప్రతిపాదనలను సమర్పించాలని చెప్పారు. అయితే ఆ మొత్తంలో 3432 కోట్లు తగ్గించి 9412 కోట్లు వసూలు చేయాలని ఏపీఈఆర్సి డిస్కంకి ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ మొత్తాన్ని వినియోగదారుల నుంచి 24 నెలల్లో వసూలు చేసుకోమని ఆదేశాలు ఇచ్చారన్నారు. తాజాగా 2025 26 సంవత్సరానికి అగ్రిగెట్ రెవెన్యూ రిక్వైర్మెంట్ రిటైల్ సప్లై బిజినెస్ ప్రతిపాదనలను విద్యుత్ పంపిణీ సంస్థలు గత నెల 30న ఏపీఈఆర్సికి సమర్పించాయన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెబుతూ అవసరమైతే వినియోగదారులకు కష్టం లేకుండా తగ్గించి ఆలోచన చేస్తామన్న పెద్దమనిషి నేడు రెండుసార్లు ఎలా పెంచారని ప్రశ్నిస్తున్నారు. 2019 నుంచి అధికారంలోకి వచ్చేవరకు అనేక మీటింగ్లో తాను అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచేది లేదని సుష్క వాగ్దానాలు చేసిన చంద్రబాబు మార్క్ కి అర్థం ఏంటి అని ప్రశ్నించారు. చంద్రబాబు విద్యుత్ ఒప్పందాలు ప్రజలకు శాపంగా మారాయని వివరించారు 2014 –19 మధ్య కాలంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అవసరం లేకపోయినా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసి అధిక ధరలకు కుదుర్చుకున్నారని చెప్పారు. 2500 మెగాపట్ల సోలార్ విద్యుత్ కోసం 35 చేసుకున్నారన్నారు. అలాగే 3494 విండ్ పవర్ కోసం 133 పిపిఏలు కుదుర్చుకున్నారు అన్నారు. 3494 మెగావాట్ల విండ్ పి పిఎ లకు సంబంధించి యూనిట్ ధర 4. 84 రూపాయలు ఒప్పందం చేసుకోగా, అదే సెకి తో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కేవలం యూనిట్ 2.49 రూపాయలకే చేసిందన్నారు. మరి మా ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వానికి ఒప్పందంలో యూనిట్ అదనంగా 2.35 రూపాయలు కనిపిస్తుంది అన్నారు. ఈ విధంగా చూస్తే ఏడాదికి 2000 కోట్ల రూపాయలు చొప్పున రానున్న 25 ఏళ్లలో 50వేల కోట్ల రూపాయలు అదనపు భారాన్ని మోపారని స్పష్టం అవుతుంది అన్నారు. అలాగే సౌర విద్యుత్తు సరఫరా లో కూడా ఇలాంటి ఒప్పందమే జరిగిందని దీంతో యాట 1500 కోట్ల రూపాయలు అదనపు భారం మోపారని, 25 సంవత్సరాలకు ఏకంగా 87 వేల ఐదు వందల కోట్లు సంపద ఆవిరయ్యే విధంగా ఒప్పందలు కుదుర్చుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 13 డిస్కములను అప్పుల్లో నెట్టారని చంద్రబాబు పై మండపడ్డారు. తమ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పాలన పోలిస్తే పాల ధరలు స్కూల్ ఫీజులు కళాశాల ఫీజులు బియ్యం ధరలు పప్పు దినుసులు కూరగాయల రేట్లు వంటివి అమాంతంగా పెరిగే సామాన్యుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే ఇసుక ఉచితంగా అందిస్తామని చెప్పిన బాబు ఇసుక రేట్లు పెంచడమే కాకుండా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతున్నారని లిక్కర్ రేట్లు పెరుగుతున్నాయని చెబుతూ ప్రజల ఆదాయాలను చంద్రబాబు సిండికేట్లకు సమర్పించుకోవాల్సి వస్తుందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ఖర్చులు భరించుకోలేక ఇప్పటికే ప్రజలు నరకాంతం పడుతున్నారని వీటికి తోడు విద్యుత్ చార్జీలు పెంపు ఇతరత్రా అనేక ధరలు పెరుగుతూ సామాన్యుడి నెత్తిన శతకోపం పెడుతున్నారని వ్యాఖ్యానించారు. దీంతో ప్రజలు అప్పులు ఊబిలో చిక్కుకుంటున్నారని మరోపక్క కాల్ మనీ గ్యాంగ్ లు పట్టణాల్లో గ్రామాల్లో స్వైర విహారం చేస్తున్నాయని, దీంతో అధిక వడ్డీలకు ప్రజలు బలైపోతున్నారని వారి జీవితాలు అస్తవ్యస్తంగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేపథ్యంలో ప్రజలంతా బాబు పాలన నిశితంగా పరిశీలిస్తున్నారని, జగన్ పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా సరే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజలకు మంచి చేసే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని అంతే తప్ప ప్రజలను మోసం చేసి బురిడీ కొట్టించే పనులు చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాకు తప్పదని ధర్మశ్రీ హెచ్చరించారు.

# పక్కదారి పడుతున్న... ఉచిత ఇసుక విధానం..



### మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా ఇసుక గుట్టలు..
### ఇసుక అమ్మకం దారులకు కలిసి వచ్చిన ఉచిత ఇసుక విధానం..

ఎలమంచిలి డిసెంబర్ 01 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెడతామని తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ అమలు చేసేందుకు రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టారు. భవన నిర్మాణదారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని , భవన నిర్మాణ కార్మికులకు కూడా ఉపాధి జరుగుతుంది అలాంటిది ఈ ఉచిత ఇసుక విధానం ఇసుక అక్రమార్కులకు వరంలో మారింది .పట్టణంలో ఎక్కడ చూసినా ఇసుక అక్రమార్కులు గుట్టలుగా ఇసుకను సమకూర్చుకుని అమ్ముకుంటున్నారు. ఇదంతా పట్టణంలో బహిరంగంగానే జరుగుతుంది కానీ అధికారులు కానీ ఎవరు ఇటుగా కనీసం చూడటం లేదు, ఇసుక వ్యాపారం చేసేవారు వారు రోడ్డు పక్కనే ఇసుక ఇటుకలు పిక్కా, గుట్టలుగా వేసి అనుకుంటున్నారు వీరిని అదుపు చేయడానికి కూడా అధికారులు ముందుకు రావట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భవన నిర్మాణ కార్మికుల కోసం ఈ ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టింది. క్రింది స్థాయి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే దిశగా వెళుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎవరైతే అక్రమంగా ఇసుక నిల్వ చేసుకుంటున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు





## జోరు వానలో పర్యాటకుల తాకిడి



దుంబ్రిగుడ రూరల్ డిసెంబర్, 01, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రాలైన చాపరాయి, అంజోడ సిల్క్ ఫారం ప్రాంతాల్లో ఆదివారం తుఫాన్ కు కూడా లెక్కచేయకుండా మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలు పర్యటకులు తరలివచ్చారు. ఈ ప్రాంతాల్లో ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా ఎంతో సందడి చేశారు. అరకు పాడేరు ప్రధాన జాతీయ రహదారి ఇరువైపుల్లో ఉన్న పూల తోటల్లో ఫోటోలు తీసుకుంటూ సందడి చేశారు. చాపరాయి జలపాతం వద్ద కుటుంబ సమేతంగా స్నానాలు చేస్తూ ఉల్లాసంగా గడపారు. ఇక్కడ విక్రయాలు చేస్తున్న బ్యాంబు చికెన్, ఏదేమైనా ఇక్కడ వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు మంచి ఆదాయం వస్తుందని పలువురు చిరు వ్యాపారలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పీఎం జన్మాన్ నిర్మాణాలపై హౌసింగ్ శాఖ పర్యవేక్షణ



కొయ్యూరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త

మండలంలోని అతి మారుమూల మఠం భీమవరం పంచాయతీ, మందపల్లిలో జరుగుతున్న పీఎం జన్మాన్ పక్కా ఇళ్ల నిర్మాణాల తీరును శనివారం మండల హౌసింగ్ శాఖ అధికారులు పర్యవేక్షించారు. హౌసింగ్ శాఖ ఏఈ గోవిందు, కంప్యూటర్ ఆపరేటర్ దినేష్ గ్రామానికి వెళ్లి ఇళ్ల నిర్మాణాలపై తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఏఈ గోవిందు మాట్లాడుతూ– మఠం భీమవరం పంచాయతీకి పీఎం జన్మాన్ లో 54 ఇళ్లు మంజూరయ్యాయని, అందులో మందపల్లి గ్రామానికి 7 ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. నిర్మాణ తీరు, నియమ నిబంధనలు, పేమెంట్లు విధానాలు లబ్ధిదారులకు వివరించామన్నారు. కార్యక్రమంలో పలువురు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంతోనే పింఛన్ల పథకం

### ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో టిడిపి నేతలు

కొయ్యూరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త



ఎన్టీఆర్ నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఆర్థిక భరోసా నిచ్చే ఉద్దేశంతో పింఛన్ల పథకాన్ని తొలిసారి ప్రారంభించినట్లు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, టిడిపి నేత మేడిబోయిన సత్తిబాబు అన్నారు. ఈ శనివారం మండలంలో ప్రారంభమైన డిసెంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ– టిడిపి ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో రూ. 4 వేలకు పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులు నింపుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ నేతృత్వంలో డిసెంబరు నెల పింఛన్లు పంపిణీలో కొయ్యూరు మండలం అల్లూరి జిల్లాలోనే నెంబర్ వన్ గా నిలవడం అభినందనీయమని కూటమి నేతలు తోట దొరబాబు, మేడిబోయిన సత్తిబాబు కొనియాడారు.

## గ్యాస్ లీకేజీ బాధితులకు బీజేపీ భరోసా



పాడేరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త

గ్యాస్ లీకేజి బాధితులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందనీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ అన్నారు, ఆదివారం కె కోడపల్లి గ్రామం లో గ్యాస్ లీకేజి అయ్యి సర్వస్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలను స్థానిక బీజేపీ నాయకులతో కలిసి అయన పరామర్శించారు.ఘటన కు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు,అనంతరం తన వంతుగా ఆర్థిక సహాయం తో బీజేపీ పార్టీ అల్లూరి జిల్లా ఆధ్వర్యంలో బియ్యం, కూరగాయలు, కొంత నగదు బాధితులకు అందజేసి వారికి మనో ధైర్యం కల్పించారు,అనంతరం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వీ. అభిషేక్ ని బాధితులకు తక్షణ సహాయం అందజేసి ఆదుకోవాలని ఫోన్ లో కోరగా సానుకూలంగా స్పందించారనీ అయన తెలిపారు.సొమెలి సింహ చలం, సొమెలి భాస్కర్ రావు కుటుంబాలకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు, గ్యాస్ ఏజెన్సీ బాధితులకు నష్ట పరిహారం అందజేయాలనీ అన్నారు, మంటల్లో కాలిపోయిన వివిధ ధ్రువ పత్రాల జారికి సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగెని సింహ చలం, మాజీ ఏంపిటిసి సొమెలి సూరిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళాధికారిణిపై నిష్కారణంగా చర్యలు తీసుకోవడంలో ఉద్దేశం ఏమిటి?..

### నర్సీపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జర్రా సింహాచలం.

చింతపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త

చింతపల్లి గిరిజన మహిళా ఉద్యోగి అయిన నర్సీపట్నం సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని(ఎ. ఎస్. డబ్ల్యుఒ) మొల్ల శ్యామలని సంబంధం లేని కారణాలు చూపి ప్రభుత్వానికి సరెండర్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నర్సీపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జర్రా సింహాచలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె ఏం తప్పు చేసిందని ప్రభుత్వానికి సరెండర్ చేశారో తెలపాలని ఆయన ప్రశ్నించారు. ఎ. ఎస్. డబ్ల్యుఒ. ను ప్రభుత్వానికి సరెండర్ చేసేటప్పుడు ఎటువంటి ప్రాథమిక విచారణ చేపట్టకుండా ముందస్తు సమాచారం లేకుండా గిరిజన మహిళైన శ్యామలపై విచారణలేని చర్యలేంటని... ఇది రాజ్యాంగ విరుద్ధం అని ఆయన ప్రశ్నించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డన్లపై చర్యలు తీసుకోవడానికి మెమోలు జారీ చేస్తే వారిపై ఎటువంటి విచారణ చేపట్టకుండా సదరు వార్డన్లకు కొమ్ము కాయడమే కాకుండా తిరిగి ఒక గిరిజన మహిళైన ఎ. ఎస్.డబ్ల్యుఒ శ్యామలపై నిష్కారణంగా చర్యలు తీసుకోవడం అమానుష చర్య అని, గిరిజన ఉద్యోగులపై చిన్న చూపు చూడడం తగద న్నారు. శ్యామలను ప్రస్తుతం విధులు నిర్వ హిం చిన నర్సీపట్నం ఎ. ఎస్.డబ్ల్యు.ఒగా తిరిగి విధుల్లోకి తీసుకొని ఆమెను సరెండర్ చేసిన విధానంపై పూర్తి నిష్పాక్షిపాతంగా విచారణ జరిపి, తప్పు చేసిన వసతి గృహ వార్డెన్లపై, వారికి కొమ్ముకాస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకొని గిరిజన మహిళా అధికారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గిరిజన అధికారినికి న్యాయం జరగలేని పక్షంలో గిరిజనులు అంతా ఏకమై నర్సీపట్నంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టడానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## సింహాచలం మాస్టారు... అభినందనీయం మీ పనితీరు..!

### ఘనంగా సన్మానించిన సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు



కొయ్యూరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయడం ఆ ఉపాధ్యాయుని నైజం అని ఎంఈఓ రాంబాబు, పి.ఆర్.టి.యు నేతలు, సహచర ఉపాధ్యాయులు తదితరులు మండలంలోని డౌనూరు పంచాయతీ, మొల్లిమెట్ట జిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు సింహాచలం ను ఉద్దేశించి కొనియాడారు. మండలంలోని డౌనూరు పంచాయతీ,మొల్లిమెట్ట జిపిస్కూల్ లో ఏర్పాటు చేసినటువంటి పిక్నిక్ లో గ్రామస్తులు,ఎస్ఎంసి కమిటీ మెంబర్స్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. చిట్టెంపాడు కాంప్లెక్స్ లో పరిధి లోని చాలామంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో భాగంగా మండలానికి మారుమూల ప్రాంతమైన మొల్లిమెట్ట గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోయినప్పటికీ వర్షాలు వస్తే వాగులు వంకలు పొంగిపొర్లినప్పటికీ, విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేస్తూ, గ్రామస్తులు యొక్క అభిమానాన్ని పొందుతున్నటువంటి ఉపాధ్యాయుడు సింహాచలం యొక్క సేవలను గుర్తు చేసుకుంటూ మండల పిఆర్టియు టీం తరుపున అభినందనలతో చిరుసత్కారం చేశారు.అలాగే కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ఎల్. రాంబాబు మాట్లాడుతూ– తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు సింహాచలం ను కొనియాడారు. ఇటువంటి కార్యక్రమం చేపట్టిన మండల పిఆర్టియు టీంను కూడా ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు గౌరవ అధ్యక్షులు కుంచెమురళి, అధ్యక్షులు వేంపాటి తలుపులు, జనరల్ సెక్రెటరీ జి.పంతులుబాబు, పిఆర్టియు మహిళ ఉపాధ్యక్షులు సుభద్రమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదల సతీష్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు సిఆర్పి రత్నం పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా ఏపీ యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభ



అరకులోయ,డిసెంబర్, 01, ప్రభాతవార్త



అరకలోయలోని పర్యాటక శాఖకు చెందిన హరిత వేలి రిసార్ట్స్ ఇస్టా గోష్టి సమావేశ మందిరంలో ఆదివారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ జిల్లా మహాసభ ఘనంగా జరిగింది. జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని, 117 జీవో రద్దు చేయాలని, యాప్ లో పని భారం తగ్గించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని, 12వ పి ఆర్ సి ని అమలు చేయాలన్న తదితర డిమాండ్ తో యుటిఎఫ్ ను నిర్వహించింది. ఈ మహాసభ లో రాష్ట్ర, జిల్లాల నాయకులు పాల్గొని రాష్ట్రంలో ప్రస్తుత విద్యా విధానం , పర్యవసానాలు గురించి చర్చించుకున్నారు . స్వర్ణోత్సవ జిల్లా మహాసభలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ ఎస్ ప్రసాద్ కుమార్ , ఎస్ కిషోర్ కుమార్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయ లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలని, 117 జీవో నెంబర్ ను రద్దు చేయాలని, 12 వ పి ఆర్ సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఉండబోయే విద్యారంగం గురించి వివరించారు. పాఠశాలల రూపం పూర్తిగా మారిపోతుందని దీనిపై అధ్యయనం చేయాలన్నారు. ప్రభుత్వం బడిని బతికించాలని , ప్రతి ఉపాధ్యాయుడు సమాజాన్ని కాపాడే ఉత్తమ ఉపాధ్యాయుడిగా మారాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ ఏర్పడి 50 ఏళ్లు పూర్తి అయ్యిందని, ఈ మేరకు స్వర్ణోత్సవ మహాసభ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. విద్యా రంగంలో కొత్త మార్పులు తీసుకొస్తామని చెప్పి , పాత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకో లేదన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడుస్తున్నప్పటికీ 117 జీవను రద్దు చేయకపోగా, విద్యారంగంలో ఉపాధ్యాయుల మీద తీవ్ర ఒత్తిడికి గురి చేస్తూ, బోధన తప్ప మిగిలిన అన్ని పనులకు కేటాయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని కోరెడ్ల విజయ గౌరీ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా గిరిజన ప్రాంతంలో పర్యటన జరుపుతున్నట్లు తెలిపారు. పర్యటనలో ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు స్థానిక సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. యుటిఎఫ్ చేస్తున్న పోరాటానికి పిడిఎఫ్ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కాగా ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వై విల్సన్ బాబు సభాధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి వి మహేశ్వరరావు కార్యదర్శి నివేదిక ను సమర్పించగా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కే రఘునాథ్ వందన సమర్పణ చేశారు. కాగా స్వర్ణోత్సవ జిల్లా మహాసభ సందర్భంగా నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఇదిలా ఉండగా స్వర్ణోత్సవ మహాసభలో చిన్నారులు చేసిన పలు నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపి మూర్తి, సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సురేంద్ర, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు , యుటిఎఫ్ జిల్లా నాయకులు చిట్టిబాబు, నారాయణ, ఎం ధర్మారావు , ఎం రాంబాబు, సనాతన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాటక రూపకర్త గాదే సుబ్బారెడ్డి మరణం ప్రజాకళలకు తీరని లోటు



అరకులోయ,డిసెంబర్, 01, ప్రభాతవార్త

ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాటక రచయిత, దర్శకుడు ప్రజా కళాకారుడు గాదె సుబ్బారెడ్డి హఠాత్తు మరణం ప్రజా కళలకు, ప్రజానాట్య మండలికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు టి జోషి కొగేశ్వరావు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సారా వ్యతిరేక కళాజాత ఉద్యమం, అక్షరాస్యత కళాజాత, పుచ్చలపల్లి సుందరయ్య చరిత్ర, కళారూపకం మహాకవి శ్రీశ్రీ సత జయంతి ఉత్సవాలు, వేమన విజ్ఞాన జాత వంటి ముఖ్యమైన కళాజాతాలు గాదె సుబ్బారెడ్డి పర్యవేక్షణలోనే రాష్ట్ర నలుమూలలు ప్రచారం జరిగాయన్నారు. 40 సంవత్సరాలుగా ప్రజానాట్యమండలి కళాకారుడిగా, రచయితగా, నాటక రూపకర్తగా, రాష్ట్ర ఉపాధ్యాయులుగా పనిచేసి వందలాదిమంది కళాకారులని తీర్చిదిద్దారని తెలిపారు. ప్రజానాట్యమండలి ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి చేయడంలోనూ, వందల దళాలు ఏర్పాటులోనూ గాదె సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించారని, ఆయన మరణం ప్రజా కళలకు, ప్రజాతంత్ర ఉద్యమానికి, ప్రజా నాట్య మండలికి తీరనిలోటని వారన్నారు. మరణానంతరం ఆయన భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఎన్నారై ఆసుపత్రికి దానం చేసిన గొప్ప నాయకుడన్నారు. అంతకుముందు స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గాదె సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## 275 కేజీల గంజాయితో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్..

### రెండు ఆటోలు.. బైక్ సీజ్



పాడేరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త

పెదబయలు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కె.రమణ కు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం, పర్రిడ పంచాయితీ, పరెడ జంక్షన్ వద్ద పెదబయలు ఎస్ ఐ,పోలీస్ సిబ్బంది వాహనములు తనిఖీ చేస్తుండగా ఒడిస్సా వైపు నుండి రూడ కోట మీదుగా కొత్తపుట్టు జంక్షన్ వైపుగా గంజాయి లోడుతో వస్తున్న రెండు ఆటోలను ఒక బైక్ పైనా ముగ్గురు వ్యక్తులను తనిఖీ చేయగా 275 కేజీల గంజాయితో అక్రమ రవాణా బయట పడిందని ఎస్ ఐ వెంకటరమణ తెలిపారు. ఈ అక్రమ గంజాయి రవాణాలో చిత్ర కొండ బ్లాక్, మల్కన్ గిరి జిల్లా బోడపడ గ్రామానికి చెందిన దంబారు తుంగల్, డోలియం గ్రామానికి చెందిన కీముడు మోహన్,దుంబ గూడ గ్రామానికి చెందిన కొర్ర బాబురావు అరెస్ట్ చేసినట్టు ఎస్ ఐ తెలిపారు.గంజాయి రవాణాపై కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి గంజాయి,స్వాదీనం చేసుకుని వాహనాలను సీజ్ చేసినట్టు ఎస్ఐ వెంకట రమణ తెలిపారు.జి.మాడుగుల సర్కిల్, ఇన్చార్జ్, ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మవారి భక్తులతో అన్నసమారాధన



పాడేరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమానికి దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీకాంత కూరాకుల హారిక యక్షిత సాయి వర్షిత వారి సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మత్స్యరాస ప్రసాద్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు,ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, దంపతులు దన్నేటి పలాస రాము, కే.చంద్రమోహన్ కుమార్ దంపతులు కారం దేముడు, కొమ్మోజి వెంకటరమణ, పిట్ట నవీన్ తమర్భ ఈశ్వరరావు, కారు రాము, టి.కుమార్, సత్యవరపు సోమరాజు, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నాను.అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరణకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## మినుములూరులోఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ

పాడేరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో పాడేరు మండలం మినుములూరు పి.హెచ్.సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఆదివారం నిర్వహించారనీ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా తెలియజేశారు. . ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా " నా ఆరోగ్యం నా హక్కు" అనే నినాదం ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. జమాల్ భాషా మాట్లాడుతూ హెచ్. ఐ. వి ప్రాథమికంగా అసురక్షిత తక్త మార్పిడి ద్వార సంక్రమిస్తుంది. అత్యంత సాధారణ ప్రసార విధానం లైంగిక సంపర్కం, ముఖ్యంగా సోకిన భాగస్వామితో అసురక్షిత సెక్స్, వ్యాధి సోకిన వ్యక్తితో సూదులు లేదా సిరంజిలను పంచుకోవడం, సోకిన వ్యక్తి నుండి రక్తమార్పిడి లేదా అవయవ మార్పిడిని స్వీకరించడం, పచ్చ బొట్టు పొడిపించుకొనుట మరియు ప్రసవ సమయంలో తల్లి నుండి బిడ్డకు సంక్రమించడం కూడా సంక్రమణకు సాధ్యమయ్యే మార్గాలన్నారు. కావున హెచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ కొరకు ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని అల్లూరి జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో క్విజ్ కాంపిటేషన్ మరియు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలను బహుమతి ప్రధానం చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమల్ భాషా కీ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు దుస్సలువా జ్ఞాపికతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాడేరు డిగ్రీ కలశాల ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ గౌరి శంఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రామచందర్, డి.యం.డి.ఓ చిరంజీవి, ఐ.సి.టి.సి కౌన్సిలర్ మధు కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ అన్నపూర్ణ, క్షయ పర్యవేక్షకులు కె సదానందం, పి.హెచ్.సి మినుములూరు వైద్య సిబ్బంది, ఎస్.వి.డి.యస్ మరియు చైల్డ్ ఫౌండ్ ఇండియా లింక్ వర్కర్స్, నైస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, ప్రభుత్వ ఆరోగ్య శిక్షణ కేంద్రం విద్యార్థినులు ఆశాకార్యకర్తలు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి

### ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివన్న

పాడేరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అల్లూరి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం పాడేరులో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శివన్న బాలాజీలు హాజరయ్యారు. సంఘం బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులుగా తుడుము బాబురావు ను నియమించారు.ఈ సమావేశంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చిన్ని చిరంజీవి,రాష్ట్ర కార్యదర్శి ఎం. డీ.శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సమావేశంలో అధ్యక్షులు సాగెను సత్యనారాయణ,డీ.సూరిబాబు, వి.కృష్ణవేణి,కోశాధికారి డి.నవీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి కిల్లో అప్పలరాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాద్యాయ సంక్షేమానికి,అపరిశ్రుతంగా ఉన్న సమస్యలు పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు.

## పాడేరు ఆర్టీసీ డిపో కార్మికుల
# సమస్యలను పరిష్కరించాలి
### ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొరకు వినతి




**పాడేరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పాడేరు డిపో ఉద్యోగులు మరియు డిపో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఎన్ ఏం యు పాడేరు డిపో చైర్మన్ తురక గంగాధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ తురక గంగాధర్ రావు, ప్రెసిడెంట్ కె ఎస్ చలం, వైస్ ప్రెసిడెంట్ పీ.వి.కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ ఎస్ ఎస్ బాబు, గ్యారేజ్ కార్యదర్శి వాసు దేవ, ఎన్ఎంయు సభ్యులు జి.రాము, డి ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ కు పులాబొకె అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## నూతన రేషన్ కార్డులకు దరఖాస్తుల ఆహ్వానం
### మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు

**కొయ్యూరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త**



డిసెంబర్ 2 నుంచి 28వ తేదీ వరకూ పంచాయతీ సచివాలయాల్లో నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించబడతాయని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి,క్లస్టర్ ఇంచార్జి తోట దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రజలకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పిందని,కూటమి అధికారంలోకి వచ్చాక తొలిసారి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించనుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు ఇతర సర్వీసులకు కూడా అవకాశం కల్పించనుందన్నారు. డిసెంబర్ 2 నుంచి 28వ తేదీ వరకూ ప్రతి సచివాలయాల్లో ఇందుకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనుందన్నారు. మార్పులు, చేర్పులు చేసిన తర్వాత కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించేలా సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. కార్డుల్లో మార్పులు, సభ్యుల తొలగింపు ఇలా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న కొత్త దరఖాస్తులతో పాటు వీటిని కూడా పరిశీలించి కొత్త రేషన్ కార్డుల్ని కూటమి ప్రభుత్వం అందించనుందన్నారు.కావున అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## జమాల్‌ఖాన్ ట్రస్టు సేవలతో నిరుపేదలకు ఉపశమనం




**వి.ఆర్.పురం, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు సేవలతో, బాధల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఉపశమనం లభిస్తుందని, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురకా.కన్నారావు అన్నారు. ఆదివారం అన్నవరం గ్రామంలో కన్నారావు తల్లి సీతమ్మ వృద్దాప్యంతో బాదపడుతు మరణించారు. విషయం తెలుసుకున్న జమాల్ ఖాన్ తమ ట్రస్ట్ సభ్యుల ద్వారా, మృతురాలి కుమారుడు కన్నారావుకు రూ.5.వేల రూపాయల ఆర్థిక సాహాయం అందించారు. దీని పై స్పందించిన కన్నారావు, జమాల్ ఖాన్ సేవలను కొనియాడారు. వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక నాలుగు మండలాల్లోని నిరుపేద కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు బాసటగా నిలుస్తుందన్నారు. ఈ సంధర్భంగా ట్రస్టు చైర్మన్ జామల్ ఖాన్ కు కన్నారావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జె.కె.సి.టి సభ్యులు సయ్యద్ సర్ఫరాజ్, టిడిపి నాయకులు ముత్యాల.రామారావు, ముత్యాల.జల బాబు , ముత్యాల.సిద్దు, శేఖర్, శంకర్, బీరకా.ప్రకాష్ రావు, పెందుర్తి.సుదర్శన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పైపులైన్‌లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు.
### ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కరుణ

**చింతపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**



అక్రమంగా పైపు లైన్ లు ఏర్పాటు చేసుకుని గ్రామీణ నీటి పారుదల శాఖ కు అపకీర్తి తెచ్చి పెడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని గ్రామీణ నీటి పారుదల శాఖ డీ ఈ కరుణ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో రక్షిత త్రాగునీటి కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల కృషి చేస్తున్నాయని, జలజీవన్ మిషన్ పనుల ద్వారా గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో ఇప్పటికే ఇంటింటి కుళయిల నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు అక్కడక్కడ అరకొరగా మిగిలి ఉన్నట్లు, గుత్తే దారుల అలసత్వం, వినియోగదారుల బాధ్యతారాహిత్యం వలన వేసిన పైప్ లైన్లు వాహనాల రాకపోకలతో ఆదిలోనే చితికిపోయి ఇంటింటి కుళాయిలు నిరుపయోగంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాను త్వరలోనే వీటన్నింటిపై సమీక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## నిరుపేద వృద్ధురాలికి 'నేను సైతం' శివప్రసాద్ సాయం



**కొయ్యూరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

మండలంలోని బట్టపనుకుల పంచాయతీ శివారు గ్రామమైన లంకవీధికి చెందిన నిరుపేద వృద్ధురాలు ఇరటా రాములమ్మకు అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి సూచనతో ఆమె భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు సాయం అందించారు. వృద్ధురాలు యొక్క దయనీయ స్థితిపై స్పందించిన మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి ఆదేశాల మేరకు నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్ వృద్ధురాలు ఇరటా రాములమ్మను ఆదివారం పరామర్శించారు . అనంతరం ఆమెకు రగ్గు, చీరలు , ఒక బ్యాగ్ బియ్యంతో పాటు రూ.5వేల నగదు ఆర్థిక సహాయంగా అందించారు. భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఏర్పడిన తనను సంప్రదించాలని కుసిరెడ్డి శివప్రసాద్ ఆమెకు భరోసా ఇచ్చారు. ఇలాంటి అభాగ్యులు మండలంలో ఇంకా పదిమంది వరకు ఉన్నట్లు మాజీ ఎంపీ మాధవి దృష్టికి రావడంతో వారిని కూడా ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామని తెలిపారు , ఈ కార్యక్రమంలో కినపర్తి సర్పంచ్ రీమెల శ్రీనివాసు, బట్టపనుకుల సర్పంచ్ దేశగిరి బాలకృష్ణ, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అప్పలరాజు, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రీమెల చంద్రరావు, సామాజిక సేవకుడు రంజిత్ కుమార్, హిందూ పరిరక్షణ సమితి సభ్యులు ఈరే మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫంగల్ తుఫాన్ ప్రభావంతో..
# బస్తరు పిక్కల ధర ధమాల్





### కేజీ రూ.150 నుంచి ఆదివారం రూ.80కి పడిపోయిన ధర

**చింతపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

ఫంగల్ తుఫాన్ కారణంగా ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పచ్చిపిక్కలు (బస్తరు పిక్కలు) ధర ఒక్కసారిగా పడిపోయింది. మన్య ప్రాంతంలో విరివిగా లభించే పచ్చిపిక్కలు ఆదివారం చింతపల్లి కి గిరి రైతులు తీసుకుని వచ్చారు. గతవారం కేజీ 150 రూపాయలు పలికిన వీటి ధర ప్రస్తుతం అల్పపీడన ప్రభావం వల్ల 80 రూపాయలకు పడిపోయింది. వీటిని విక్రయించకుండా తమ వద్ద ఉంచుకుంటే రంగు మారి ధర ఇంకా తగ్గిపోయే అవకాశాలున్నందున 80 రూపాయలకే విక్రయించుకొని గిరి రైతులు వెనుతిరిగారు ఇంటిల్లిపాది రాత్రంతా కష్టపడి సేకరించిన పచ్చిపిక్కలు ధర పడిపోవడంతో వచ్చిన కాడికి అమ్ముకొని వెళ్లాల్సిన పరిస్థితి రైతులకు వచ్చింది. శ్రమకు తగ్గ ఫలితం వస్తుందని ఆశించామని ఆశించిన రీతిలో ధరలేనందున ఇంటి ముఖం పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు చిరు వ్యాపారులు సైతం ధర ఉన్నంతవరకే తాము కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. చింతపల్లిలో చిరు వ్యాపారాలు చేసేవారు చాలా కుటుంబాలు ఉన్నాయని ప్రభుత్వం తరపున ముద్ర లోన్లు వంటివి అందించి చిరు వ్యాపారుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని చిరు వ్యాపారులు కోరుతున్నారు

## ఆలయానికి వెండి అలంకరణ వస్తువులు ఇచ్చిన భక్తుడు

**రాజవొమ్మంగి డిసెంబర్, 01, ప్రభాతవార్త**



జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి వెండి అలంకరణ వస్తువులను కొమరాపురం గ్రామానికి చెందిన వరుపుల రాధాకృష్ణ అల్లుడు అధ్య రమేష్, లక్ష్మీ భారతి దంపతులు అలయకమిటీ వారికి అందించారు. భక్తుడు రమేష్ ఇచ్చిన వస్తువులతో స్వామి, అమ్మవార్లను అలంకరించి శాస్త్రోక్తంగా పురోహితులు జలసూత్రం సాంబశివరావు పూజలను చేశారు. రమేష్, దంపతులను గ్రామస్తులు, కమిటీ సభ్యులు, శివమాలధారణ స్వాములు అభినందించారు.

## పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం
### అరకు ఎమ్మెల్యే - రేగం మత్స్యలింగం



**అరకులోయ,డిసెంబర్, 01, ప్రభాతవార్త**

వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులు కార్యకర్తల సంక్షేమమే తన లక్ష్యమని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. ఆదివారం స్థానిక జడ్పీ అతిథిగృహం సమీపంలో ఉన్న టీటీడీ కళ్యాణ మండపం వద్ద ఎమ్మెల్యే అధ్యక్షతన డుంబ్రిగుడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల క్షేమం కోసం కృషీ చెయ్యడానికి నిరంతరం సిద్ధంగా ఉంటానని, మీ క్షేమమే నా లక్ష్యమని అన్నారు. ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు గెలవాలని కోరుతూ, పార్టీ కోసం కృషీ చేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇచ్చిన భరోసాకు హర్షం వ్యక్తం చేస్తూ, జై జగన్, జై రేగం అంటూ నినాదాలు తమ చేస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ సభ్యురాలు చట్టరీ జానకమ్మ, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, మండల సూపర్ ఎంపీపీ, వైసిపి నాయకులు భాక సింహాచలం, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు పంచాడి లలితా, అరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కీల్లో రాజ రమేష్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కిమ్ముడు హరి, వైసీపీ నాయకులు కమిడి అశోక్, మండల పరిధిలో గల ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 4వ తేదీన ఓపెన్ కేటగిరిలో జిల్లాలో గల విభిన్న ప్రతిభావంతులకు అథ్లటిక్స్ పోటీలు

**పాడేరు, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రక్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారి అదేశములను అనుసరించి ఈ నెల3 వ తేదీ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సంధర్భ ముగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, అల్లూరి సీతారామరాజు జిల్లా వారు ఈ నెల 4 వ తేదీ న ఓపెన్ కేటగిరిలో జిల్లాలో గల విభిన్న ప్రతిభావంతులకు అథ్లటిక్స్ లో 50 మీ, ట్రై సైకిల్ పందెము , షాట్ పుట్ , చెస్ ,డిస్కు స్ త్రో (పురుషులకు & మహిళలకు) పోటీలు నిర్వ హించడం జరుగుతుందనీ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎ. జగన్మోహన రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా ఆసక్తి గల క్రీడాకారులు పాడేరు తలారిసింగి పాఠశాల వద్దకు 4వ తేదీ ఉదయం 09.00 గంటలకు హాజరు కావలసినదిగా అయన కోరారు.మరిన్ని వివరాల కోసం 6303193400, 9000274225. ఈ ఫోన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎ. జగన్మోహన రావు కోరారు.

## ఘన జీవామృతం తయారు చేస్తున్న వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు
### సేంద్రీయ పద్ధతిలో పంటలు పండిస్తున్న అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు

**చింతపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**



స్థానిక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సేంద్రీయ పద్ధతిలో పంటలు పండిస్తున్నారు. ఆదివారం పరిశోధన స్థానంలో సేంద్రియ ఎరువు ఘన జీవామృతం తయారు చేశారు. పాలిటెక్నిక్ క శాశాల రెండో ఏడాది విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు మూడో సెమిస్టర్ ప్రాక్టికల్స్ భాగంగా స్వయంగా పంటలు పండించాల్సివున్నది. ఈమేరకు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సేంద్రీయ పద్ధ తిలో కూరగాయల సాగు చేపడుతున్నారు. ఈమేరకు టీచింగ్ అసోసియేట్ కె. బాలాజీ నాయుడు పర్యవేక్షణలో పాలిటెక్నిక్ విద్యార్థులు కూరగాయల పంటకులకు అవసరమైన ఘన జీవామృతం, సీమాస్త్ర, కషాయం సిద్ధం చేశారు. ఈసందర్భంగా టీచింగ్ అసోసియేట్ మాట్లాడుతూ విద్యార్థులు ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయల సాగులో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. టామాటా దిగుబడు లు ప్రారంభమయ్యాయని, ఇతర కూరగాయాల దిగుబడులు మరో రెండు వారాల్లో అందుబాటులోకి వస్తాయన్నారు.

## చింతపల్లిలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది. ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**చింతపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, ఆశ కార్యకర్తలు ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఉద్యోగులు, ఆశ కార్యకర్తలు పాత బస్ స్టాండ్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎలు చ్కి మందులేదని, నివారణ ఒక్కటే మార్గం. అపరిచిత శృంగారానికి దూరంగా ఉండాలని ప్లకార్డులు ప్రదర్శి స్తూ నినాదాలు చేశారు.

## వంచులదుర్గం వాగు వద్ద రాకపోకలు సాగించేందుకు
# ఆదివాసీల అవస్థలు
### వంచులదుర్గం వాగు వద్ద బ్రిడ్జి నిర్మించాలి

**చింతపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**



మండలంలోని కుడుముసారి పంచాయతీ వంచులదుర్గం వాగువద్ద బ్రిడ్జీ నిర్మించాలని స్థానిక ఆదివాసీలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈమార్గంలో సుమారు పది గ్రామాల ఆదివాసీలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వర్షా కాలం వంచులదుర్గం వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో స్థానిక ఆదివాసీలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. స్థానిక ప్రజలు పలు మార్లు గత వైసీపీ ప్రభుత్వ పాలకుల దృష్టికి తీసుకొని వెళ్లినప్పటికీ ఏ ఒకరు పట్టించుకోలేదు. గత ఎమ్మెల్యే బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినప్పటికీ కార్యరూపం దాల్చడంలేదు. ఈమేరకు ప్రాంతీయ రవాణ కష్టాలను తీర్చేందుకు వంచులదుర్గం వాగు వద్ద బ్రిడ్జ్ నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో చర్యలు తీసుకోవాలని ఆదివాసీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకల్లో టిడిపి నాయకులు



**నక్కపల్లి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

రాష్ట్ర మాజీ మంత్రి ,భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సందర్భంగా నక్కపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి మండల సీనియర్ నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ( కేవీ ),దేవవరపు లోవరాజు తదితరులు ఉన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సమాయత్తం కండి
### మాజీ ఎంపీ పప్పల చలపతిరావు



**ఎలమంచిలి, డిసెంబర్, 01, ప్రభాతవార్త**

సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సమాయత్తం కావాలని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పిలుపు ఇచ్చారు. ఆదివారం నియోజవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పప్పల చలపతిరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని అన్నారు. ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని అన్నారు. సభ్యత నమోదు కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించుతూ, ప్రతి కార్యకర్తకు అండదండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని, ప్రతి కార్యకర్తకు సుస్థిరమైన స్థానం కల్పిస్తామని అన్నారు. నియోజవర్గం సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే పేరు పొందాలని తెలిపారు. సభ్యత్వ నమోదు ఆధారంగానే నియోజవర్గంలో నామినేటెడ్ పదవులు కానీ, స్థానిక సంస్థల్లో సీట్లు కానీ పంపిణీ జరుగుతుందని, సభ్యత్వ నమోదు విషయంలో ఎవరు అజాగ్రత్తగా ఉండొద్దని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు గ్రామస్థాయి నాయకులు మాకు కనీసం గౌరవం కూడా లేదని, ఎవరూ పట్టించుకోవట్లేదు అని తమ గోడును సమావేశంలో వినిపించారు. ప్రభుత్వం మనదైన ఇక్కడ ఆ దిశగా ఏమీ లేదని వారు నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి కార్యకర్తకి గ్రామ స్థాయి నాయకులకు సుస్థిరమైన స్థానం ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు గా పదవులు పొందిన ధూళి రంగనాయకులు, భీమరశెట్టి శ్రీనివాసరావు, డొక్కా నాగభూషణం , టిడిపి యాప్ లో బాగా పనిచేస్తున్న వారికి ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ఉపాధ్యక్షులు కులుకులూరి విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, గొర్లి నానాజీ, వసంతవాడ దిన్ బాబు, సీనియర్ నాయకులు మెరుగు బాబు నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఆడారి జానకి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సేనాపతి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జులు , యూనిట్ ఇన్చార్జులు, మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## రిస్కులో రెస్కో...!

### దారి తప్పిన సంస్థ

**చీపురుపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**

ఒకప్పుడు విద్యుత్ వెలుగులను విరజిల్లుతూ రాష్ట్రంలోనే కుప్పం తరువాత లాభాలు బాటలో నడిచే చీపురుపల్లి గ్రామీణ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఇసిఎస్) ప్రస్తుతం నష్టాల ఊబిలో ప్రమాదపు అంచుకు చేరుకోవడంతో రిస్కులో పడిన ఆర్ఇసిఎస్ సంస్థను కాపాడాలంటూ పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు పువ్వులు ఆరు కాయలు సామెత మాదిరిగా గడిచిన ఏడేళ్ళ వరకు నడిచిన ఈ సంస్థ నిర్వహణ లోపం పాలకుల నిర్లక్ష్యం కారణం కలిసి విద్యుత్ వెలుగులు పెంచాల్సిన ఆర్ఇసిఎస్ ప్రస్తుతం చీకటి కోణంలో ప్రయాణం చేస్తుంది. 1982లో ఏర్పాటైన ఆర్ఇసిఎస్ చీపురుపల్లి నియోజకవర్గ పరిదిలో గల చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాల్లో సుమారు 151 గ్రామాలకు ప్రస్తుతం విద్యుత్ కాంతులను అందజేస్తుంది నాలుగు మండలాల్లో గృహ వాణిజ్య ఇతర విద్యుత్ సర్వీసుల ద్వారా 72,114 కనెక్షన్ ఆర్ఇసిఎస్ పరిధిలో ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఇకి కాకుండా అదనంగా 9351 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ద్వారా రైతులను పంట భూములను సాగుకు వినియోగిస్తున్నారు. ఇదిలా ఉండగా 2021కి ముందు ఆర్ఇసిఎస్‌లో జరిగిన అక్రమాలపైన అప్పటి అధికార పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడంతో ఆర్ఇసిఎస్ ఐసెన్స్ పునరుద్దరణ అప్పటి ఏపిఈఆర్పీ అధికారులు పరిశీలన జరిపారు. చీపురుపల్లి ఆర్ఇసిఎస్‌లో అప్పటి వరకు జరుగుతున్న విద్యుత్ సౌర్యం అక్రమ టెండర్లు, అడ్డగోలు విద్యుత్ కనెక్షన్లు వాటి అనుమతులపైన అధికారులు పరిశీలించి జరిపారు. లోపాలను గుర్తించిన అధికారులు లైసెన్స్ పునరుద్దరణకు అనుమతులను అప్పట్లో ఇవ్వలేదు. నాటి నుంచి ఏపీఈపిడిసిలో విలీనం చేయుటకు అప్పటి ప్రభుత్వం బావించినప్పటికీ ఆర్ఇసిఎస్ పరిధిలోగల వినయోగదారులు ఎక్కువ శాతం మంది రపజలు ఈ విదానాన్ని వ్యతిరేకించారు. అయినప్పటికీ ఏపీఈపిడిసిఎల్‌నకు 2021 మార్చి నాటికి ఆర్ఈసిఎస్ బాద్యతలను అప్పగించారు. నాటి నుంచి ఆస్తుల బదలాయింపు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో సంస్థలో కీలకమైన కొన్ని ఉద్యోగాలు ఖాళీ అయినప్పటికీ భర్తీ చేయలేని దుస్థితి ఏర్పడింది. ఇటీవల అసెంబ్లీలో ఆర్ఇసిఎస్ పునరుద్దరణపై చర్చించడంతో ఈ ప్రాంత వాసులో ఆర్ఇసిఎస్‌పై పునరుద్దరణపైన ఆశలు చిగురిస్తున్నాయి. పాలకులు పూర్తిస్థాయిలో దృష్టి సారించి చీపురుపల్లి ఆర్ఇసిఎస్‌ను పునరుద్దరణ జరగడంతో పాటు ఎటువంటి అక్రమాలకు అవినీతికి తావులేని పాలకులు నియమించాలని పలువురు కోరుతున్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న గ్రామీణ పశువైద్య భవనం

**పాచిపెంట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



మండలంలో విశ్వనాథపురం గ్రామీణ పశువైద్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పశువైద్య సిబ్బంది భయాందోళన గురవుతున్నారు. ఈ పశువైద్య కేంద్రం భవనం దశాబ్దాల కాలం క్రితం పెంకులు పడిపోవడం వల్ల వర్షాలకు కారిపోవడం వల్ల వైద్య శిబిరం పూర్తిగా పాడైపోయినటు గ్రామస్తులు తెలిపారు. దశాబ్దాలు కాలం క్రితం నిర్మించిన ఈ పెంకు భవనం కాలం చెల్లడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయం గుప్పెట్లో పశువైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి విశ్వనాథపురం గ్రామీణ పశు వైద్య కేంద్రం నిధులు మంజూరు చేసే నూతన భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ పశువైద్య శిబిరానికి విశ్వనాథపురం గడివలస మంచాడవలస కూనం బందవలస తదితర గ్రామాల నుంచి మేకలు, గొర్రెలు, పశువులను చికిత్స కోసం రైతులు తీసుకెళ్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పశువైద్య శిబిరాన్ని మరమ్మతులు చేయించడమో, లేక పశువైద్య శిబిరాన్ని వేరోచోటికి మార్చడం చేయాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.

## అన్నదాతలో ఫెంగల్ తుఫాన్ ఆందోళన

**గరుగుబిల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



ఎన్నో ప్రయాసలకోర్చి పండిస్తున్న వరిపంటలు చేతికందుతున్న సమయంలో పెంగల్ తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షకాలం కారణంగా పలు గ్రామాల్లో కోసిన వరిపంట తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో వ్యయ్యప్రయాసలకోర్చి పండిస్తున్న పంటలు చేతికందే వరకు నమ్మకం ఉండటం లేదని రైతులు అంటున్నారు. అరుగాలాలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పండిస్తున్న వరి పంటలు చేతికందే సమయంలో అన్నదాతకు ఆందోళన తప్పడం లేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా కోసిన వరి పంటలు ఆరదాబాదరాగా కుప్పలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అదే విధంగా తుఫాన్ కారణంగా మండల పరిదిలోని ఆయా గ్రామాల్లో కోతలకు సిద్దంగా ఉన్న వరి పంటలను కోయలేని పరిస్థితి నెలకొంది. తుఫాన్ పూర్తిస్థాయిలో విడిచి పెడితే తప్ప వరి పంటలు కోయలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో పొలాలో వేసిన వరికుప్పలు లోపలకి నీరు వెళ్ళకుండా ఉండేలా టార్పాలిన్‌లను వేస్తున్నారు. ఇటీవ యంత్రాలతో వరి నూర్పులు చేపట్టిన రైతులు దాన్యం బస్తాలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. విక్రయించేందుకు ధాన్యం బస్తాలను సిద్దం చేసిన తరుణంలో తుఫాన్ కారణంగా పలువురు రైతులు ధాన్యంఉ మిల్లర్లకు తరలించగా మరికొంతమంది రైతులు ఇళ్లల్లోనే నిల్వ చేసి టార్పాలిన్‌లను వేశారు. ఏదిఏమైనప్పటికీ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు పండిస్తున్న రైతులకు పంట చేతికందే సమయంలో ఆందోళన తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సిద్దం చేసిన ధాన్యం బస్తాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మండల వ్యవసాయశాఖ అధికారి రేగిడి విజయభారతి తెలిపారు.

## కూటమి ప్రభుత్వం మోసపూర్తి ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

**కురుపాం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో సాధ్యం కాని హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి అన్నారు. ఆదివారం చినమేరంగిలో గల తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేశారన్నారు. సూపర్‌సిక్స్ అన్నారు అదెక్కడ కనిపించలేదన్నారు. అందులో ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ప్రజలకు దగా చేశారని ఆమె అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని విద్యుత్ ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం ప్రజలలో కల్పిస్తామన్నారు. బాబు వస్తే భవిష్యత్ గ్యారంటీ అనే నినాదంతో ఎన్నికలో ప్రచారం చేసి దానిని బాబు ష్యూరిటీ బాదుడు గ్యారంటీగా ప్రభుత్వం పని తీరుమారిందని ఆమె అన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం సామాన్యుడు కొనలేని పరిస్థితిలో రేట్లు బాదుడే బాదుడుగా పెరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇవన్నీ ముఖ్యమంత్రి పట్టకపోవడం శోచనీయమన్నారు. ఇదేకాకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై సెటైర్లు వేసి కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అభివృద్ధి దృష్టి సారించి పేద ప్రజలను అప్పుల పాలుకాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో కురుపాం ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, జియ్యమ్మవలస పత్తిగెడ్డ రిజర్వాయర్ మాజీ అధ్యఓఉడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వీర బాధలు గ్యారెంటీ...!.

### వైసీపీ అధ్యక్షుడు, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం, డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి**



ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన ష్యూరిటీ సంగతేమో గానీ ప్రజలకు వీర బాధలు మాత్రం గ్యారెంటీ అని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆక్షేపించారు. చంద్రబాబు విద్యుత్ ఒప్పందాలు ప్రజలకు శాపాలుగా మారాయని ఆయన విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ చంద్రబాబు పాలన వలన ప్రజలు ఆర్థిక భారం మోయాల్సి వస్తోందన్నారు. ఛార్జీలు పెంచబోమని ఎన్నికలకు ముందు చెప్పిన చంద్రబాబు తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కి నరకం చూపిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లో సుమారు పదిహేను వేల కోట్లకు ప్రజలపై భారం పడిందని వివరించారు. చంద్రబాబు ప్రభుత్వాన్ని విఫల ప్రభుత్వంగా చిన్న శ్రీను అభివర్ణించారు. వైసీపీ పాలనతో పోల్చి చూస్తే కూటమి పాలనలో స్కూలు ఫీజులు, కాలేజీ ఫీజులు కూడా పెరిగిపోయాయని విమర్శించారు. ఇంత దిగజారుడు ప్రభుత్వాన్ని తానెప్పుడూ చూడలేదని ఎద్దేవా చేశారు.

## గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**రామభద్రపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ వి.ప్రసాదరావు ఆదివారం పోలీస్‌స్టేషనో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బెల్ట్‌షాపులు నిర్వహించిన బహిరంగ ప్రదేశాలో మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికి గ్రామాలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణఖు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనం నడిపితే ప్రమాదం జరిగితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనసరిగా హెల్మెట్ ధరించాలని సిబుక్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయన తెఇపారు. మహిళలపై లైంగిక దాడులు చేసినా వారికై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇందులో భాగంగా సంలక్పం కార య్రక్రమం ద్వారా గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

## భక్తి శ్రద్దలతో భజనలు

**చీపురుపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సన్నిది లో కార్తీకమాసం చివరి రోజైన సందర్భంగా ఆదివారం అమ్మవారికి రవిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు ఆలయ కమిటీ, పురోహితులు జరిపించారు. అదేవిధంగా చీపురుపల్లి మండలం సంకుపాలెం గ్రామానికి చెందిన భజన బృందం వారిచే అమ్మవారికి భక్తి గీతాలాపన జరిపారు. అనంతరం అన్నదాన కార్యరకమం నిర్వహించి పలువురు భక్తులకు అన్న ప్రేసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, వైస్ ఛైర్మన్ నూరుకుమార్‌స్వామి, ఆలయ కమిటీ సభ్యుడు కంది శ్రీరాములు, శివాలయం డైరెక్టర్ ప్రభాత్‌కుమార్, ఆలయ సిబ్బంది =పాల్గొన్నారు

## పోలిప్యాడమికి ఏర్పాట్లు

**గరుగుబిల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ది గాంచిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించనున్న పోలిపాడ్యమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తోటపల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకామసం ముగిసిన అనంతరం పవిత్ర నాగావళి నది ఒడ్డున పోలిపాడ్యమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించం జరుగుతుందన్నారు. ఈ మేరకు పోలిపాడ్యమి సందర్భంగా నాగావళి నది ఒడ్డున యంత్రాలతో చదురు చేయించడం జరుగుతోందని తెలిపారు. డిసెంబర్ 1తేదీ అర్ధరాత్రి నుంచి తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు భక్తులు రానున్న నేపథ ంలో ఇందుకు తగిన ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈవో సూర్యనారాయణ వెల్లడించారు. తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి నాగావళి నది ఒడ్డు వరకు ప్రత్యేక విదు ్యత్ దీపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. పవిత్ర నాగావళి నదిలో భక్తులు అరటి తెప్పలపై దీపాలు వదులుకునేందుకు వీలుగా నది పరివాహక ప్రాంత పరిసరాలను శుభ్రం చేయించడం జరుగుతుందని తెలిపారు.

## ఆందోళనలో అన్నదాతలు

**పాచిపెంట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



పెంగల్ తుఫాన్ కారణంగా గత రాత్రి నుంచి ఎడతెరపిలేని వర్షాలు కారణంగా వరి వంగడాల రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. వరి పంటకోతలు సమయంలో తుఫాన్ వల్ల చేతికొచ్చిన పంటల నేలపాలవుతోందని రైతులు బిక్కుబిక్కు మంటున్నారు. గత రెండు రోజులుగా పడిన వర్షం బయటకి పోకుండా చినుకు చినుకు పడుతూ ఉండటం వల్ల ఆ నీరు వరి పంట ఉందా పొలాల్లో నిలిచిపోవడంతో వరిచేలు నేలకు పెరగడంతో వరి పంట పెట్టుబడులు రావేమోనని భయపడుతున్నారు. మండలంలో అదిక విస్తీర్ణంలో పంట ఉన్నప్పటికీ నీటి ఆదారం పొఆల్లో వరి వంగడాలు పంటను రైతు నాటారు.




## ప్రపంచ ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీ

**సాలూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

సాలూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రత్నకుమారి అలాగే ఐసిటిసి కౌన్సిలర్ కుసుమ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. మొదటగా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వైద్య సిబ్బందితో రా ్యలీగా బయలుదేరి వెలంపేట రామమందిరం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను సమాజంలో చులకనగా చూడకుండా గౌరవంగా కూడా చూడాలన్నారు. అలాగే ఎయిడ్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన జిసిసి భవనం

**మక్కువ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



మండలంలోని మార్కొండపుట్టిలో గల గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ భవనం శిథిలావస్థకు చేరింది. భవనం నిర్మాణం జరిగి చాలా ఏళ్ళు కావడంతో భవనం శ్లాబ్ మొత్తం పెచ్చులూడి ఊచలు మొత్తం బయటకు వేలాడుతున్నాయి. వర్షకాలంలో భవనం మొత్తం కారిపోవడంతో లోపల ఉంచిన సరుకులు కూడా పాడైన పరిస్థితి నెలకొంది. రేషన్ సరుకులు తీసుకోవడానికి వచ్చిన వినియోగదారులు కూడా ఎప్పుడు ఎవరిపైన ఏ పెచ్చు ఊడి పడుతోందనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి పాడుబడిన జిసిసి గోదామును నూతనంగా నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజుకు ఘన సత్కారం

**నెల్లిమర్ల,డిసెంబరు 1 ప్రభాతవార్త :**



ఏపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఘన సత్కారం జరిగింది. మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన బంగార్రాజును మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీల తరపున ఎంపీపీ అంబళ్ల సుధారాణి దుశ్శాలువ వేసి ,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ ఎ.రామకృష్ణరాజు, ఇఓ పిఆర్‌డి జి.శంకర్ జగన్నాదం, పరిపాలన అధికారి సుదర్శన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు

## షటిల్ బాడ్మింటన్‌లో ఎస్.ఐ గణేష్‌కు బహుమతులు

**నెల్లిమర్ల,డిసెంబరు 1 ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రం విజయనగరంలో జరిగిన పోలీస్ క్రీడల పోటీల్లో నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ షటిల్ బాడ్మింటన్ లో మంచి ప్రతిభ కనబరిచారు. సింగిల్స్ విభాగంలో ద్వితీయ బహుమతి, డబుల్స్ విభాగంలో తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ , జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ చేతుల మీదుగా బహుమతులును, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. బహుమతులు సాధించిన ఎస్ఐ గణేష్‌ను డిఎస్‌పి శ్రీనివాసరావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, సహచర ఎస్ఐలు, నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

## నదీ తీరాలు, శివాలయాల వద్ద విస్తృత బందోబస్తు

**విజయనగరం, డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :**

నేడు పోలి పాడ్యమి సందర్భంగా నదీత తీరాల వద్ద, శివాలయాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. కార్తీక మాసం చివరి రోజైన పోలిపాడ్యమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నదీ తీరాల్లో, శివాలయాలు వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ తెలిపారు. స్నానాలు ఆచరించే ప్రదేశాల్లో నీటిలో మునిగిపోకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ఈతగాళ్లను ఏర్పాటు చేయాన్నారు. శివాలయాలు, నదీ తీరాలో భక్తులు వస్తువులు దొంగతనాలకు గురికాకుండా పెట్రోలింగ్ నిర్వహించే విధంగా పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు. చైన్ స్నాచింగ్ జరగకుండా మఫ్టీలో పోలీసు సిబ్బంది నియమించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్‌జింద్ ఆదేశించారు. అదేవిధంగా ఎటువంటు అవాంఛనీయ సంఘటనలు, చైన్ స్నాచింగ్ జరగకుండా భద్రత ఏర్పాట్లను సంబందిత సిఐలు, డిఎస్పీలు పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## శ్రీ సూర్యపీఠం సన్నిదానంలో ఇరుముడి కార్యక్రమం

**పార్వతీపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



శ్రీసూర్యపీఠంలో మండల దక్ష పూర్తి చేసుకున్న శ్రీ అయ్యప్ప స్వామి దీక్షాపరులైన భక్తులచే ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి శ్రీ సూర్యపీఠం ముందు బాగాన గ సయోధ్య మైదానంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అస్థాన మంటపంలో ఇరుముడి కార్యక్రమం బాల బాస్కర ఋషి వాటికలో పూజా దీక్ష కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి ఆశీస్సులతో శ్రీ నాగేశ్వరి స్వామి గురుస్వామి, శ్రీ శంకర గురుస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. వై.సంతోష్‌స్వామి, రాగోలు శ్రీనివాసస్వామి, దీక్ష వనరు సమకూర్చగా అన్నదాన కార్యక్రమం స్వాములందరూ సమిష్టిగా నిర్వహించారు. అనంతరం శబరిమలేషుని దర్శనానికి యాత్రగా బయలుదేరారు.

## బీసీ బాలిక వసతి గృహంలో మెనూలో నిర్లక్ష్యం

**చీపురుపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



చీపురుపల్లిలో గల వెనుకబడిన బాలికల వసతి గృహంలో మధ్యాహ్న భోజన మెనూ అమలు చేయడంలో హాస్టల్ యాజమాన్యం సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని చీపురుపలి ్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల సూచనల మేరకు ఆదివారం నాడు స్థానికంగా బాఇక వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హాస్టల్స్ పర్యవేక్షణ లేకపోవడంతో పూర్తిగా నిర్లక్ష్యంతో అక్కడ గల సిబ్బంది వ్యవహారించే పరిస్థితి ఉందని తెలిపారు. ఆదివారం జరిపిన పర్యటనలో పలు సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు విసినిగిరి తెలిపారు. కూటమి ఎమ్మెల్యే కళావెంకట్రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కార మార్గం చూపే దిశగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య, శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### ఎపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు

**నెల్లిమర్ల,డిసెంబరు 1 ప్రభాతవార్త :**



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు వెళ్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ అంబళ్ల సుధారాణి అద్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా సానుకూల దృక్పధంతో అడుగులు ముందుకు వేయాలని అన్నారు. అధికారులు కూడా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులను గౌరవించాలని అన్నారు. సమస్యలు ఉంటే పరిష్కరించు కుందామని అన్నారు. ఈ సమావేశంలో శాఖల వారీగా జరిగిన సమీక్షలో పలు అంశాలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పధకం నిధులతో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు సర్పంచ్‌లు, ఎంపీటీల ప్రమేయం లేకుండా నిర్వహించడం పై వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. బొప్పడాం, సతివాడ, పారసాం, టెక్కలి గ్రామాల సర్పంచ్‌లు అంబళ్ల కిరణ్‌కుమార్ , రేవల్ల శ్రీనివాసరావు, గొలజాన నారాయణరావు, నేతేటి స్వామినాయుడు తదితరులు మాట్లాడుతూ సర ్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేసి పంపిస్తే వాటి నిర్వహణ పనులను వెండర్ రిజిస్ట్రేషన్ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడమేమిటని వారంతా ప్రశ్నించారు. తమకు కనీస గౌరవం కూడా ఇవ్వనపుడు తమకు సమావేశాలకు ఎందుకు పిలుస్తున్నారని వారంతా ప్రశ్నించారు. ఇప్పటికే బయటి వ్యక్తులకు అప్పగించిన పనులను రద్దు చేయాలని వారంతా పట్టుపట్టారు. ఇందుకు స్పందించిన ఎంపీపీ అంబళ్ల సుధారాణి మాట్లాడుతూ గౌరవ సభ్యుల డిమాండ్ మేరకు తీర్మానాన్ని చేసి ప్రభుత్వానికి నివేదించాలని ఎంపీడీఓ రామకృష్ణరాజు ను ఆదేశించారు. తీర్మానంపై ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చేంత వరకు పనులు గ్రామాల్లో జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ గురించి మాట్లాడుతూ దాన్యం కొనుగోలుకేంద్రాల్లో తాత్కాలిక ఉద్యోగుల నియామకాలను చేపట్టారని ఎవరి అనుమతితో చేపట్టారని వారు ప్రశ్నించారు. ఆ నియామకాలను పిఏసిఎస్ వారేచేపట్టారని ఎఓ పూర్ణిమ చెప్పడంతో పిఏసిఎస్ ప్రతినిధులతో చెప్పించాలని డిమాండ్‌చేశారు. పిఏసిఎస్ ప్రతినిధులకు సమావేశానికి ఆహ్వానం ఇవ్వలేదని ఎంపీడీఓ రామకృష్ణరాజు చెబుతూ ఇక పై సమావేశాలకు తప్పనిసరిగా పిలుస్తామని చెప్పారు. విద్యాశాఖ సమీక్షలో మదుపాడ సర్పంచ్ నల్లం అప్పారావు మాట్లాడుతూ ఎక్కువ పిల్లలు ఉన్న పాఠశాలల్లో తక్కువ ఉపాధ్యాయులు, తక్కువ పిల్లలు ఉన్న పాఠశాలల్లో ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్నప్పటికి ఎందుకు సర్దు బాటు చేయడం లేదని ప్రశ్నించారు ఇందుకు ఎంఇఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన నివేదికలను ఉన్నతాధికారులకు పంపించామని, సర్దుబాటు చేసే అధికారం తమ చేతుల్లో లేదని అన్నారు. మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు కలుగు జేసుకుని ఆ నివేదికలను తనకు ఇస్తే అమరావతి వెళ్లి పరిష్కారచర్యలు చేపడతానని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి, ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఇఓపిఆర్‌డిఓ జి.శంకర్ జగన్నాధం, కార్యాలయ పరిపాలన అధికారి సుదర్శన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామతీర్ధం సీతారాములకు ఎంఎల్‌సి చిరంజీవిరావు పూజలు

**నెల్లిమర్ల,డిసెంబరు 1 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి , శాసనమండలిలో ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు ఆదివారం ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు. సీతారాములను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ చరిత్ర ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్తానం అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అలాగే తొలిసారిగా ఎంఎల్‌సి హోదాలో రామతీర్ధం వచ్చిన వేపాడ చిరంజీవిరావును పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రవిశేఖర్‌తో పాటు పార్టీ నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, ఆల్తి శ్రీనివాసరావు, అట్టాడ శ్రీదర్ (బుజ్జి), తాడ్డి సత్యనారాయణ, కోటపాటి తిరుపతిరావు, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ క్రీడాకారులకు అబినందించిన మంత్రి, ఎంఎల్‌ఎ,ఎంపి

**నెల్లిమర్ల,డిసెంబరు 1 ప్రభాతవార్త :**



గోవాలోని మోప్సా ప్రాంతంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయిన జిల్లా క్రీడాకారులను రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంఎల్ఏ లోకం నాగమాధవి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు అభినందించారు. ఈ పోటీలకు 11 మంది హాజరు కాగా 7 గురు క్రీడాకారులు బంగారు పతకాలను సాధించి నేపాల్‌లో త్వరలో జరుగునున్న అంతర్జాతీయ స్తాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ క్రీడాకారులను మంత్రి శ్రీనివాస్‌తో పాటు ఎంఎల్ఎ, ఎంపీ అభినందించారు. అలాగే వీరికి శిక్షణ ఇచ్చిన సీతారామాంజనేయులును, కాళ్ల మహేష్‌ను కూడా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు ఎం.ఎం.నాయుడు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్

కొత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వసప గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల నేపథ్యంలో చేసిన ప్రతిష్టాత్మకమైన హామీల్లో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఒకటని ఆయన గుర్తు చేశారు. ఇచ్చినమాట, చేసిన వాగ్దానం నిలుపుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు వరుసలో ఉంటారని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. అనివార్య కారణాల వల్ల ఎవరైనా నెలనెలా పింఛన్ తీసుకోని యెడల మూడు నెలలకు ఒకసారి మొత్తం డబ్బులు తీసుకునే వెసులుబాటు కల్పించే నూతన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం ఎంతో సంతోషాన్ని కలిగించిన అంశంగా ఆయన పేర్కొన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్‌కు గ్రామస్తులు, స్థానిక తెదేపా నేతలు ఘన స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన పలువురు వృద్ధులకు, వితంతువులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపీడీఓ వి.నీరజ, మండల తెలుగుదేశం నేతలు సచివాలయ సిబ్బంది, తెదేపా మండల ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదు... అంటించుకునే వ్యాధి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త




ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని సక్రమమైన జీవనాన్ని సాగిస్తే ఎయిడ్స్ రాదని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. ఆదివారం జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో ఆమె న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో ఆమె న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా న్యాయ సహాయం అందించబడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాస్, న్యాయవాదులు బి.నారాయణరావు, యు.తిరుమలరావు, ఎస్.తిరుపతి, పూజారి వాసుదేవరావు, కె.మన్మధరావు, వై.వెంకటరావు, పల్లి వాసుదేవరావు, సిహెచ్.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీతంపేటలో ఎమ్మెల్యే పర్యటన

సీతంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోమవారం సీతంపేటలో పర్యటించనున్నట్లు ఐటీడీపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హిమరక పవన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి పదిన్నరకు ఏపీడీ (వెలుగు) కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12.3- గంటలకు హాస్టల్స్ పర్యవేక్షిస్తారని మధ్యాహ్నం 2.30 గంటలకు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సమావేశంలో పాల్గొంటారని స్పష్టం చేశారు.

## విద్యుత్ చార్జీలపై ప్రజలను దగా చేసిన చంద్రబాబు

ఆముదాలవలస, డిసెంబర్ 1 ప్రభాతవార్త



విద్యుత్ చార్జీలను పెంచబోమని ఎన్నికల ముందు అనిన సందర్భాల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే 15వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఇది ప్రజలను దగా చేయడం కాదా అని ఆముదాలవలస వైఎస్సార్ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. ఆముదావలసలో జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే దీపావళి కానుకగా ఒకసారి, ఇప్పుడు డిసెంబర్ 1నుంచి రెండోసారి కలిపి 15వేల 400 కోట్లు రూపాయల భారాన్ని ప్రజలపై చంద్రబాబు రుద్దారని, రెండు దపాలుగా కలిపి ఒక్కో యూనిట్‌పై అదనంగారూ.2.19 పైసలు పెరిగిందని రవికుమార్ అన్నారు. ఇప్పటికే అన్ని నిత్యావసర ధరలు పెంచుకుపోయిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు విద్యుత్ చార్జీలు ఇంత భారీగా పెంచడంతో సామాన్యుడిపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని రవికుమార్ అన్నారు. ఎన్నికల ముందు అనేక సభల్లో విద్యుత్ చార్జీలు పెంచబోమని బీరాలు పలికిన చంద్రబాబు ఇప్పుడు మాట మార్చడం ఆయన మార్క్ మోసానికి నిదర్శనమని, సూపర్‌సిక్స్‌ని అమలు చేయలేక రోజూ జగనన్నని తిట్టడమే లక్ష్యంగా చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారని ఇదంతా బాబు ష్యూరిటీ వీరబాదుడు గ్యారెంటీలా ఉందని చింతాడ రవికుమార్ వాపోయారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా ప్రచార విభాగ ఉపాధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, మున్సిపల్ వార్డు ఇన్‌చార్జ్ మామిడి రమేష్‌కుమార్, అన్నెపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో సంతబొమ్మాళి విద్యార్థి ప్రతిభ

సంతబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త




జే.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పదవ తరగతి విద్యార్థులు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంతబొమ్మాళి విద్యార్థి కె.వసంత్ చక్కని ప్రతిభ కనబర్చి 3వ స్థానం కైవసం చేసుకున్నాడు. అలాగే ర్యాంక్ పరంగా 6వ స్థానంలో నిలిచి రూ.5వేల నగదు బహుమతి గెలుచుకున్నాడని హెచ్‌ఎం బరాటం కామరాజు తెలిపారు. విద్యార్థికి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో విద్యార్థులకు మోడల్ పరీక్ష

### ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ఆముదాలవలస, డిసెంబర్ 1 ప్రభాతవార్త



పిఆర్‌టియు ఆముదాలవల ఆముదాల వలస ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మున్సిపల్ హైస్కూల్ లక్ష్మీనగర్ పాఠశాలలో నియోజకవర్గస్థాయి ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్షను ఆదివారం విద్యార్థులకు నిర్వహించారు. ఈ మోడల్ పరీక్షలను నియోజకవర్గ పరిధిలో ఉన్న బూర్జ, సరుబుజ్జిలి, ఆముదాలవలస రూరల్, అర్బన్, పొందూరు, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 502 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను పరీక్షించుకోవడం జరిగింది. ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్ష పిఆర్‌టియు ఆముదాలవలస ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించడమే కాకుండా ఈ మోడల్ పరీక్షలో మండలస్థాయిలో మొదటి బహుమతిగా 500 రూపాయలు, రెండవ బహుమతిగా 300 రూపాయలు, 3వ బహుమతిగా 200 రూపాయలు అందజేశారు. నియోజకవర్గస్థాయిలో మొదటి బహుమతి పొందిన విద్యార్థికి 3వేలు, రెండవ బహుమతి పొందిన విద్యార్థికి 2వేలు, 3వ బహుమతి పొందిన విద్యార్థికి వెయ్యి రూపాయలు నగదు బహుమతితో పాటు ఒక షీల్డ్ అందించారు. మోడల్ పరీక్షకు ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని వారి యొక్క ప్రతిభా పాటవాలను పరీక్షించుకున్నారు. ఈ మోడల్ పరీక్షలో మొదటి బహుమతి టి.అఖిల (ఆముదాలవలస గేట్ హైస్కూల్, రెండవ బహుమతి పి.నవీన్ మున్సిపల్ హైస్కూల్ లక్ష్మీనగర్, మూడవ బహుమతి బి.చరిష్మా మున్సిపల్ హైస్కూల్ లక్ష్మీనగర్‌లు పొందారు. ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్ష ఆముదాలవలస పిఆర్‌టియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పిఆర్‌టియు గౌరవ అధ్యక్షులు పప్పల రాజశేఖర్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్ బొడ్డేపల్లి గోపీచంద్, వద్దాది గోపీకృష్ణ, కంచరాపు రామకృష్ణ, బొడ్డేపల్లి గోపి, నరేంద్ర, అమ్మినాయుడు, పైడి అప్పలనాయుడు, సుధాకర్, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించి లక్ష్మీనగర్ హైస్కూల్‌లో అన్ని సౌకర్యాలు కల్పించిన హెచ్‌ఎం బొడ్డేపల్లి రామకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రణాళికతో చదివితే పోటీపరీక్షలలో విజయం సాధ్యం

సంతబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



చక్కని ప్రణాళికతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అన్నారు. బోరుభద్ర ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఎన్‌ఎంఎంఎస్ నమూనా గ్రాండ్ టెస్ట్‌ను హెచ్‌ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పిఆర్‌టియు నమూనా గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. పిఆర్‌టియు నాయకులు షన్ముఖరావు, లక్ష్మణరావు, తవిటిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయి ఎలా ఉందో తెలుసుకుని మెరుగుపర్చుకునే వీలుగా సంఘం తరపున గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు షన్ముఖరావు, కె.తవిటిరెడ్డి, కె.త్రినాధరావు, కె.రమణమ్మ, జగన్నాధరావు, నవీన్, జానకిరామ్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

### అప్రమత్తంగా ఉందాం... ఎయిడ్స్ అరికడదాం : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉందాం.. ఎయిడ్స్ అరికడదాం అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండటంతోనే మహమ్మారిని అంతం చేయగలమని, రక్తమార్పిడి సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎయిడ్స్‌పై జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎయిడ్స్ అపోహలు వద్దని చెప్పారు. రక్తపరీక్షలు చేసినప్పుడు వైద్య సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని అలాగే హెచ్‌ఐవి పాజిటివ్‌గా గుర్తించిన వారు తప్పనిసరిగా చికిత్స చేయించుకుంటూ మందులు తీసుకోవాలన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వ్యాధిగ్రస్తులకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అందులో భాగంగా ఈ ఏడాది హెచ్‌ఐవి పిల్లల్లో మరియు వ్యాధిగ్రస్తుల్లో మనోధైర్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్‌ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.మీనాక్షి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ కళ్యాణ్‌బాబుతో కలిసి అల్పాహారం స్వీకరించారు.

## విద్యుత్ చార్జీల పెంపుతో బాదుడే బాదుడు

ఇచ్ఛాపురం,డిసెంబర్ 1 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లో రెండుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై బాదుడుకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ట్రూఅప్ చార్జీల పేరుతో ధరలు పెంచారని అన్నారు. సూపర్‌సిక్స్ అమలుకు తూట్లు పొడుస్తూ ఎన్నికల్లో చార్జీలు పెంచనని మాట ఇచ్చి ప్రజల నెత్తిన భారం వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, నర్తు నరేంద్రయాదవ్, బలివాడ ప్రకాష్ పట్నాయక్, ఆర్.చిట్టిబాబు, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, సాలిన ఢిల్లీ, దువ్వు వివేకానందరెడ్డి, సుగ్గు ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్నాధం, నీలాపుఢిల్లీరావు, కారంగి మోహనరావు, పిలక సంతు, దక్కత లోకనాధం, కాళ్ల సత్యం, కాళ్ల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల వ్యవధిలో 21 మద్యం కేసులు

ఇచ్ఛాపురం,డిసెంబర్ 1 ప్రభాతవార్త

నవంబర్ నెలలో స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 21 మద్యం కేసులు నమోదు చేసినట్లు సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. 21 మందిని అరెస్ట్ చేసి 134 మద్యం సీసాలు, 97 ఒరిస్సా బీరు సీసాలను, మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. మద్యం షాపుల వద్ద అధిక ధరలకు మద్యం విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు.

## పార్టీలకతీతంగా అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి సాకారం

కొత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



కొత్తూరు మండలం వసప గ్రామానికి చెందిన వలురౌతు త్రినాధరావు కుమారుడు వలురౌతు త్రినాధరావు కుమారుడు వలురౌతు తిరుపతిరావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శనివారం రూ.3,08,173 రూపాయలను పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి వైద్యపరంగా సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధులు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ మండల తెలుగుదేశం నేతల సమక్షంలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రూ.3,08,173లను అందజేశారు. అనంతరం బాధిత కటుంబం వలురౌతు తిరుపతిరావు కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి మండల నాయకులు అగతముడి బైరాగినాయుడు, మాతల గాంధీ,అగతముడి మాధవరావు, నాగల్ల అప్పన్న, కొయిలాపు సంజీవరావు, తెదేపా నేతలు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఎంపీడీఓ వి.నీరజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక కృషి : మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని, విడతల వారీగా అందరి సమస్యలు పరిష్కరిస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని మరికొద్ది రోజులు మీకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చుతామని అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలకు సంబంధించిన విషయాలు అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే విడతల వారీగా పరిష్కరిస్తానని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, టీడీపీ నాయకులు రాంకుమార్, తంగుడు సునీల్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలు ఎక్కువ శాతం అనర్హులే

కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హుల కంటే అనర్హులకే ఎక్కువ శాతం అందుతున్నాయని మాజీ సైనిక అధికారి, బిజేపీ జిల్లా సైనిక్ సెల్ కన్వీనర్ కెప్టెన్ మెట్ట మన్మధరావు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఓటు బ్యాంక్ కాపాడుకోవడానికి వివిధ రాజకీయ పార్టీలు అర్హత లేనప్పటికి కొంత మందికి పింఛన్, రేషన్, తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నారని దీంతో నిజమైన అర్హులకు అందకపోవడమే కాక, ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని, దీనిపై ఉన్నత స్థాయి అధికారులతో గ్రామాల్లో పూర్తిస్థాయి విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయని ఆయన తెలిపారు. పెద్దపెద్ద కుటుంబాలకు అర్హత లేకపోయినా రేషన్ అందించడం వల్ల వారు రేషన్‌ను అమ్మడంతో రేషన్ బియ్యం బయటకు వస్తుందని, ఇదే రేషన్ మాఫియాగా మారుతుందన్నారు. కోటబొమ్మాళి మండలంలో ప్రతి పంచాయతీలోను బోగస్ రేషన్‌కార్డులు, అనర్హులైన వారికి వికలాంగ, వృద్ధాప్య ఒంటరి మహిళ పింఛనులు అందుతున్నాయని ఈ విషయం ఇటీవల దంత గ్రామంలో బయట పడిందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందించాలని ఆయన కోరారు.



# శ్రీకాకుళం వార్త

## ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్ష విజేతలు వీరే

కంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



పిఆర్‌టియు సోంపేట, కంచిలి మండల శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్షల్లో విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి జుత్తు తిరుమల (ఎర్రముక్కాం) సాధించగా రూ.3,016లు, షీల్డ్, సర్టిఫికేట్ అందజేశారు. అలాగే ద్వితీయ బహుమతి టి.ఉమామాధురి (డీజీపురం) కైవసం చేసుకోగా రూ.2016లు, షీల్డ్, సర్టిఫికేట్ అందజేశారు. తృతీయ బహుమతి చందు (బొరివంక) సాధించగా రూ.1016, షీల్డ్, సర్టిఫికేట్ అందజేశారు. ప్రోత్సాహక బహుమతులను టి.అంకిత్ (ఆర్.బెలగాం), ఎ.కావ్యశ్రీ (ఆర్.బెలగాం), బి.పవన్‌కుమార్ (బొరివంక), ఆయుష్ (సోంపేట), హాసిని (గోకర్ణపురం), రిషీ (బొరివంక), వినయ్ (బొరివంక)లకు అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు సహకరించిన సోంపేట, కంచిలి, కవిటి మండలాల ఉపాధ్యాయులకు, మహిళా ఉపాధ్యాయినులు మాధవి బెహరా, కృష్ణవేణి, సత్యవతిలకు పిఆర్‌టియు సోంపేట, కంచిలి మండలాల శాఖల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## బాబు ష్యూరిటీ... వీరబాదుడు గ్యారెంటీ

రేగిడి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



బాబు ష్యూరిటీ వీరబాదుడు గ్యారెంటీ అని రాజాం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు కరెంట్ చార్జీలు పెంచనని ప్రజలకు వాగ్దానం చేసి, ఆ హామీని తుంగలోకి తొక్కిన చంద్రబాబు నెలలో వరుసగా రెండుసార్లు ట్రూఅప్ చార్జీలు పెంచడం జరిగిందని ఈ ఆరు నెలల్లో రూ.15,485.36 కోట్ల భారం వేశారని ప్రజలను మోసం చేయడంలో బాబు బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. అధికారం చేపట్టగానే బాధుడే బాదుడు మొదలు టీడీపీ కూటమి ప్రభుత్వ విఫల ప్రభుత్వం అని అన్నారు. సూపర్‌సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి తన మార్క్ నయవంచనతో తానిచ్చిన హామీలకు తూట్లు పొడుస్తూ మరోసారి ఆంధ్రప్రదేశ్‌ల నడ్డి విరిచారని అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన బాబు చెప్పిన ష్యూరిటీ ఏమో గానీ ఆంధ్ర ప్రజలకు బాదుడు గ్యారంటీ అన్నట్లుగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి తయారైందని అన్నారు.

## గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు

### ఘాటుగా బూర్జ మండల సమావేశం : ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ, డిసెంబర్ 1 ప్రభాతవార్త



గ్రామాల్లో బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం విక్రయించిన వారిపై పీడీ చట్టం ప్రకారం వారిపై కఠినమైన శిక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ హెచ్చరించారు. వీరికి 6 నెలలు బెయిల్ రాదన్నారు. ఆదివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కర్నేన దీప అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో సభ్యులు ప్రశ్నించిన సమస్యలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆయన నిలదీశారు. ముందుగా గైర్హాజరైన సంబంధిత శాఖల అధికారుల తీరుపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల కోసం పని చేయని అధికారులు, సిబ్బంది తమకు అవసరం లేదని మీకు నచ్చిన ప్రాంతాలకు వెళ్లిపోవచ్చని ఆయన హెచ్చరించారు.



ఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీఓ సమావేశానికి హాజరు కాకపోవడంతో ఆయన స్థానంలో ఈసీ నారాయణమూర్తికి ఏపీఓగా బాధ్యతలు అప్పగించాలని ఎంపీడీఓ తిరుపతిరావుకు ఆదేశించారు. ప్రతి పల్లెకు సీసీ రోడ్లు, కాలువలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ ఏఈ మణికుమార్‌కు ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలకు రోడ్డు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కళింగపట్నం నుంచి శ్రీకాకుళం మీదుగా పార్వతీపురం వరకు త్వరితగతిన డబల్‌రోడ్డు నిర్మాణాలు చేపట్టనున్నట్లు అని చెప్పారు. కోమనపల్లి నుంచి మదనాపురం వరకు సీఎస్పీ రోడ్డు నుంచి అయ్యవారిపేట వరకు, గుత్తవల్లి లాభం, మామిడివలస కాకనయం బూర్జ వంటి ఆర్‌అండ్‌బి రోడ్లు కూడా మంజూరైనట్లు ఆర్‌అండ్‌బి జేఈ ఆంజనేయులు నాయక్ తెలిపారు. గృహనిర్మాణ శాఖ కొరికాన లక్ష్మీనారాయణతో గృహ నిర్మాణాలపై చర్చించారు. గతంలో మంజూరై నిర్మాణాలు చేపట్టకుండా మండలంలో 464 గృహాలు ఉన్నాయని ఏఈ తెలిపారు. మార్చి 31వ తేదీ లోగా నిర్మాణాలు పూర్తి చేయకపోతే వాటిని రద్దు చేసి ఆస్థానంలో వేరొకరికి మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఈ నెల 28వ తేదీలోగాపెన్షన్లు, రేషన్‌కార్డులు కోసం ధరఖాస్తులు చేసుకోవాలని రవికుమార్ సూచించారు. సభ్యులు కూడా గ్రామాల్లోకి వెళ్లి గృహాలు రేషన్‌కార్డులు, పింఛన్లు కోసం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బూర్జ కోఆపరేటివ్ సొసైటీ వైసీపీపాలనలో అస్తవ్యస్తంగా తయారైందని వాటని గాడిలో పెట్టేందుకు 51 చట్టం అమలు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండల పరిషత్ సమావేశంలో తీర్మానం చేయాలని ఎంపీపీకి సూచించారు. రైతులకు సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన బూర్జ సహకార సంస్థ రైతులను దోచుకోవడం దారుణమన్నారు. సొసైటీ పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహించారు. రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలని ఏఓ శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే ఆదేశించారు. వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైందని సభ్యులు మజ్జి ద్రోణగిరి, హనుమంతు గోపి, తదితరులు ఏఓను నిలదీశారు. తక్షణమే జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులు వారికి నచ్చిన మిల్లులో ధాన్యాన్ని అమ్మకాలు చేస్తారని వాటని అధికారులు ట్యాగ్ పేరుతో ఆడుకోవడం కరెక్ట్ కాదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కర్నేన దీప, స్టేట్ డైరెక్టర్ అనేపు రామకృష్ణంనాయుడు, జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమనాయుడు, నాగేశ్వరరావు, ఎంపీడీఓ తిరుపతిరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదు

జలుమూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి సిహెచ్.వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించి మానవహారంతో ప్రజలకు ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు నివారణ ఒక్కటే మార్గం. దోమకాటు వలన ఎయిడ్స్ వ్యాధి రాదు అందరికీ ఆరోగ్యం, ఎయిడ్స్‌కి వ్యతిరేకంగా ఐక్యం. ఎయిడ్స్ రహిత ప్రపంచం కోసం నిలబడండి, ఇప్పుడే చర్యలు తీసుకోండి, ఎయిడ్స్‌ను అంతం చేయండి. ఈ కార్యక్రమం హెచ్‌ఎస్ చినరాజులు ఆధ్వర్యంలో జరిపారు. వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, కేజీబీవీ విద్యార్థునులు పాల్గొన్నారు.



# పోలి పాడ్యమి విశిష్టత

పోలి పాడ్యమి.. కార్తీక అమావాస్య మర్నాడు వచ్చే రోజుని పోలి పాడ్యమి అంటారు. ఈ రోజు నుండి మార్గశిర మాసం ప్రారంభం అవుతుంది. కార్తీక మాసం శివుడిని పూజిస్తే.. మార్గశిర మాసంలో విషుమూర్తిని పూజిస్తారు. పోలి పాడ్యమి రోజున మహిళలు, యువ తులు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి.. నీటి కొలనులు, చెరువులు, నదుల్లో పసుపు కుంకుమలతో వదులుతారు. ఇలా ఎందుకు చేస్తారు ? దాని వల్ల కలిగే ఫలితాలేంటో తెలుసుకుందాం.

కార్తీక మాసం పూర్తికాగానే గుర్తొచ్చే కథ పోలి స్వర్గం. ఇంతకీ ఆవిడ ఎవరు ? ఎందుకు పూజిస్తారు ? అంటే ఆసక్తికరమైన కథలు చెప్తుంటారు. ఇది అసలు సిసలైన తెలుగువారి ఆచారం. ఒక ఊరిలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కొడుకులు, కోడళ్లు ఉండేవారు. అందరిలోకెల్లా చిన్నాకోడలైన పోలి అనే మహిళకు చిన్ననాటి నుండి పూజలన్నా, వ్రతాలన్నా ఆసక్తి. కానీ.. ఆమె చూస్తే అత్తగారికి కంటగింపుగా ఉండేది. పూజలు చేయడంలో తనను మించి భక్తురాలు లేరని, ఆచారాలను పాటించే హక్కు తనకే ఉందన్న అహంభావాన్ని కలిగి ఉండేది. కార్తీక మాసంలో చిన్నకోడలు మినహా.. మిగతా కోడళ్లను కూడా తీసుకుని నదికి బయల్దేరేది. అక్కడ కోడళ్లతో కలిసి నదీ స్నానం చేసి.. దీపాలు వెలిగించి ఇంటికి వచ్చేది. తాను దీపం పెట్టి వచ్చేలోగా చిన్నకోడలు తనకంటే ముందుగా దీపారాధన చేస్తుందేమోనని ఇంట్లో ఉండే పూజా సామానులన్నింటినీ వెంట తీసుకెళ్లేది అత్తగారు. కానీ పోలి దీపం పెట్టకుండా చేసిన ప్రయత్నాలు మాత్రం ఫలించలేదు. పెరటులోని పత్తి చెట్టు నుండి పత్తిని తీసి.. దానితో ఒత్తిని చేసేది పోలి. కవ్వానికి ఉన్న వెన్నను ఆ ఒత్తికి రాసి దీపం వెలిగించేది. ఆ దీపం ఎవరికీ కనిపించకుండా దానిపై ఓ బుట్టను బోర్లించేది. కార్తీక మాసమంతా ఇలా నిర్విఘ్నంగా దీపాలు వెలిగించింది పోలి. ఆఖరిరోజైన అమావాస్య రానే వచ్చింది. ఆరోజు నదీస్నానం చేసి.. దీపారాధన చేసేందుకు బయల్దేరింది అత్తగారు. వెళ్తూ వెళ్తూ పోలికి ఎక్కడలేని పనులన్నీ అప్పజెప్పి.. దీపాలు పెట్టే తీరిక లేకుండా చేసింది. కానీ పోలి ఎప్పటిలాగే ఇంటిపనులన్నీ ముగించుకుని దీపాన్ని వెలిగించింది. భారతదేశంలో భక్తులు అత్యధికంగా సందర్శించే ఆలయాలు ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిర్మలమైన భక్తితో అందుబాటులో ఉన్న పూజా సామాగ్రితో తనను పూజించిన పోలి భక్తికి మెచ్చి పుష్పక విమానాన్ని పంపుతారు దేవతలు. ఊరిజనమంతా చూస్తుండగానే పోలి స్వర్గానికి వెళ్లేందుకు ఆ విమానంలో ఎక్కుతుంది. తనకంటే ముందు పోలి స్వర్గానికి వెళ్లడం సహించలేని అహంకారి అత్తగారు.. పోలి కాలు పట్టుకుని కిందికి లాగుతుంది. మిగతా నలుగురు కోడళ్లు ఒకరి కాలు ఒకరు పట్టుకుంటారు. ఆగ్రహించిన దేవతలు పోలితో వారికి పోలిక లేదంటూ కిందికి నెట్టేస్తారు. పోలమ్మ స్వర్గానికి చేరుకుంటుంది. అందుకే మార్గశిర పాడ్యమి నాడు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి..పోలిని స్వర్గానికి పంపుతూ నీటిలో వదులుతారు. అలాగే తమకు పసుపు కుంకుమలు ఇవ్వాలని, తమకీ స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుకుంటారు. ఇదీ పోలిపాడ్యమి వెనుక ఉన్న నిజమైన కథ.





# పనస తొనలతో లక్షల్లో వ్యాపారం..

**పెళ్లి, పిల్లలు మహిళ కెరీర్‌కు ఆటంకాలుగా మారతాయనుకుంటారు చాలామంది. కానీ మనసు నిండా తపన, సాధించాలన్న పట్టుదల ఉంటే ఏ శక్తి మహిళలు విజయం సాధించకుండా ఆపలేదని నిరూపించారు 57 ఏళ్ల రాణి పన్ని బాగా చదువుకోవాలి.. వ్యాపారం ప్రారంభించాలనుకున్న ఆమె కలలకు పెళ్లితో ఓ బ్రేక్ పడింది.. పాప పుట్టాక తన ఆలోచనను మరికొన్నాళ్లు వాయిదా వేసింది.** ప్రతిదానికి ఓ సమయం, సందర్భం అంటూ నమ్మిన ఆమె.. పాప కాస్త పెద్దవై, కుటుంబ బాధ్యతలన్నీ తీరిపోయాక వ్యాపారంలోకి అడుగు పెట్టింది. చిన్నతనంలో తానెంతో ఇష్టపడిన పనస పండ్లతోనే విభిన్న ఉత్పత్తులు తయారుచేస్తూ లక్షలు ఆర్జిస్తోంది. ఆమె స్ఫూర్తిదాయక వ్యాపార ప్రయాణం ఎలా సాగిందో మనమూ తెలుసుకుందాం..

**ఆ చిప్స్ ఎంతో టేస్ట్ !......**రాణిది కేరళలోని ఇడుక్కి, ఆమెది వ్యవసాయాధారిత కుటుంబం తన ఇంటి వెనకాల ఉన్న ఐదెకరాల పొలంలో యాలకుల పంట పండించేవారు ఆమె తల్లిదండ్రులు. ఇదే పొలంలో మధ్యమధ్యలో పనస చెట్లను కూడా పెంచేవారు. అయితే ఒక్కో చెట్టుకు పదుల సంఖ్యలో కాయలు వాటిని మార్కెట్లో అమ్మగా మిగిలిన కాయల్ని వృథాగా పడేసేవారు. అప్పుడు వాటి విలువ ఆమెకు తెలియలేదు. కానీ ఈ పండ్లతో తన తల్లి తయారుచేసే స్నాక్స్ మాత్రం చిన్నప్పుడు. లొట్టలేసుకొని మరీ తినేదన్నని చెబుతోంది రాణి.స్కూల్ నుంచి ఇంటికొచ్చేసరికి మా అమ్మ పనస పండ్లతో కుంబిలప్పం, ఇతర ప్రత్యేక వంటకాలు, స్నాక్స్ తయారుచేసి పెట్టేది. ఇక వీటితో తయారుచేసిన చిప్స్ ఎంతో రుచిగా ఉండేవి. ఇలా అమ్మ చేసిన వంటకాలు రుచి చూశాకే.. పనసతో ఇన్ని వెరైటీలు చేసిన విషయం నాకు అర్థమైంది. ఆసక్తితో కొన్ని పనస స్నాక్స్ వంటకాలు అమ్మ దగ్గర్నుంచి నేర్చుకున్నా" అంటూ చెప్పుకొచ్చింది

**ఆ ప్రోగ్రామ్‌తో ఆలోచన !...** అయితే ఉన్నత చదువులు చదివి... వ్యాపారం ప్రారంభించాలనేది రాణి కెరీర్ లక్ష్యం, కానీ డిగ్రీలో ఉండగానే తనకు పెళ్లి చేయడంతో చదువు మధ్యలోనే ఆపేయాల్సి వచ్చిందామె. ఆపై వ్యాపార ఆలోచన మూలన పడింది. ఇక పాప పుట్టాక ఇంటి పనులు, పాప బాధ్యతలతోనే సమయం సరిపోయేదామెకు. ఇంత ప్రస్తుతం ఉన్నా వ్యాపార ఆలోచన మాత్రం పూర్తిగా పక్కన పెట్టేయలేదామె. పాప కాస్త ఎదిగి స్కూలుకెళ్లే వయసొచ్చాక.. ఇంటి బాధ్యతలన్నీ గాడిన పడ్డాక దృష్టి పెట్టింది రాణి. ఈ ఏర్పాటునే ఓసారి, మహిళా సాధికారత కోసం కేరళ ప్రభుత్వం నిర్వహించే 'కుటుంబ శ్రీ' అనే కార్యక్రమానికి హాజరైందామె. పెద్దయ్యాక వ్యాపార రంగంలోనే స్థిరపడాలనుకున్నా.. కానీ ఏ వ్యాపారం చేయాలో నాకు స్పష్టత లేదు. కుటుంబ శ్రీ హాజరైయ్యాకే ఈ విషయంలో స్పష్టత వచ్చింది. ఆసక్తి



ఉన్న వ్యాపార ఎంపిక ఇప్పుడే ఇందులో రాణించడం సులువవుతుందని, అప్పుడే విజయం సాధించగలమని ఈ వర్క్ షాప్‌లో నిపుణులు సూచించారు. దాంతో నాకు మా పెరట్లో పండే పనస పండ్లే గుర్తొచ్చాయి. దీనికి తోడు ఇంట్లో ఫుడ్ డ్రయర్/చిప్స్ తయారుచేసే మెషీన్ కూడా ఉంది. ఈ కోరికనే పనస పండ్లతో చిప్స్ తయారుచేస్తే ప్రారంభించాలనుకున్నా.. వర్క్‌షాప్‌లో నిపుణులు ఇచ్చిన వ్యాపార మెలకువలు, నైపుణ్యాలు ఒంటబట్టించుకున్నా. ఈ స్కిల్స్ లోనే 2017లో 'ఈడెన్ జాకూట్ ప్రొడక్ట్స్' పేరుతో వ్యాపారం ప్రారంభించా.' అంటోంది రాణి.

**ఎన్నెన్నో ఉత్పత్తులు .....** మొదట తన ఇంటి పక్కన ఉండే షెడ్డులో పనస చిప్స్ తయారుచేయడం ప్రారంభించింది. రాణి ఈ ప్రొడక్ట్‌కి తన కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి మంచి స్పందన రావడంతో మరిన్ని ఉత్పత్తులు తయారుచేయాలనుకుందామె. ఈ కోరికనే పనస తొనలతో ఒరుగులు, పొడి, వాటి గింజల్ని ఎండబెట్టడం, వాటినీ పొడిచేయడం, ఎక్కువ కాలం నిల్వ ఉండేలా పనస గుజ్జు, పనస తానల ముక్కలు.. ఇలా ఒక్కో ఉత్పత్తి ఉత్పత్తులకు పరిచయం చేస్తూ ముందుకు సాగింది రాణి. ఇలా ఈ ఉత్పత్తులను నేరుగా వంటకాల్లో భాగం చేసుకోవచ్చు.'ఒకప్పుడు పనస పండ్లను ఎలా ఉపయోగించుకోవాలో తెలియక వృథా చేసేవాళ్లం. కానీ అవే ఇప్పుడు లక్షలు సంపాదించి పెడుతున్నాయి. మా పెరట్లో పండే పనస పండ్లతో పాటు ఇక్కడి రైతుల దగ్గర్నుంచీ వీటిని కొనుగోలు చేస్తున్నాను. ప్రస్తుతం నా వ్యాపారంలో స్థానిక మహిళల్ని భాగం చేశాను. ఇలా మా వద్ద 10 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. మేము తయారు చేసే వస్తువులను ఇక్కడి సూపర్ మార్కెట్లలో, స్థానిక స్టోర్లలో అందుబాటులో ఉంచాము. అయితే త్వరలోనే వెబ్‌సైట్‌నూ ప్రారంభించబోతున్నా. ఆపై ఆన్‌లైన్‌లో మా ఉత్పత్తులను విక్రయిస్తా.. అంటోన్న రాణి తన వ్యాపారంలో ప్రస్తుతం సుమారు రూ.8 లక్షల ఆదాయాన్ని ఆర్జిస్తోంది.

**పనిలోనే ఆనందం!.** తపన, పట్టుదలతో వ్యాపారంలో రాణిస్తున్న రాణి..తనకు పనిలోనే ఆనందం దొరుకు తుందని, ఇదే ఇంటినికెరీర్ని సమన్వయం చేసుకునే శక్తినిస్తుందని అంటోంది. మాది వ్యవసాయాధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచే నేను కష్టపడి పనిచేసేదాన్ని. ఉదయం 5 గంటలకే నిద్ర లేచి అమ్మకు ఇంటి పనుల్లో సహాయం చేసి స్కూలుకు వెళ్లేదాన్ని. ఇలా పనుల్ని సమన్వయం చేసుకోవడం నాకు చిన్నతనం నుంచే అలవడింది. చేసిన పనిలోనే ఒక ఆనందం నచ్చుతుంది. ఇదే ఎలాంటి ఒత్తిళ్ల మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఇప్పటివకీ మహిళలంటే సమాజంలో ఒక రకమైన చిన్న చూపు ఉంది. వ్యాపారం చేస్తామంటే నీ వల్ల అవుతుందా? అని నిరుత్సా పరిచే వారే ఎక్కువ మంది ఉన్నారు. అలాంటి వాళ్లకు కనువిప్పు కలిగేలా చేయాలంటే. కష్టపడి పనిచేయమొక్కటే మార్గం! అంటూ ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతోంది రాణి. మరోవైపు తోటి మమిళల్నీ తమకు నచ్చిన రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తోన్న ఆమె.. గతంలో 'కర్షక శ్రీ' అవార్డు కూడా అందుకుంది.

## పల్లీల పకోడి



ఒక కప్పు, బియ్యపు పిండి: పావు కప్పు, శనగపిండి: పావుకప్పు, కారం: ఒక టీస్పూన్, చాట్ మసాలా: అర టీస్పూన్, గరం మసాలా: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, నిమ్మరసం: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ఒక గిన్నెలో పల్లీలు, బియ్యపు పిండి, శనగ పిండి, కారం, చాట్ మసాలా, గరం మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుని పల్లీలకు పిండి బాగా పట్టేలా గట్టిగానే కలుపుకోవాలి.

స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండితో ఉన్న పల్లీలను విడివిడిగా వేస్తూ దోరగా కాల్చుకుంటే కరకరలాడే పల్లీల పకోడి సిద్ధం.

# దంతాలకు షుగర్

**ముఖ నిర్మాణంలో దంతాలు కీలకం. ఆహారం నమలడానికి మాత్రమే కాకుండా**

దంతాలు మనిషి ఆరోగ్య నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చాలామందికి తెలియదు. పంటినొప్పి వస్తే కనీసం మంచినీరు కూడా తాగలేని పరిస్థితి తలెత్తుతుంది. అయితే, దంత సమస్యలను నిరక్ష్యం చేస్తే అవి మన ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఇక కొన్ని రకాలైన వ్యాధులు శరీరంతోపాటు మన దంతాలపైనా దుష్ప్రభావం చూపు తాయి. వాటిలో ముఖ్యమైంది మధు మేహం. మామూలుగా అయితే డయాబెటిస్ కిడ్నీలు, గుండె తదితర అవయవాలపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తుంటారు. అలాంటిది డయాబెటిస్ దంతాలపై ఎలా ప్రభావం చూపుతుంది? దానివల్ల తలెత్తే ఇతర అనారోగ్య సమస్యల గురించి తెలుసుకుందాం.

దంతాలకు షుగర్ ఎటాక్ ముఖ నిర్మాణంలో దంతాలు కీలకం. ఆహారం నమలడానికి మాత్రమే కాకుండా దంతాలు మనిషి ఆరోగ్య నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చాలామందికి తెలియదు. పంటినొప్పి వస్తే కనీసం మంచినీరు కూడా తాగలేని పరిస్థితి తలెత్తుతుంది. అయితే, దంత సమస్యలను నిరక్ష్యం చేస్తే అవి మన ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. మధుమేహం జీవనశైలి వ్యాధి. రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోవడమే డయాబెటిస్. అయితే మధుమేహం అదుపులో లేకపోతే అది రోగి శరీరంలోని వివిధ అవయవాలపై ప్రభావం చూపుతుంది. వీటిలో దంతాలు కూడా ఉండటం గమనార్హం. షుగర్ వల్ల దంతాలు ప్రత్యక్షంగా దెబ్బతినవు. చిగుళ్ల వ్యాధులు అధికంగా వస్తాయి. చిగుళ్లలో ఇన్ఫెక్షన్ ఏర్పడి అవి వాపునకు గురవుతాయి. దీన్ని నిరక్ష్యం చేస్తే చిగుళ్లలో ఇన్ఫెక్షన్ పెరిగిపోయి దంతాల చుట్టూ ఉండే దవడ ఎముక క్రమంగా కోతకు లోనవుతుంది. దవడ ఎముక విరిగిపోవడం వల్ల దంతాలు వదులైపోతాయి. కొన్ని రోజుల తర్వాత ఊడిపోతాయి.

ఏ రకమైనా ముప్పు తప్పదుసాధారణంగా డయాబెటిస్ టైప్1, టైప్2 అని రెండు రకాలు. టైప్1 డయాబెటిస్ రోగుల్లో జన్యుపరంగానే ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. టైప్1 జువెనైల్ డయాబెటిస్ (బాల్యంలోనే మధుమేహం) రోగుల్లో 20 ఏళ్ల లోపే మోలార్ (నమిలే) దంతాలు ఊగిపోతాయి. అంటే ఎవరిలోనైనా నాలుగు మోలార్ దంతాలు వదులైతే వారిని టైప్1 డయాబెటిస్ రోగులుగా పరిగణిస్తారు. ఇక టైప్2 రోగుల్లో ఇన్సులిన్ ఉత్పత్తి బాగానే ఉన్నప్పటికీ అది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించలేదు.

## చెలి చిట్కా

◆ ఉదయాన్నే అరటిపండు తినుట వలన సుఖ విరోచనం అవుతుంది.

◆ అరటి పండుగుజ్జు పంచదార తేనె కలిపితింటే గుంఒడెదడ తగ్గును.

# పండ్లతో పళ్ల చెట్టు










పండ్లతో పండ్ల చెట్టు

జామ, సపోటా, మామిడి.. ఇలా ఏ చెట్టుకు ఆ పండు కాయడం మామూలు. కానీ ఒక చెట్టుకు రకరకాల పండ్లు కాస్తే.. తినుబండారాలు కూడా కోసుకోవడానికి వీలుగా చెట్లకు ఉంటే వావ్ అనిపించే ఆ ఊహను వాస్తవం చేస్తే..ఇదిలో ఇలా ఉన్నాయి. మనం కూడా ట్రై చేద్దామా మరి!









# డీ హైడ్రేషన్‌ను ఢీ కొందాం !

నీరు జీవనాధారం. మనిషి బతకాలంటే.. నీరు తాగడం చాలా అవసరం. అయితే, అప్పుడప్పుడూ మనం తీసుకునే ద్రవాల కన్నా.. మన శరీరం ఎక్కువ మోతాదులో ద్రవాలను కోల్పోతుంది. అప్పుడు బాడీ డీహైడ్రేట్ అవుతుంది. సరిపడా నీరు తాగకపోవడం, శరీరం ఎక్కువగా నీటిని కోల్పోవడం వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. పెద్దవాళ్లలో ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది.

సాధారణంగానే వయసు పెరిగేకొద్దీ శరీరంలో నీటి నిల్వలు తగ్గుతుంటాయి. దాహం వేయడం కూడా తగ్గుతుంది. శరీరానికి నీరు అవసరం ఉన్నా.. వారిలో దాహం వేయదు. దాంతో పెద్దవాళ్లు నీటిని తక్కువగా తీసుకుంటారు. ఇది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది.

2. వయసు పెరిగేకొద్దీ మూత్రపిండాల సామర్థం కూడా తగ్గిపోతుంది. దీని ప్రభావం వల్ల మూత్ర విసర్జన సమయంలో ఎక్కువ నీటిని కోల్పోవాల్సి వస్తుంది.

3 బీపీ, షుగర్‌లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతిరోజూ మందులు వేసుకోవాల్సి రావడం వల్ల మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. దీంతో శరీరంలో నీటినష్టం భారీగా ఉంటుంది.

నివారణ: పెద్దవాళ్లు డీహైడ్రేషన్‌కు గురైతే.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చు. నిరక్ష్యంగా ఉంటే.. కాలేయం, మూత్రపిండాలు, గుండె తదితర అవయవాలపై ప్రభావం పడుతుంది.



ఇలాంటి సమస్యలు ఎదురుకావొద్దంటే.. తరచూ నీళ్లు తీసుకుంటూ ఉండాలి. దాహం వేయకున్నా.. గంటగంటకూ నీళ్లు తాగడం అలవాటుగా చేసుకోవాలి.

# ఆర్థిక అక్షరాస్యతా అవసరమే!

**తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు ఆటలు, పాటలు..** ఇలా వారికి ఆసక్తి ఉన్నవాటిపై శిక్షణ ఇప్పిస్తుంటారు. కానీ, ఆర్థికపరమైన అంశాల గురించి ఎక్కువగా చర్చించరు. వాటిపైన పిల్లలకు అవగాహన కల్పించరు. కొందరైతే.. పిల్లలు అడిగినంత డబ్బులు ఇచ్చేస్తుంటారు. మరికొందరు పిల్లల చేతికి చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా పెంచుతుంటారు. ఈ రెండు పద్ధతులూ సరైనవి కావు. ఇలా చేయడం వల్ల పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పోతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. పెద్దయ్యాక వారు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత అత్యవసరమని సూచిస్తున్నారు.

అర్థం చేసుకోండి: డబ్బు సంపాదించడం (ఆదాయం), పొదుపు, ఖర్చు, పెట్టు బడి.. ఆర్థిక నిర్వహణలో ప్రాథమికాంశాలు. ముందుగా మీ పిల్లలకు ఈ విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించాలి.

**ఆదాయం:** పిల్లల ప్రధాన ఆదాయ మార్గాలు.. పాకెట్ మనీ, బహుమతులే! కొందరు టీనేజర్లు పార్ట్‌టైమ్ ఉద్యోగం ద్వారా ఎంతో కొంత సంపాదిస్తూ ఉంటారు. అయితే, ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఆ డబ్బులను సమర్థంగా నిర్వహించడంలో సాయపడాలి.

**ఖర్చు:** తమ చేతికి వచ్చిన డబ్బును ఏయే వస్తువులపై ఖర్చు చేయాలో పిల్లలకు అవగా హన కల్పించాలి. అవసరం లేనివి కొనుగోలు చేయడం వల్ల డబ్బు ఎలా వృథా అవుతుందో వారికి తెలిసేలా చేయాలి. ఇందుకోసం ఇంట్లో పనికిరాకుండా ఉన్న వస్తువులు, వాటి ఖరీదు, అవి కొనకుండా ఉండటం వల్ల కలిగే లేదా ప్రయోజనాలను విడమర్చి మీ



చెప్పాలి. పొదుపు: స్నేహితులకు గిఫ్ట్స్ ఇవ్వడానికి, తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి పాకెట్ మనీలో పొదుపు చేసిన డబ్బులనే వాడుకోమని చెప్పండి. దీనివల్ల వారిలో పొదుపు చేయడం అలవాటుగా మారుతుంది.

**మదుపు:** మీ పిల్లల దగ్గర ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగైతే.. వాటిని చిన్న మొత్తాలుగా మదుపు చేయించండి. అవసరాల కోసం తీసుకొని.. రెండుమూడు నెలల తర్వాత ఇంకొంత డబ్బు కలిపి పిల్లలకు తిరిగివ్వండి. పెట్టుబడి పెట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను వారు ప్రత్యక్షంగా అనుభవించాలి. అప్పుడే.. వారికి మదుపు విలువ తెలిసొస్తుంది.

# తీపి తినాలనుందా..

ఒక్కోసారి ఏదైనా స్వీట్ తింటే బాగుండు అనిపిస్తుంది. మరికొన్ని సార్లేమో ఎలాగైనా సరే తీపి తినాల్సిందేనని గట్టిగా నిర్ణయించుకుంటాం. ఇలాంటి స్వీట్ క్రేవింగ్‌ను అదుపులో పెట్టుకోకపోతే కోరి అనారోగ్యాలను ఆహ్వానించిన వాళ్లమవుతాం. మరి ఏం చేయాలం టారా... బాగా తీపి తినాలనిపించి నప్పుడు పండ్లు తినడం మంచిది. వీటిలోని పోషకాలు ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. ఎక్కువగా ఉండే పీచు పదార్థం అధిక బరువు నియంత్రణకూ తోడ్పడుతుంది.


◆. చిరుధాన్యాలతో తయారుచేసిన మిఠాయిలు ఇప్పుడు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించే శరీరానికి తగిన పోషకాలూ అందుతాయి.

◆. చిలగడదుంపలను బెల్లంతో ఉడికించి తీసుకున్నా తీపి తిన్న అనుభూతే కలుగుతుంది.

◆. సహజసిద్ధమైన తీపితో నిండిన ఖర్జూరాలనూ హాయిగా ఆరగించొచ్చు. ఇవి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

◆ పాలల్లో రెండు, మూడు రకాల పండ్లను కలిపి స్మూతీ చేసుకుని తాగినా స్వీట్ క్రేవింగ్స్ తగ్గు తాయి.

◆డ్రైఫ్రూట్స్‌ను తీసుకున్నా తీపి తిన్న అనుభూతిని పొందొచ్చు.



# 13న రానున్న 'ప్రణయ గోదారి'..


విలేజ్ డ్రామాగా రాబోతోన్న 'ప్రణయగోదారి'చిత్రంలో సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ప్రణయ గోదారి' చిత్రాన్ని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించారు.
డిసెంబర్ 13న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టుగా మేకర్లు అధికారికంగా పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సినిమాలోని ప్రధాన పాత్రలను చూపించారు. ఇందులో సాయి కుమార్ అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారన్న



సంగతి తెలిసిందే. ఆయన వేషధారణ, ఆహార్యం, నటన ఈ చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ప్రణయ గోదారి నుంచి ఇప్పటి వరకు రిలీజ్ అయిన కంటెంట్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. పాటలు, పోస్టర్‌లు ఇలా అన్నీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక ఈ చిత్రాన్ని డిసెంబర్ 13న రిలీజ్ చేస్తుండటంతో.. ప్రమోషన్ కార్యక్రమాల్లో స్పీడు పెంచనున్నారు మేకర్స్. ముమ్ముందు మరింత కంటెంట్‌తో ఆడియెన్స్‌లో హైప్ పెంచేందుకు చిత్రయూనిట్ ప్లాన్ చేస్తోంది. మార్కండేయ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు ఈదర ప్రసాద్ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. కో డైరెక్టర్స్ గా జగదీశ్ పల్లి, పురం కృష్ణ, డిజైనర్‌గా కుమార్, వర్క్ చేస్తున్నారు. కొరియోగ్రఫర్స్ కళాధర్, మోహనకృష్ణ , రజిని, ఎడిటర్‌గా కొడగంటి వీక్షిత వేణు, ఆర్ట్ డైరెక్టర్‌గా విజయకృష్ణ ఈ చిత్రానికి పని చేస్తున్నారు.

# 'ఘంటసాల ది గ్రేట్' రిలీజ్ డేట్ పోస్టర్ లాంచ్

**పీపుల్స్ స్టార్** ఆర్ నారాయణమూర్తి.. అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం మీద తెరకెక్కిన బయోపిక్ 'ఘంటసాల ది గ్రేట్'. కృష్ణ చైతన్య టైటిల్ పాత్ర పోషించారు. ఈ సినిమాలో ఘంటసాల భార్య సావిత్రి పాత్రలో కృష్ణ చైతన్య భార్య మృదుల నటించారు. సిహెచ్ రామారావు దర్శ కత్వంలో సిహెచ్ ఫణి నిర్మించారు. ఫిబ్ర వరి 14న ఈ సినిమాను విడుదల చేయనున్నారు.



హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి, నిర్మాత అశోక్ కుమార్, సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, నటులు అశోక్ కుమార్, సుబ్బరాయ శర్మ, నటి జయవాణి, నిర్మాత దామోదర ప్రసాద్, దర్శకులు క్రి బాలాజీ తదితరులు హాజరయ్యారు.
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... నేను సినిమా కార్యక్రమాలకు వెళ్లను. అప్పుడప్పుడూ సినిమాలు చూస్తాను, ముఖ్యంగా పాత సినిమాలు చూస్తాను. ఘంటసాల గారి జీవితం గురించి నేటి తరానికి తెలియచెప్పే కార్యక్రమం కనుక వచ్చాను. ఘంటసాల వారి సమగ్ర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని సినిమా తీశామని, అన్ని విషయాలు స్పృశించామని చెప్పడంతో వచ్చాను. స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రజా గాయకుడిగా, ప్రముఖ సంగీత దర్శకుడిగా, అన్నిటికి మించి అమర గాయకుడిగా దేశానికి, తెలుగు ప్రజలకు పరిచయస్తులు. వారి జీవితం ఆధారంగా తీసిన 'ఘంటసాల ది గ్రేట్' చిత్రాన్ని వీక్షించే అవకాశం లభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఘంటసాల గారిపై సినిమా తీయడం సాహసం. ఎందుకంటే... సినిమా తీయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అందుకని, నిర్మాత ఫణి గారిని అభినందిస్తున్నా. ఒక సుమధుర గాయకుడి జీవితాన్ని తెరపై ఆవిష్కరించాలనే గొప్ప ఆలోచనతో నిర్మాణంలో పాలు పంచుకున్న జీవీ భాస్కర్, లక్ష్మి ప్రసాద్‌లకు అభినందనలు. ఘంటసాల పాత్రలో నటించిన యువ గాయకుడు కృష్ణ చైతన్య, శ్రీమతి పాత్రలో నటించిన మృదులను ప్రత్యేకంగా అభినందిస్తున్నా. ఘంటసాలను శతాబ్ది గాయకుడు (సింగర్ ఆఫ్ సెంచరీ) అంటారు. నేను ఆయన్ను అమర గాయకుడు అంటాను. సంగీతం ఉన్నంత కాలం ఆయన ప్రజల మనసుల్లో ఉంటారు. ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని, ప్రోత్సహిస్తారని, ఘంటసాల అభిమానులు ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను. కమర్షియల్ హంగులతో కాకుండా సదుద్దేశంతో తీశారు కనుక సినిమా చూడటం తెలుగు వారి కర్తవ్యం. నేను ఉపరాష్ట్రపతి అయ్యాక రాత్రి ఏడున్నర తర్వాత కార్యక్రమాలు బంద్. తొమ్మిదిన్నరకు నిద్రపోయేవాడిని. తెల్లవారి నిద్ర లేచాక అన్నమాచార్య కీర్తనలు, ఘంటసాల, ఎస్పీ బాలు పాటలు వినేవాడిని అని అన్నారు.
పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ,"ఓ ఎన్టీఆర్, ఓ ఏయన్నార్, ఓ ఘంటసాల. ఎన్టీఆర్, ఏయన్నార్ ఉన్నంత కాలం ఘంటసాల ఉంటారు. ఆ మహనీయుడి చరిత్ర సినిమా తీసి జన్మ ధన్యం చేసుకుంటున్న దర్శకులు రామారావు గారికి, నిర్మాత ఫణి గారికి, ఘంటసాల పాత్రలో నటించిన తమ్ముడు కృష్ణ చైతన్యకు అభినందనలు. ఘంటసాల అంటే గానగంధర్వుడు, సంగీత దర్శకుడిగా తెలుసు. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలి. ఉత్తరాది గాయకులకు ఇచ్చి ఆయనకు ఎందుకు ఇవ్వలేదు? ఎంజీఆర్‌కు భారతరత్న ఇచ్చి ఎన్టీఆర్‌కు ఇవ్వలేదు. ఆయనకూ ఇవ్వాలి" అని అన్నారు.
'ఘంటసాల: ది గ్రేట్'లో టైటిల్ రోల్ పోషించిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ... 'మా చిత్రాన్ని ఆశీర్వదించడానికి విచ్చేసిన వెంకయ్య నాయుడు గారికి ధన్యవాదాలు. నేను ఒక గాయకుడిని. నాకు యాక్టింగ్ పెద్దగా రాదు. పెద్ద పెద్ద నటులు మా సినిమాలో ఉన్నారు. సినిమా బావుండి, నన్ను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నాకు అవకాశం ఇచ్చిన దర్శకులు రామారావు గారికి థాంక్స్" అని అన్నారు.
దర్శకులు సిహెచ్ రామారావు మాట్లాడుతూ "ఘంటసాల పాట అందరికీ తెలుసు. ఆ పాట ఎంత గొప్పదో తెలుసు. కానీ, ఆయన వ్యక్తిత్వం చాలా కొంతమందికి తెలుసు. కృషితో నాస్తి దుర్భిక్షం, వినయంతో విద్య ప్రకాశిస్తుందని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనం ఘంటసాల. ఆయన వ్యక్తిత్వాన్ని, ఆ జీవితాన్ని మా సినిమాలో చెప్పడం జరిగింది. భారతదేశ సినిమా చరిత్రలో ఏ గాయకుడి మీద పూర్తిస్థాయి నిడివి సినిమా రాలేదు. ఆ అవకాశాన్ని నాకు ఇచ్చిన భగవంతుడికి సర్వదా కృతజ్ఞుడిని" అని అన్నారు.
ఘంటసాల వెంకటేశ్వరరావు, సావిత్రి పాత్రల్లో నిజజీవిత దంపతులు కృష్ణ చైతన్య, మృదుల నటించిన 'ఘంటసాల ది గ్రేట్' సినిమాలో సుమన్, సుబ్బరాయ శర్మ, దీక్షితులు మాస్టారు, మాస్టర్ అతులిత్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.




# సెన్సేషనల్ కాన్సెప్టుతో రాబోతున్న 'ఎమ్4ఎమ్'

**మూవీ మేకర్** మోహన్ వడ్లపట్ల దర్శకుడిగా, జో శర్మ (యూఎస్ఏ) హీరోయిన్‌గా తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ 'ఎంఫోర్‌ఎం' విడుదలకు ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల సినిమా హైలైట్స్ చెప్పారు. వరల్డ్‌వైడ్‌గా అందరికి కనెక్ట్ అయ్యే సబ్జెక్టుతో తెరకెక్కించామని చెప్పారు. 110 ఏళ్ల సినీ చరిత్రలో ఇంతవరకు ఎవరూ తీసుకోని కాన్సెప్టుతో ఈ సినిమా చేసినట్టు తెలిపారు. రాబోయే పదేళ్లు ఈ సినిమా గురించే మాట్లాడుకుంటారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ..ఇటీవల 'ఎంఫోర్‌ఎం'మూవీ హిందీ ట్రైలర్ ప్రతిష్టాత్మక గోవా ఫిలిం ఫెస్టివల్‌లో ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఎమ్‌పిపిఎ) ఆధ్వర్యంలో విడుదల చేయడంతో సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చిందని, అంచనాలు భారీగా పెరిగాయన్నారు. ఎక్సలెంట్ టీంతో సినిమాను ఎంతో అద్భుతంగా పూర్తి చేశామన్నారు. హీరోయిన్ జో శర్మ తన ఫర్మార్మెన్స్‌తో సినిమాకు హైలైట్‌గా మారిందని డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల తెలిపారు. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కించామని, కథ, కథనాలను నమ్ముకునే సినిమాను తీశానని చెప్పారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల ఆసక్తికరమైన కాంపిటీషన్ ప్రకటించారు. విడుదలైన ఫస్ట్ డే ఈ సినిమా చూసి ఇందులో కిల్లర్ ఎవరో గెస్ చేస్తే ఒక్కొక్కరికి లక్ష రూపాయలు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.
హీరోయిన్ జో శర్మ మాట్లాడుతూ.. నేను ముందుగా బిగ్ థ్యాంక్స్ చెప్పుకోవాల్సింది మోహన్ వడ్లపట్ల గారికి. నాకు గాడ్‌ఫాదర్ ఆయన. నాకు మంచి అవకాశం ఇచ్చారు. ఈ సినిమా కోసం అమెరికా నుంచి హైదరాబాద్‌కు ఈ ఏడాదే ఆరుసార్లు వచ్చాను. నేను ఇందులో ఇన్వెస్టిగేషన్ జర్నలిస్టుగా చేశాను. క్షణక్షణం ఉత్కంఠతో నడిచే ఈ సినిమా.. చూస్తున్నంత సేపు ఊపిరి బిగబెట్టేలా ఉంటుంది. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లందరి ఫీలింగ్ ఇదే. సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందన్న నమ్మకం ఉంది.
ఈ సందర్భంగా గోవా తీరంలో హీరోయిన్ జోశర్మ (యుఎస్ఎ) తళుక్కుమంటూ ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'ఎమ్4ఎమ్' మూవీ ట్రైలర్ గోవాలో లాంచ్ చెయ్యడం కొత్త అనుభూతిని ఇచ్చిందని అన్నారు. సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ కొత్తగా ఉందని, చాలాఇంట్రెస్టింగ్‌గా ఉందంటూ ఆనందంవ్యక్తం చేసింది. ఇలాంటి కాన్సెప్ట్ 110 ఏళ్ల సినీ చరిత్రలో ఫస్ట్ టైమ్ అని, తాను ఈ సినిమాలో హీరోయిన్‌గా చేయడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్లకు,ఐఎమ్‌పిపిఎ ప్రముఖులకు ఆమె ధన్యవాదాలుతెలిపారు. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషలలో తెరకెక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సిని మాను త్వరలోనే 5 భాషల్లో విడుదల చేయబోతున్నారు.

# రామ్ చరణ్ ఆర్‌సి16లో మున్నాభాయ్ 'దివ్యేందు'

**ఆర్‌ఆర్‌ఆర్‌తో** గ్లోబల్ సక్సెస్‌ను సాధించి ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను, సినీ ప్రేక్షకులను మెప్పించిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇప్పుడు తన ఆర్‌సి16 సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలి చిత్రం ఉప్పెనతో బ్లాక్ బస్టర్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించిన దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ సమర్పణలో ఈ భారీ పాన్ ఇండియా సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలు పెంచుతూ వస్తోన్న ఈ సిని మాను భారీ స్థాయిలో హై టెక్నికల్ వేల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా ఇప్పుడు బాలీవుడ్ యంగ్ సెన్సేషన్ దివ్యేందు ఇందులో కీలక పాత్రలో అలరించబోతు న్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు దివ్యేందు పాత్రకు సంబంధించి స్పందిస్తూ తనకు ఆర్‌సి16ఎంతో ఇష్టమైన పాత్ర ఇదేనని పేర్కొంటూ తన లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మెలి తిప్పిన మీసం, రగ్డ్ లుక్‌తో దివ్యేందు సరికొత్త పాత్రలో మెప్పించబోతున్నారని స్పష్టమవుతుంది.



# 'క' బ్లాక్ బస్టర్ ధమాకా ఈవెంట్

**త్రిల్లర్ జానర్‌లో** ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది కిరణ్ అబ్బవరం మూవీ క. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ "క" సినిమాతో తమ ప్రతిభ నిరూపించుకున్నారు. "క" సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేయగా..మలయాళంలో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై డిస్ట్రిబ్యూట్ చేశారు. దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్‌గా నిలిచిన ఈ సినిమా వరల్డ్ వైడ్ 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. "క" బ్లాక్ బస్టర్ ధమాకా ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, మా "క" సినిమాకు థియేటర్స్‌లో వండర్ ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీతో "క" ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ అవుతోంది. డాల్బీలో చూస్తే సీన్స్‌లోని ప్రతి డీటెయిలింగ్ బాగా తెలుస్తుంది. అలాగే అట్మాస్‌లో సౌండ్‌ను క్లియర్‌గా వింటూ దాని థీమ్ ను అర్థం చేసుకుంటారు. ఈ సినిమా విషయంలో మాకు కిరణ్, ప్రొడ్యూసర్ చింతా గోపాలకృష్ణ రెడ్డి ఇచ్చిన సపోర్ట్‌ను మర్చిపోలేం. ఆడియెన్స్‌కు మరోసారి థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ "క" సినిమా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచి ఇప్పటిదాకా మీరు చూపిస్తున్న ఆదరణకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం కిరణ్ గారు, అలాగే మా ప్రొడ్యూసర్ గారు. గ్రాండ్ రిలీజ్ చేసి సినిమాను అందరికీ రీచ్ చేశారు వంశీ నందిపాటి. మా టీమ్‌లోని ప్రతి ఒక్కరూ క సినిమా సక్సెస్‌కు కారణం. డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీలో మా మూవీ మరింత ఎఫెక్టివ్ గా మీకు సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. అన్నారు.



హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ పైరసీ అనేది జరగకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రతి ఒక్కరి ఇంటికి క సినిమాను చేర్చారు. అలాగే డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీ నుంచి ఓటీటీలోకి వచ్చిన ఫస్ట్ తెలుగు సినిమా క కావడం విశేషం. అందుకు చాలా సంతోషంగా ఉంది. డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీలో మా సినిమా మరింత డీటెయిలింగ్ గా సౌండ్, విజువల్స్ మరింతగా ఆకట్టుకుంటాయి. "క" సినిమా సక్సెస్ కు మా ప్రొడ్యూసర్ గోపి గారు, డైరెక్టర్స్ సందీప్, సుజీత్, డిస్ట్రిబ్యూటర్ వంశీ గారు..ఇలా ప్రతి ఒక్కరూ కారణం. అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. మంచి సినిమా చేస్తే ఆడియెన్స్ ప్రేమను గెల్చుకోవచ్చు అనే ధైర్యాన్ని, నమ్మకాన్ని క సినిమా ఇచ్చింది. అన్నారు.

# కేరళలో '1000 కోట్లు'

**మోహన్ లాల్** హీరోగా శ్రీకర్ మూవీ మేకర్స్ పతాకంపై కాసుల రామకృష్ణ (శ్రీధర్), శ్రీకరగుప్త, సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "1000 కోట్లు. గతంలో '100 కోట్లు'వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన కాసుల రామకృష్ణ ప్రస్తుతం "1000 కోట్లు"చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుత ఈ చిత్రం కేరళ లో డబ్బింగ్ జరుపుకుంటుంది.
ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కాసుల రామకృష్ణ మాట్లాడుతూ "మలయాళంలో సూపర్ హిట్ అయిన చిత్రాన్ని తెలుగులో 1000 కోట్లు పేరుతో విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నాము. మోహన్ లాల్ సరసన కావ్య మాధవన్ హీరోయిన్‌గా నటిస్తుంది. వంశో విశేషమేమిటంటే ప్రముఖ సీనియర్ ఆర్టిస్ట్ నాగ మహేష్ మోహన్‌లాల్‌కు వాయిస్ ఓవర్ ఇస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ పీఆర్‌ఓ వీరబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు ముగించుకుని త్వరలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం. అని అన్నారు.
మోహన్ లాల్, కావ్య మాధవన్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రాతీష్ వేగ, డిఒపి: ప్రదీప్ నాయర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాసింశెట్టి వీరబాబు, నిర్మాతలు: కాసుల శ్రీకర్ గుప్తా, కాసుల రామకృష్ణ, దర్శకత్వం: జోషి.



# 'న్యూ టాలెంట్ రోర్స్' ప్రొడక్షన్ నెం 1 నుంచి వీణారావు ఫస్ట్ దర్శన్ లాంచ్

**తెలుగు చిత్రసీమలో** విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ ఎన్టీఆర్ మునిమనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ "న్యూ టాలెంట్ రోర్స్" బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన నందమూరి తారక రామారావు ఫస్ట్ దర్శన్‌కి వరల్డ్ వైడ్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ద్వారా ప్రతిభావంతులైన కూచిపూడి డ్యాన్సర్, తెలుగు అమ్మాయి వీణారావు కథానాయికగా పరిచయం అవుతున్నారు. ఈ రోజు వీణారావు ఫస్ట్ దర్శన్ ని నిర్మాతలు సుప్రియ యార్లగడ్డ, స్వప్న దత్ లాంచ్ చేశారు. అచ్చతెలుగు అందాలరాశి వీణారావు ఫస్ట్ దర్శన్ అందరినీ మెస్మరైజ్ చేసింది. ఫస్ట్ దర్శన్ షో రీల్ లో ట్రెడిషనల్, మోడ్రన్ అవుట్ ఫిట్స్‌లో వీణారావు డిఫరెంట్ బ్యూటీఫుల్ లుక్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి.
కథలు, సన్నివేశాలు, పాత్రలకు అనుగుణంగా నటించి ప్రేక్షకుల్ని రంజింప చేయడంలో తన వంతు నిరంతర కృషి చేస్తానని, తన అభిమాన నటి డాక్టర్ పి భానుమతి రామకృష్ణ గారి సాక్షిగా ప్రమాణం చేశారు వీణారావు. డైరెక్టర్ వైవీఎస్ చౌదరి వద్ద గత 18 నెలల అన్ని విభాగాల్లో శిక్షణ పొందానని సినిమా, నటన పట్ల తన అంకితభావాన్ని తెలియజేశారు వీణారావు.ఈ చిత్రానికి ఆస్కార్‌విజేత ఎమ్ఎమ్ కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. మరొక ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు. స్టార్ డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా ఈ భారీ అంచనాల చిత్రానికి డైలాగ్స్ అందిస్తున్నారు.
వీణారావు ఫస్ట్ దర్శన్ ప్రెస్ మీట్ లో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ,అశ్విని దత్ గారి కాంపౌండ్ లో దాదాపు ఐదేళ్లపాటు ఉన్నాను. నా తొలి సినిమా వారి బ్యానర్‌లోనే చేయాల్సింది. తర్వాత నాకు అన్నపూర్ణలో డైరెక్షన్ ఛాన్స్ వచ్చింది. దత్తుగారు, నాగార్జున గారు ఇద్దరూ నాకు చిరస్మరణీయులు. ఇద్దరు ఫోటోలు నా ఆఫీసులో ఉంటాయి. వారి ఫ్యామిలీస్ నుంచి వచ్చి మహిళా శక్తులుగా ఎదిగిన సుప్రియ, స్వప్న చేతుల మీదుగా నేను కథానాయకగా పరిచయం చేస్తున్న తెలుగు అమ్మాయి వీణారావు ఫస్ట్ లుక్ దర్శన్‌ని లాంచ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నాకోసం ఈ వేడుకకి వచ్చిన వారికి ముందుగా ధన్యవాదాలు. మా కథానాయకుడు నందమూరి తారక రామారావు గారి ఫస్ట్ దర్శనకి చాలా వరల్డ్ వైడ్ చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వీణారావుకి కూడా వరల్డ్ వైడ్ మంచి ప్రశంసలు రావాలని కోరుకుంటున్నాను. వీణా మన తెలుగమ్మాయి. మంచి కూచిపూడి డ్యాన్సర్. అందాల రాశి. తనకి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. అన్నగారు నందమూరి తారక రామారావు గారు నాకు స్ఫూర్తి. ఆయన నటించిన యుగంధర్, ఆడపడుచు సినిమాలు ఇదే రోజున రిలీజ్ అయ్యాయి. భానుమతి గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. వారిని స్మరించుకుంటూ ఈ రోజున మా కథానాయికని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయడం చిరస్మరణీయంగా భావిస్తున్నాను అన్నారు. నిర్మాత స్వప్నదత్ మాట్లాడుతూ.. వీణా మా విజయవాడ అమ్మాయి. చాలా అందంగా కనిపిస్తుంది. తెలుగు అమ్మాయిలు హీరోయిన్స్‌గా రావాల్సిన సమయం ఇది అన్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ.. వైవీఎస్ చౌదరి గారు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచే డైరెక్టర్ గా పరిచయమయ్యారు. ఆ సినిమాతో తాత గారిని డైరెక్టర్ చేశారు. సీతారాముల కళ్యాణం చూతము రారండి. సినిమా చూసిన తర్వాత తాతగారు చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. వైవీఎస్ చౌదరి గారు కొత్తవారిని పరిచయం చేయడంలో ముందుంటారు. తన కెరీర్‌లో ఎంతోమంది కొత్తవారిని ఇండస్ట్రీకి పరిచయం చేశారు. వీణారావు ఎంతో అదృష్టవంతురాలు. ఇలాంటి లాంచ్ దొరకడం మామూలు విషయం కాదు. వీణా ఎన్నో సినిమాలు చేయాలని కోరుకుంటున్నా. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు. నిర్మాత యలమంచిలి గీత మాట్లాడుతూ,హీరోయిన్ ఫస్ట్ దర్శన్ ని లాంచ్ చేసిన సుప్రియ, స్వప్న గారికి థాంక్ యూ. మాహీరో ఎలా అయితే ప్రపంచవ్యాప్తంగా హిట్ అయ్యారో మా హీరోయిన్‌ని కూడా మనస్ఫూర్తిగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.



2-12pg10.qxd:2-12pg10.qxd 1/1/02 7:25 AM Page 1





# హాకీ టోర్నీలో భారత్ దూకుడు

**ఢిల్లీ:** ఆసియా కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు దూసుకెళ్లింది. గత రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించిన భారత్ జట్టు మస్కట్‌లో మ్యాచ్‌లో 16-0 గోల్స్ తేడాతో చైనీస్ తైపీ జట్టును చిత్తు చేసింది. గ్రూప్ ఎలో భాగంగా జరిగిన పోరులో యువ భారత్ సంపూర్ణ ఆధిపత్యం కనపర్చింది. భారత్ తరపున ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దిల్ రాజ్ సింగ్ 17వ నిముషం, 40వ నిముషం, 45వ నిముషం, 57 నిముషాల్లో నాలుగు గోల్స్‌తో చెలరేగగా, రోషన కుజూర్ 23వ నిముషం, 32వ నిముషం, 42వ నిముషాల్లో, సౌరభ్ ఆనంద్ కుషోవహా 20వ నిముషం, 29వ నిముషం, 58వ నిముషాల్లో చెరో మూడు గోల్స్‌తో అదరగొట్టారు. అర్ష్ దీప్ సింగ్ 37వ నిముషం, 44వ నిముషంలో రెండు గోల్స్ చేయగా, యోగేంబర్ రావత్ 7వ నిముషంలో, ప్రియోబర్తా 31వ నిముషంలో, శార్దానంద్ తివారి 39వ నిముషంలో, అర్జీత్ సింగ్ హుండల్ 54వ నిముషంలో ఒక్కో గోల్ నమోదు చేశారు. మ్యాచ్ ప్రారంభమైన 7వ నిముషంలో రావత్ తొలి గోల్ సాధించిఇ జట్టుకు మంచి ఆరంభం ఇవ్వగా, ఇక అక్కడి నుండి భారత్ ఆటగాళ్లు వరుస గోల్స్‌తో విజృంభించారు. ప్రత్యర్థి డిఫెన్స్‌ను కకావికలం చేస్తూ గోల్స్ వర్షం కురిపించారు. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన భారత్ 9 పాయింట్లు ఖాతాలో వేసుకుని మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. ఇక ఈ నెల 3వ తేదీన సెమీ ఫైనల్స్ జరగనున్నాయి..గతంలో ఆసియా జూనియర్ హాకీ టోర్నీలో భారత్ 4 సార్లు విజేతగా నిలిచింది.



## ఫుట్‌బాల్ లీగ్‌లో... హైదరాబాద్

# పరాజయం

## ముంబయి సిటీ క్లబ్ చేతిలో ఓటమి

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. లీగ్‌లో భాగంగా ముంబైలో జరిగిన పోరులో హైదరాబాద్ జట్టు 0-1 గోల్ తేడాతే ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్ చేతిలో ఓటమి పాలైంది. ముంబై జట్టు తరపున మెహతాబ్ సింగ్ 29వ నిముషంలో ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్‌లో ముంబై జట్టు హైదరాబాద్ గోల్ పోస్ట్‌పై 4 షాట్లు బాదగా, అందులో ఒకటి లక్ష్యాన్ని చేరింది. ఇక హైదరాబాద్ మూడు ప్రయత్నాలు చేసిన ఖాతా తెరవలేకపోయింది. 55 శాతం బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న ముంబై చివరకు విజేతగా నిలిచింది. తాజా సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్ జట్టు వాటిలో 2 విజయాలు, ఒక డ్రా, 6 పరాజయాలతో 7 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో 11వ స్థానంలో ఉంది. ఇక ముంబై జట్టు 9 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 4 డ్రాలు, 2 పరాజయాలతో 13 పాయింట్లు సాధించి పట్టికలో 6వ స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ జట్టు 1-0 గోల్స్ తేడాతో చెన్నైనయిన్ ఫుట్‌బాల్ క్లబ్‌పై గెలుపొందింది. మోహన్ బగాన్ తరపున జాసన్ కమింగ్స్ 86వ నిముషంలో ఏకైక గోలన సాధించాడు. ఆడిన 9 మ్యాచ్‌ల్లో ఆరో విజయం ఖాతాలో వేసుకున్న బగాన్ జట్టు 20 పాయింట్లతో పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. హైదరాబాదన జట్టు తమ తదుపరి మ్యాచ్‌ను ఈ నెల 4వ తేదీన గోవా ఫుట్‌బాల్ క్లబ్‌తో తలపడనుంది.

# ఛాంపియన్‌గా సింధు

## సింగిల్స్ ఫైనల్స్‌లో లక్ష్యసేన్ గెలుపు

## మహిళల డబుల్స్‌లో గాయత్రి, ట్రీసా జోడీకి టైటిల్

**ఢిల్లీ:** సయ్యద్ మోదీ అంతర్జాతీయ సూపర్ 300 టోర్నీలో భారత్ క్రీడాకారులు అదగొట్టారు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీ చంద్-ట్రీసా జాలీ జోడీ టైటిల్స్‌ను దక్కించుకున్నారు. సింగిల్స్‌లో భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి.సింధు ఛాంపియన్‌గా నిలిచింది. టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో చైనాకు చెందిన వు లియోతో తలపడ్డ సింధు 21-14, 21-16 తేడాతో నెగ్గింది. తుదిపోరులో జోరు ప్రదర్శించిన సింధు వరుస సెట్లలో నెగ్గి టైటిల్ దక్కించుకుంది. అంతకుముందు సింధు సెమీ ఫైనల్లో భారత్‌కే చెందిన 17 ఏళ్ల ఉన్నతి హుడాపై విజయం సాధించింది. హుడాపై సింధు 21-12, 21-9తో తేడాతో నెగ్గింది. కాగా, కెరీర్‌లో సయ్యద్ మోదీ టైటిల్ నెగ్గడం సింధుకు ఇది మూడోసారి. ఇదివరకు ఆమె 2017, 2022 టైటిల్ గెలుపొందింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ కూడా ఫైనల్‌లో గెలుపొందాడు. సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జేసన్ తేపై 216, 217తో విజయం సాధించాడు. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్ ట్రీసా జాలీ జోడీ అదరగొట్టింది. ఫైనల్‌లో 21-18, 21-11 తేడాతో చైనాకు చెందిన జోడీ బావో లి జింగ్, లీ కియాన్‌పై వరుస గేమ్‌ల విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. గాయత్రి ట్రీసా జోడీకిది తొలి సూపర్ 300 టైటిల్ కావడం విశేషం. ఈ టోర్నీలో టైటిల్‌ను గెలిచిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించింది. ఈ జోడీ 2022 ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో అయిదో సీడ్ తనీషా ధ్రువ్ 2118, 1421, 821తో డెచాపోల్, డెచాపోల్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడారు. పురుషుల డబుల్స్ ఫైనల్‌లో పృథ్వీ ప్రతీక్ జోడీ పోరాడింది. 71 నిమిషాలపాటు సాగిన టైటిల్ పోరులో 1421, 2119, 1721తో హువాంగ్ డి, లియు యాంగ్ (చైనా) ద్వయం భారత జోడీపై విజయం సాధించింది.









## ఉత్కంఠగా డబ్ల్యూటిసి

# ఫైనల్

## టాప్2 నుంచి ఆస్ట్రేలియా ఔట్

## టీమిండియా ప్లేస్!

**ఢిల్లీ:** ఆ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్ రేసు ఉత్కంఠగా మారింది. భారత్, ఆస్ట్రేలియా, దక్షి ణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్‌లు ఫైనల్ రేసులో ప్రధాన పోటీదారులుగా నిలి చాయి. తాజాగా పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియాను ఓడించి పాయింట్ల పట్టికలో టీమిండియా మొదటి స్థానంలో నిలిచింది. అయితే ఇప్పుడు ఆస్ట్రేలియాకు మరో పెద్ద దెబ్బ తగిలింది. ఇప్పుడు ఆ జట్టు టాప్-2 ప్లేస్ నుంచి కిందకు పడిపోయింది. దర్బన్‌లోని కింగ్స్‌మీడ్‌లో దక్షి ణాఫ్రికా-శ్రీలంక మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షి ణాఫ్రికా జట్టు 233 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీం తో 2023-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారీ మా ర్పులుచోటు చేసుకున్నాయి. శ్రీలంక జట్టు ప్రస్తుతం దక్షి ణాఫ్రికా పర్యటనలో ఉంది. ఇరు జట్ల మధ్య 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. సిరీస్‌లో మొదటి మ్యాచ్ కింగ్స్‌మీడ్ డెర్బీలో జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షి ణాఫ్రికా జట్టు 233 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో దక్షి ణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికను పూర్తిగా మార్చేసింది. దక్షి ణాఫ్రికా జట్టు మొత్తం 9 మ్యాచ్‌ల్లో 5 విజయాలు, 3 ఓటములతో రెండో స్థానంలో నిలిచింది. ఆ జట్టు విజయాల శాతం పాయింట్లు ఇప్పుడు 59.25గా మారింది. దీంతో ఆస్ట్రేలియా జట్టు ఫైనల్ రేసులో వెనుకబడింది. మరోవైపు శ్రీలంక జట్టు 3వ స్థానం నుంచి 5వ స్థానానికి పడిపోయింది. 10 టెస్టు మ్యాచ్‌ల్లో ఆ జట్టుకు ఇది 5వ ఓటమి. లంక జట్టు విజయాల శాతం 50.00గా ఉంది. ఇది అంతకుముందు 55.56. దీంతో పాటు 15 మ్యాచుల్లో 9 విజయాలతో 61.11 శాతం పాయింట్లతో టీమ్ ఇండియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే ఆస్ట్రేలియా జట్టు 13 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి 57.69 శాతం పాయింట్లతో మూడో స్థానానికి పడిపోయింది. ఇక మ్యాచ్‌లో దక్షి ణాఫ్రికా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులకు ఆలౌటైంది. దీనికి సమాధానంగా శ్రీలంక జట్టు ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 13.5 ఓవర్లు మాత్రమే ఆడి 42 పరుగులకే కుప్పకూలింది. దీని తర్వాత, దక్షి ణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి 5 వికెట్ల నష్టానికి 366 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. తద్వారా శ్రీలంకకు మ్యాచ్‌లో 516 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది. అయితే దానికి సమాధానంగా శ్రీలంక జట్టు 282 పరుగులకే ఆలౌట్ అయి 233 పరుగుల తేడాతో ఓడిపో యింది. అంటే ఇప్పుడు దక్షి ణాఫ్రికాకు టీమిండియాను అధిగమించే అవకాశం దక్కబోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అడిలైడ్ టెస్టులో టీమిండియా ఎలాగైనా గెలవాల్సిందే.

# ఐసిసి అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు


**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) చైర్మన్‌గా జై షా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఐసీసీ ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది ఆగస్టులో ఆయన ఐసీసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైయారు. ఇంతకు ముందు వరకూ ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్క్లే పని చేసి నాలుగు సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా కొనసాగారు. జై షా రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఇప్పటి వరకూ ఆయన భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కార్యదర్శిగా పని చేశారు ఆయన పదవీ కాలం ముగియడంతో ఐసీసీ అధ్యక్షుడిగా జై షాను ఎంపిక చేశారు. కాగా ఐసీసీకు ఇంతకు ముందు దివంగత జగ్‌మోహన్ దాల్మియా, శరద్ పవార్, శశాంక్ మనోహర్, పారిశ్రామికవేత్త ఎన్ శ్రీనివాసన్ ఐసీసీ అధ్యక్షులుగా పని చేశారు. ఇక ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జై షా ముందు సవాళ్లు ఉన్నాయి. దాయాది దేశం పాక్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ ట్రోఫీ కోసం జట్టును పాక్‌కు పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఐసీసీ చైర్మన్‌గా ఆయన వ్యవహరించనున్నారు. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఆ దేశాన్ని ఒప్పిండం షా ముందున్న పెద్ద సవాల్‌గా మారనున్నది.



## వాణిజ్యం

# పసిడి ధరల పెరుగుదల బ్యాంకులకు లాభమే..

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రోజుకి రోజుకి మారుతున్న బంగారం, వెండి ధరలు సామాన్యులకి కొనాల వద్ద అని ఆలోచనకి గురిచేస్తున్నాయి. అయితే బంగారం ధర మాత్రం తగ్గతూ పెరుగుతూ వస్తున్న గతంతో పోల్చుకుంటే పసిడి ధర భారీగా పెరిగింది. మరోపక్క బంగారానికి, బంగారు ఆభరణాలకు ఇండియాలో మంచి క్రేజ్ ఉంది. ప్రస్తుతం బంగారం ధర 80వేలకీ దగ్గర ఉంటే వెండి మాత్రం లక్షకి చేరింది. భారత దేశంలో ధరలు పెరగటంతో ప్రజలు ఖర్చులను అధిగమించడానికి అలాగే పెట్టుబడులు పెట్టడా



నికి బంగారం ధర పెంపును ఉపయోగించుకుంటున్నారు. ఇందుకు ప్రజలు ఎక్కువగా బ్యాంకుల నుండి గోల్డ్ లోన్ తీసుకుంటుండటంతో బ్యాంకుల్లో గోల్డ్ లోన్ విభాగం భారీగా వృద్ధి చెందింది.బంగారం ధరలు పెరగడం, బ్యాంకులపై ఆర్‌బిఐ కఠినమైన ఆంక్షల కారణంగా ప్రజలు బంగారంపై లోన్లు తీసుకోవడం కూడా పెరిగింది. అదేవిధంగా బ్యాంకులు కూడా బంగారంపై లోన్లు తక్కువ వడ్డీకే ఇస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలలల్లో బ్యాంకుల్లో గోల్డ్ లోన్ల శాంక్షన్ దాదాపు 43.4 శాతం పెరిగింది. దీని ద్వారా కేవలం 2024 సెప్టెంబర్ నెలలో బంగారంపై రూ.1,47,081 కోట్ల లోన్లు మంజూరు చేసారు, అలాగే మార్చి 2024లో రూ.1,02,562 కోట్లు మాత్రమే. ఎన్‌బీఎఫ్‌సీలకు ఇచ్చిన లోన్లతో కలిపి ఒక్క సెప్టెంబర్‌లోనే రూ.3 లక్షల కోట్లకు పైగా శాంక్షన్ చేశారు. అయితే మొదటిది బంగారం ధరల పెరుగుదల బంగారంపై లోన్ తీసుకునేలా ప్రజలను ప్రోత్సహిస్తుంది. బంగారం ధరలు పెరిగేకొద్దీ, లోన్‌టువాల్యూ (ఎల్‌టివి) రేషియో కూడా పెరుగుతుంది, బ్యాంకులు మీ బంగారు ఆభరణాలపై ఎక్కువగా లోన్ తీసుకునేందుకు వీలు కల్పిస్తుంది. రెండవది, గోల్డ్ లోన్ సెగ్మెంట్‌లో కొన్ని లోపాల గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆందోళనల నేపథ్యంలో బ్యాంకులు లోన్ ప్రమాణాలను కఠిన తరం చేశాయి. ఫలితంగా, కస్టమర్లు నమ్మకమైన లేదా నమ్మదగినదిగా భావించే బ్యాంకులవైపు మొగ్గుచూపు తున్నారు. ముఖ్యంగా బంగారులోన్లలో కింగ్‌మేకర్‌లుగా ఉన్న ఆర్థిక సంస్థలు (ఎన్‌బిఐఎఫ్) కూడా ఈ విభాగం మొత్తం వృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. ఈ రంగంలోని ప్రముఖ కంపెనీల్లో ఒకటైన ముత్తూట్‌ఫైనాన్స్ మార్చి 2024 నాటికి రూ.75,827 కోట్ల గోల్డ్ లోన్ ఆస్తులను నిర్వహిస్తోంది. కస్టమర్‌లు తాకట్టు పెట్టిన 188 టన్నుల బంగారం ఇక్కడ ఉంది. గోల్డ్‌లోన్ మార్కె ట్‌పై ఆర్‌బిఐ తాజాగా ఆంక్షల వెనుక ప్రధానకారణం ఎన్‌బి ఎఫ్‌సి ద్వారా నియమించిన థర్డ్ పార్టీ కంపెనీలు, ఇవి ఎక్కువగా అక్రమాలు, గోల్డ్ లోన్లలో అక్రమాలకు పాల్పడటమే కాకుండా, క్లెయిమ్ చేయని బంగారంపై లోన్లు ఇవ్వడం, బంగారు ఆభరణాల తాకట్టు వేలం వేసేటప్పుడు నిబంధనలను ఉల్లంఘించడం ఆర్‌బీఐ నిఘాలో తేలింది.

# ఐటి జాబ్స్‌కు భారీ డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** టెక్నాలజీ వేగవంతంగా మారిపోతున్న నేపథ్యంలో దేశీయంగా ఐటి సర్వీసుల కోసం ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి. వచ్చే ఆరు నెలల్లో నియామకాలు 10-12 శాతం వరకు పెరగనున్నాయి. జనరేటివ్ ఏఐ, డీప్ టెక్, క్వాంటమ్ కంప్యూటింగ్ మొదలైన కొత్త టెక్నాలజీలతో 2030నాటికి పలు ఉద్యోగాల కల్పన జరగనుంది. బిజినెస్ సర్వీసుల సంస్థ క్వెస్ కార్ప్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండు త్రైమాసికాల్లో క్వాస్ ఐటీ స్థాఫింగ్ విభాగం కార్యకలాపాల ఆధారంగా దీన్ని రూపొందించారు. టెక్ నియామకాలకు నెలకొన్న డిమాండ్, మార్కెట్లోప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి అవగాహన కల్పించే విధంగా సంస్థను ఇందులో గుర్తించారు. దీని ప్రకారం దేశవ్యాప్తంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ),సైబర్‌సెక్యూరిటీ విభాగాల్లో రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) నిపుణులైన సిబ్బందికి డిమాండ్ పెరిగింది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన క్రితం త్రైమాసికంతో పోలిస్తే జీసీసీలో 71శాతం, సైబర్‌సెక్యూరిటీలో 58 శాతం మేర ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పుష్కలంగా టెక్ నిపుణుల లభ్యత, వినూత్నంగా ఆలోచించగలిగే సామర్థ్యాలతో డిజిటల్ విప్లవానికి సంబంధించి భారత్ ముందంజలో ఉంటున్న నేపథ్యంలో దేశీయంగా వచ్చే 6 నెలల్లో ఐటీ సర్వీసుల్లో హైరింగ్ 10-12 శాతం పెరగవచ్చని క్వెస్ ఐటి స్టాఫింగ్ సీఈవో కపిల్ జోషి తెలిపారు. నివేదిక ప్రకారం రెండోత్రైమాసికానికి సంబంధించి హైరింగ్ డిమాండ్‌లో 79శాతం వాటా, ఈఆర్పీ, టెస్టింగ్, నెట్‌వర్కింగ్, డెవలప్‌మెంట్, డేటా సైన్స్ వంటి అయిదు నైపుణ్యాలది ఉంది. వీటికి తోడు జావా (30 శాతం), సైబర్‌సెక్యూరిటీ (20 శాతం), డెవ్‌లప్స్ (25 శాతం) వంటి ప్రత్యేకనైపుణ్యాలకు కూడా డిమాండ్ ఉంది. క్యూ2లో టెక్ హైరింగ్‌కి సంబంధించి జీసీసీలు ముందంజలో ఉన్నాయి. ఏఐ/ఎంఎల్, అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్, డెవలప్స్ నిపుణులకు డిమాండ్ కనిపించింది. ప్రాంతాలవారీగా చూస్తే మొత్తం ఉద్యోగావకాశాలకు సంబంధించి 62శాతం వాటాతో బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. 43.5 శాతంతో హైదరాబాద్ తర్వాత స్థానంలో ఉంది.



# బీమా పాలసీలతో ప్రయోజనాలెన్నో..

**ముంబై, డిసెంబరు 1:** సాధారణంగా యుక్త వయసులో ఉన్నప్పుడు ఎలాంటి అనారోగ్యాలు మన దరికి చేరవు. కొంచెం వయసు మీదపడిన తర్వాత దాడి చేస్తాయి. ఆ సమయంలో ఆస్పత్రిలో ఖర్చులకు లక్షల రూపాయలు ఖర్చవుతాయి. ఇలాంటి వాటి నుంచి బీమా భరోసా కల్పిస్తుంది. దేశంలో ప్రస్తుతం జనరేషన్ జెడ్ హవా నడుస్తోంది. టర్మ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ ఒక భద్రతా వలయంలా పనిచేస్తుంది.అనుకోని ఆపద ఎదురైనప్పుడు కుటుంబాన్ని రక్షి స్తుంది. హోమ్‌లోన్లు, వ్యక్తిగత రుణాలు, బకా యిలను తీర్చుతుంది. అలాగే అద్దె, కిరాణా, యుటిలిటీ బిల్లులను చెల్లిస్తుంది. ఆర్థిక ఒత్తిడి లేకుం డా పిల్లల చదువు, పెట్టుబడు లు, దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించడానికి సాయం పడుతుంది. ఉరుకుల పరుగుల జీవితం, కాలుష్యం, పని ఒత్తిడి తదితర కారణాలతో నేడు చిన్న వయసులోనే అనారోగ్యాల బారిన పడుతున్నారు. టర్మ్ జీవితబీమా ఆరోగ్య సంబంధ మరణాల నుంచి ఆర్థిక రక్షణ అందిస్తుంది. అలాగే వైద్య ఖర్చులను కవర్ చేయడా నికి సాయపడుతుంది. చిన్న వయసులో బీమా తీసుకోవడం వల్ల తక్కువ ప్రీమియం పడుతుంది. తక్కువ ఖర్చుతోనే బీమా కవరేజీ లభి స్తుంది. జెనరేషన్ జెడ్ కేటగిరీ యువత ఈ సమయంలో బీమా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. సాధారణంగా జెన్ జెడ్ యువత రుణాలు, క్రెడిట్ కార్డులు, హోసింగ్‌రుణాలు తీసుకుని ఉంటారు. అను కోకుండా మరణం సంభవిస్తే వారిపై ఆధారపడిన కుటుంబానికి వీటి చెల్లింపులు భారంగా మారతాయి. టర్మ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ తీసుకోవడం వల్ల ఈ రుణాలన్నీ తీర్చే అవకాశం ఉంటుంది. కుటుంబంపై ఆర్థిక ఒత్తిడి ఉండదు. కంపెనీ యజమానులు తమ ఉద్యోగుల కు సమూహా జీవిత



బీమా అందిస్తారు. దానివల్ల ప్రయో జనం ఉన్నప్పటికీ మీ వ్యక్తిగత అవసరాలను తీర్చలేక పోవచ్చు. మీరు ఆ కంపెనీలో ఉద్యోగం మానేసినప్పుడు ఇక వర్తించదు. కాబట్టి వ్యక్తిగత బీమా పాలసీ తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవు. దేశంలో ఆన్ లైన్ ఇన్స్యూరెన్స్ ప్రొవైడర్లు పెరిగారు. డైరెక్ట్ టు కన్స్యూమర్ (డీ2సీ) విధానంలో పాలసీలను తీసుకునే అవకాశం ఉంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డైరెక్టుగా బీమాతీసుకోవచ్చు. కుటుంబ పోషణకు మీరే కీలకమైతే, మీ ఆదాయంతోనే గడిచే పరిస్థితి ఉంటే తప్పకుండా బీమా తీసుకోవాలి. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మీ కుటుంబానికి అండగా నిలుస్తుంది. వారికి ఆర్థిక ఒత్తిడి లేకుండా చూస్తుంది. ఇన్స్యూరెన్స్ పాలసీ ప్రీమియాలకు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సీ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది.

# డెబిట్‌కార్డు లేకుండా యుపిఐ పిన్‌ని సెట్ చేయండిలా..

**ముంబై, డిసెంబరు 1:** యుపిఐ పిన్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) యుపిఐ సర్వీసులను అందిస్తుంది. యూపీఐలో అన్ని మార్పులు, అప్‌డేట్‌లు ఎన్‌పిసిఐ ద్వారా మాత్రమే అమలు అవుతాయి. అదే విధంగా ఎన్‌పీసీఐ ఇప్పుడు డెబిట్‌కార్డ్ లేకుండా యుపిఐ పిన్‌ని సెట్ చేయడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. యుపిఐ చెల్లింపు సులభంగా చేస్తోంది. యూపీఐ డిజిటల్ చెల్లింపులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. దాని సహాయంతో వినియోగదారు ఏ విక్రేతకైనా సులభంగా చెల్లింపు చేయవచ్చు. చెల్లింపు చేయడానికి వినియోగదారు తప్పనిసరిగా తన స్వంత బ్యాంక్ ఖాతాతో పాటు డబ్బు పంపే వినియోగదారు యూపీఐ ఐడీ ఉండాలి. యూపీఐ చెల్లింపు చేయడానికి వినియోగదారు తన మొబైల్‌ను ప్రామాణీకరించాలి. దాని కోసం అతనికి డెబిట్ కార్డ్ అవసరం. ఇప్పుడు కార్డ్ లేని వినియోగదారులు యూపీఐని సెట్ చేయవచ్చు. మీరు యూపీఐ పిన్‌ను రెండు మార్గాల్లో సెట్ చేయవచ్చు. వినియోగదారులు తమ యూపీఐని రెండు మార్గాల్లో సెట్ చేయవచ్చు. ఒక డెబిట్‌కార్డ్, మరొకటి ఆధార్ కార్డ్ (ఒటిపి). ఆధార్ కార్డ్ ద్వారా పిన్ సెట్ చేయడానికి వినియోగదారు ఆధార్‌ను అతని మొబైల్ నంబర్‌కు లింక్ చేయడం అవసరం. అలాగే యూపీఐ యూజర్ మొబైల్ నంబర్ కూడా బ్యాంక్‌లో నమోదై ఉండాలి. ముందుగా యూపీఐ అప్లికేషన్‌ను ఓపెన్ చేసి మీ బ్యాంక్ ఖాతాను జోడించుపై క్లిక్ చేయాలి. తదుపరి స్లయిడ్‌లో సెట్ యూపీఐ పిన్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.





# పెరుగుతున్న డిజిటల్ అరెస్టు భయాలు

**ముంబై, డిసెంబరు 1:** దేశంలో డిజిటల్ సేవలను ప్రజలు చాలా ఉపయోగించుకుంటున్నారు. డిజిటల్ టెక్నాలజీ కారణంగా చాలా మంది ఏ పని చేయాలన్నా ఆన్‌లైన్ ద్వారా సులువుగా చేసుకుంటున్నారు. ఆన్‌లైన్ చెల్లింపు నుండి ఆధార్ అప్‌డేట్ లేదా ఏదైనా ఫారమ్ నింపడం వరకు, ఇప్పుడు ప్రజలు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో తమ పనిని సులభంగా చేసుకోవచ్చు. ఒక వైపు ఆన్‌లైన్ సేవలు సులభతరమయితే.. మరో వైపు సైబర్ దుండగులు కూడా రెచ్చిపోతున్నారు. ఇటీవల, దుండగులు తమను మోసం చేసిన వ్యక్తులను డిజిటల్‌గా అరెస్టు చేసిన కేసులు చాలా ఉన్నాయి. డిజిటల్ అరెస్ట్ అనేది మోసాలలో కొత్త పద్ధతి. దీనిలో దుండగులు ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ ప్రజలను మోసం చేస్తారు. దీనితో పాటు, అతను ప్రభుత్వ అధికారిగా నటిస్తూ, ప్రజలకు వీడియో కాల్స్ చేస్తాడు. వారిని నమ్మించి పూర్తి వివరాలు రాబట్టి భారీ ఎత్తున డబ్బులను డిమాండ్ చేస్తాడు. ఈ కొత్త తరహా మోసాన్ని డిజిటల్ అరెస్ట్ అంటారు. స్మగ్లింగ్‌లో మీ పేరు ఉందంటూ, ఈ రకమైన మోసంలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో వారి పేరు ప్రమేయం ఉందని, మీపై కేసులు నమోదు అవుతాయని భయభ్రాంతులకు గురి చేస్తారు. ఈకేసు నుంచి బయట పడాలంటే డబ్బులు ముట్ట చెప్పుకోవాల్సిందే బెదిరిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.



దీని తర్వాత నేరగాళ్లు ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ డబ్బులు ఇస్తే జైలుకు వెళ్లకుండా కాపాడుతామని ప్రజలను నమ్మించేలా చేస్తున్నారు. ఇలాగే చాలా మంది ఈ మోసగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు ఇస్తున్నారు. ఇది కాకుండా, వారి సన్నిహితులు ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నారని ప్రజలు తరచుగా చెబుతారు. ఒకరి బిడ్డ పోలీసు కేసులో ఇరుక్కుంటే.. వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి ట్రాప్ చేసే ప్రయత్నం చేస్తారు. ఈ నేరగాళ్లు ఎక్కువగా పోలీస్ యూనిఫాం ధరించి వీడియో కాల్స్ ద్వారా ప్రజలను మోసం చేస్తున్నట్టు సమాచారం. ఇది మాత్రమే కాదు, ఈ మోసాలకు బాధితులు ఇంజనీర్లు, చాలా విద్యావంతులు, ఐటీ కంపెనీల వ్యక్తులు కూడా ఉన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.